ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-5-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 106 పేజీలు: 12 వెల: 8.00

## తుర్కియే యాపిల్స్ బ్యాన్ చేయండి
5లో
## ముంబయి ఎయిర్‌పోర్టులో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు

## స్వాతంత్ర్య దినోత్సవ కానుక ప్రకటించిన సిఎం చంద్రబాబు

ఆగస్టు నాటికి చెత్తలేని పరిశుభ్ర రాష్ట్రంగా ఏపి
హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారు చేస్తాం
కర్నూలు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి


శనివారం కర్నూలులో జరిగిన సభకు హాజరైన ప్రజానీకం

**కర్నూలు, మే 17, ప్రభాతవార్త :** స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలుగుదేశం హయాంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెకలించివేశామని, భవిష్యత్తులోనూ సీమ గడ్డపై ఫ్యాక్షన్ మాట వినబడనివ్వమని స్పష్టం చేశారు. సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తామని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. కర్నూలు నగరంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహించాలి. దుమ్ము దులిపి స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. ఆధునిక ప్రపంచంలో చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతిరోజూ అందరూ యోగా చేయాలి. వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ విశాఖ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకూ యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తాం. నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసిపోయింది. అక్టోబర్ 2నాటికి రాష్ట్రంలో చెత్తలేకుండా చేస్తాం. చెత్త నుంచి ఎనర్జీ తీసే ప్రాజెక్టులు ప్రస్తుతం రెండు పనిచేస్తున్నాయి. భవిష్యత్‌లో రాజమండ్రి, విజయవాడ, >>2


శనివారం కర్నూలు సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

## కొన్ని ప్రాంతాలకు భారీ వర్ష సూచన

### పిడుగులు పడే అవకాశం

**విజయవాడ,మే 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో శనివారం పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.సగటు పగటి ఉష్ణోగ్రతలు 38డిగ్రీలు పలు జిల్లా నమోదయితే,ఇందుకు భిన్నంగా పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిసాయి.రాష్ట్రంలో మరో 48గంటలుఅక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మోస్తరు వర్షాలు కురిసాయి విజయనగరం,మన్యం, ఏలూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు.కర్నూలు,నంద్యాల,వైఎస్సార్,అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. పిడుగులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్లక్రింద, శిథిలావస్థలో నున్న గోడలు, భవనాల వద్ద నిలబడవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈదురు గాలులతో కూడిన భారీ >>2


పిఎస్‌ఎల్‌వి-సి61 రాకెట్

## రక్షణ ఉపగ్రహం నేడే నింగిలోకి

### ఉదయం 5.59 గం.కే ముహూర్తం

### షార్‌లో పర్యటిస్తున్న కేంద్రపార్లమెంటరీ బృందం సభ్యులు

**శ్రీహరికోట (తడ), మే 17 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఆదివారం ఉదయం 5.59 గంటలకు రక్షణ ఉపగ్రహాన్ని పిఎస్ ఎల్‌వి-సి61 రాకెట్ నింగికి మోసుకెళ్లనుంది. ఇందుకు సంబంధించి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ వి.నారాయణన్‌తో పాటు సీనియర్ శాస్త్రవేత్తలు, షార్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం ఉదయం 7.59 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. రెండు, నాలుగవ దశలలో ఘన ఇంధనం నింపడం కాకుండా రాకెట్‌లోని అన్ని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ పనితీరును కౌంట్‌డౌన్‌లో ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. శ్రీహరికోట మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ నింగికి >>2


శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీని కలిసి మామిడి పండ్లను బహూకరిస్తున్న మంత్రి లోకేష్ దంపతులు

## ప్రధాని మోడీతో లోకేష్ భేటీ

### 'యువగళం' కాఫీటేబుల్ బుక్ ఆవిష్కరణ

### దేవాన్ష్‌తో ఆప్యాయంగా మాట్లాడిన పిఎం

**న్యూఢిల్లీ, మే 17:** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీశాఖల మంత్రి నారా లోకేష్ , భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శనివారం న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధాన మంత్రి ఖియువగళంఖి కాఫీ టేబుల్ బుక్‌ని ఆవిష్కరించి, మొదటి ప్రతిని అందుకున్నారు. ప్రధానితో జరిగిన ఈ సమావేశం లోకేష్ కుటుంబానికి ముఖ్యమైన, మరపురాని భేటీగా కలకాలం నిలిచిపోతుంది.2024 ఎన్నికలకు ముందు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మకమైన >>2

# మహిళలకు 'వర్క్ ఫ్రం హోం'

ఆసక్తి కలిగిన వారిని ప్రోత్సహిస్తామన్న సిఎం చంద్రబాబు
స్టెమ్ కోర్సుల పట్ల మహిళల్లో ఉత్సాహం
ప్రతి నియోజకవర్గంలో స్పెషాలిటీ హాస్పిటల్

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహిళలకు వర్క్ ఫ్రమ్ హోం విధానాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఒక కుటుంబానికి ఆదాయ వనరులను సృష్టించే దిశలో మహిళల పడే శ్రమ ప్రశంసనీయమన్నారు.వర్క్ ఫ్రమ్ హోం పట్ల ఆసక్తి ఉన్న వారిని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహిస్తోందన్నారు,"ఎక్స్' వేదికగా వర్క్ ఫ్రం హోంతో సహా పలు అంశాలను సీఎం చంద్రబాబు వివరించారు. సీఎం, సైన్స్ రంగంలో విజయాలు సాధిస్తున్న మహిళలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో స్టెమ్ కోర్సుల పట్ల ఆసక్తి చూపించే మహిళలను ప్రోత్సాహిస్తామన్నామని స్పష్టం చేశారు. స్టెమ్ కోర్సులు చేస్తున్న మహిళలకు శుభాకాంక్షలు సీఎం తెలిపారు.కొవిడ్ అనంతర పరిణామాలు, అందుబాటులో ఉన్న సాంకేతికత వర్క్ ఫ్రమ్ హోమ్ఖి ప్రాముఖ్యతను పెంచాయని గుర్తు చేశారు.

రిమోట్ వర్క్, కోవర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్క్ స్పేస్ వంటి కాన్సెప్ట్‌లు అనువైన ఉత్పాదక వాతావరణాన్ని సృష్టిస్తాయని అన్నారు. ఇవి వ్యాపారులు, ఉద్యోగులకు సమర్థవంతమైన ఫలితాలు అందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు మెరుగైన పని, జీవిత సమతుల్యతను సాధించడంలో సహాయపడతాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఐటీ, జీసీసీ పాలసీ 4.0 ఆ దిశగా గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు వెల్లడించారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పబ్లిక్ పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్(పీ4) కార్యక్రమాన్ని ప్రారంభించింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిని గుర్తించి వారి అభ్యున్నతికి దాతల ద్వారా సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకోనున్నారు. ఎంపిక చేసిన కుటుంబాల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం, ఉద్యోగ, ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ ఇప్పించడం, నివాస ప్రాంతాల్లో, ఇంటి ఆవరణలో జీవనానికి వీలుగా మౌలిక వసతులు కల్పించడం, ఆదాయ పరంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చే మార్గదర్శకులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చే దిశగా ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి నగరం, పట్టణం, మండలంలో ఐటీ కార్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. అందుకు తగ్గ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రతీ నియోజకవర్గంలో 300 పడకలతో స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేస్తున్నామని "ఎక్స్"లోనే సీఎం చంద్రబాబు వివరించారు. ఇంకా పేదలకు మెరుగైన పాలన అందించేందుకు ఉగాది నుంచి పీ4 మోడల్ విధానాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మరో మూడు నెలల్లో అయిదులక్షల మందిని పీ-4 పరిధిలోకి తీసుకుని వస్తామన్నారు. వైద్య ఖర్చుల్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. ప్రైవేట్ ఆసుపత్రులు పరీక్షల పేరిట ప్రజలను దోచుకుంటే సహించేది లేదు. త్వరలో ఆయుష్మాన్‌భవలో భాగస్వాములవుతాం. నేచురల్ ఫుడ్‌లో రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తున్నామన్నారు. అందుకు వీలుగా అనేక కార్యక్రమాలు కార్యచరణలో ఎక్స్"లోనే సీఎం చంద్రబాబు పెట్టామన్నారు.దేశంలో ఉత్పత్తయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3 ఏపీలో చేయబోతున్నాం. ప్రతిఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ వాడే రోజు రావాలి. కాలుష్యం, పారిశుద్ధం మెరుగు పడితే రోగాలు దూరమవుతాయి. >>2




## మార్కెట్లో నాసి విత్తనాల హల్‌చల్

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** వానలు పలకరించడంతో వాణిజ్య పంటల రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు.దీంతో నాసిరకం పత్తి విత్తన విక్రయదారులు తమ మోసాలకు తెరదీసారు. కీలకంగా పత్తి నాసిరకం, జిన్నింగ్ విత్తనాలు మార్కెట్లోకి జోరుగా విక్రయింప చేస్తున్నారు. పత్తిసాగు అధికంగా ఉండే తెల్లబంగారపు గనులు ఎన్టీఆర్,కృష్ణా,గుంటూరు.ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ విత్తనాలు ఎక్కువ సర్క్యులేషన్‌లో ఉన్నాయి.ఈ నాసిరకం ప్యాకింగ్ కేంద్రాలు గుంటూరు.ఎన్టీఆర్, కృష్ణా జిల్లా, తెలంగాణ రాష్ట్రం జిల్లా ఖమ్మం, నల్గొండ జిల్లాల సరిహద్దుల్లో కేంద్రీకరించి సాగుతున్నాయి.ఎన్టీఆర్ జిల్లా నందిగామ, కంచికచర్ల.మైలవరంల నుంచి నాసిరకం జిన్నింగ్ విత్తనాలు గుట్టు చప్పుడు కాకుండా ఇతర కేంద్రాలకు పంపిస్తున్నట్లు సమాచారం గత సంవత్సరం బాగా పంట దిగుబడి వచ్చిందంటూ ఆ విత్తనాలను పలు మండలాల్లో విక్రయిస్తున్నారు. 450 గ్రాముల ప్యాకెట్ ధర రూ.901గా ఉంది. కానీ ఒక >>2

# 'సేఫ్‌జోన్'గా తిరుమల ఘాట్ రోడ్లు!

### రెండో ఘాట్‌లో అధునాతన సిసికెమెరాలు

### మరింత పటిష్టంగా నిఘా వ్యవస్థ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** భారత్-పాక్ దేశాల మధ్య తలెత్తిన యుద్ధ పరిణామాల నేపథ్యంలో ప్రపంచప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను మరింత పూర్తిస్థాయిలో "సేఫ్ జోన్"గా ఉంచడానికి కేంద్రనిఘా వర్గాలు రాష్ట్రపోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఇందుకోసం తిరుపతి జిల్లా పోలీసువిభాగానికి ,టిటిడి నిఘాభద్రత విభాగం అవసరమైన భద్రత,నిఘా పరికరాలు సమకూర్చుకునే దిశగా ఆదేశాలు జారీచేసింది. తిరుమలకు ఉన్న రెండు ప్రధాన ఘాట్‌రోడ్లతోబాటు మూడు కాలినడక మార్గాలు, శేషాచలం అడవిలో 14 ప్రవేశద్వారాలు ఉండటం, ఇక్కడ భద్రతను మరింత పటిష్టం చేసేదిశగా కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుమల ఆలయ భద్రతతోబాటు నిత్యంవస్తున్న లక్షమంది వరకు భక్తులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. అన్ని మార్గాల్లో అధునాతన టెక్నాలజీ సాయంతో భద్రతను పటిష్టం చేయాలనే లక్ష్యంగా చకచకా పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా తిరుమల ఆలయం భద్రతపై పూర్తిస్థాయిలో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా దళాలకు సదుపాయాలు, టెక్నాలజీతో కూడిన ఆయుధాలు, శిక్షణ అంశాలు సమకూర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రధానంగా దేశం నలుమూలల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వాహనాల్లో వచ్చే యాత్రికులు తిరుపతి అలిపిరి మార్గంలో సప్తగిరి తనిఖీకేంద్రం మీదుగా రెండోఘాట్‌లో తిరుమలకు చేరుకుంటారు. ఇక్కడ మూడంచెల తనిఖీలు కోసం 24గంటలూ టిటిడి విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, హోంగార్డులు, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు విధుల్లో ఉంటారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత తిరుమలకు అనుమతిస్తారు. అయితే ఇక్కడ వస్తున్న భక్తులు ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు,వారెవరు, తీవ్రవాదులా, నేరస్థులా,దొంగలు అనేది కనిపెట్టేవ్యవస్థ లేకపోయింది. అంతేగాక ఘాట్‌లో తిరుమలకు చేరుకునే సమయంలో వాహనాల వేగం, యాత్రికుల కదలికలపై మరింత నిఘా ఉంచేందుకు వీలుగా తిరుపతి జిల్లా ఎస్పీ ,టిటిడి సివిఎస్ఒ వి.హర్షవర్ధన్‌రాజు పర్యవేక్షణలో అధునాతన సిసి కెమెరాలు, సోలార్ సిసికెమెరాలు ఏర్పాటవుతున్నాయి. ఇప్పటికే అలిపిరి తనిఖీ కేంద్రందాటిన తరువాత వినాయకుడి గుడి సమీపంలోంచి ఘాట్‌లో హారిణివిశ్రాంతి కేంద్రం, లింకురోడ్డు వరకు సోలార్ సిసికెమెరాలు అమర్చారు.వీటికి విద్యుత్‌తో అవసరం లేకుండా పూర్తిగా సౌరశక్తితో పనిచేసేలా సాంకేతికత ఉంది. వీటిని తిరుపతిలోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి, జిల్లా ఎస్పీ చరవాణికి(మొబైల్‌ఫోన్)కు అనుసంధానం చేశారు. ఈ సోలార్ సిసికెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు ఎస్పీనే స్వయంగా పరిశీలించే అవకాశం ఉంది.

తిరుపతి నుండి తిరుమలకు వచ్చేరెండోఘాట్‌లో ఇప్పటికే నాలుగు ప్రధాన చోట్ల సోలార్‌తో పనిచేసే సిసికెమెరాలు ఐదుచోట్ల ఏర్పాటుచేశారు. ఘాట్‌లో 18కిలోమీటర్ల దూరం. ఈ మధ్యలో ఎన్నో మలుపులు ఉన్నాయి. ఇక్కడ వాహనాలు అదుపుతప్పినా, చిరుతపులులు సంచరించినా వెంటనే గుర్తించి భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసే వీలుంటుంది. ఘాట్‌లో భద్రతను మరింత పటిష్టంచేసేందుకు రెండు రోజుల క్రిందట అనంతపురం డిఐజి >>2



## హైదరాబాద్-విశాఖ ఇక 8 గంటలే!

### గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌హైవే ప్రారంభానికి సిద్ధం

### విజయవాడకు రాకుండా నేరుగా విశాఖకే

### తగ్గనున్న 125 కి.మీ దూరం

**విజయవాడ.మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల నడుమ దూరాభారం తగ్గనుంది. ఇప్పటి వరకు ఆంధ్రనుంచి కీలక నగరాలకు వెళ్ళాంటే విజయవాడ నగరం నడిబొడ్డు నుంచి వెళ్ళాల్సి వచ్చేది.ఇక ముందు ఆ అవసరం లేకుండా నగర శివారులు.ఇంకా ఎగువ నుంచి వాహనాలు వెళ్ళే విధంగా జాతీయరహదారులు, ఏపీ రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జరుగుతున్నాయి. ఆంధ్ర -తెలంగాణలను కలుపుతూ కేంద్రం నిర్మిస్తోన్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే 365 బిజి ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే నిర్మాణం పూర్తవ్వాల్సి ఉన్నా భూ సేకరణలో జాప్యం, అధిక వర్షాలతో నిర్మాణం పూర్తి కాలేదు. ఖమ్మం దేవరపల్లి మధ్య 162 కిలోమీటర్ల మేర నిర్మితతస్తోన్న ఈ రహదారి మిగతా వాటికంటే పూర్తి భిన్నమైనది. పచ్చని పొలాల మధ్యలోంచి, ప్రకృతిని ఆస్వాదిస్తూ ప్రయాణం సాగించవచ్చు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ విశాఖ మధ్య విజయవాడ వెళ్లకుండానే వేగంగా వెళ్ళిపోవచ్చు హైదరాబాద్ నుంచి విశాఖ మధ్య 125 కిలోమీటర్ల దూరం తగ్గించడానికి మూడేళ్ల క్రితం ఖమ్మం నుంచి ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టారు. దేవరపల్లితల్లాడ జాతీయ రహదారి డైమండ్ జంక్షన్ కు రెండు కిలోమీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది. 162 కిలోమీటర్ల దూరం ఉన్న నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే365 ను పచ్చని పొలాల మధ్య ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 4,609 కోట్ల రూపాయలతో నిర్మించే ఈ రోడ్డుకు >>2




## నీట్ ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే


**చెన్నై, మే 17:** నీట్ ఫలితాల విడుదలకు సంబంధించి మద్రాస్ హైకోర్టుకీలక నిర్ణయం తీసుకుంది. ఫలితాలను విడుదల చేయొద్దని హైకోర్టు ఆదేశాలు జారీచేస్తూ తదుపరి విచారణ జూన్ 2వ తేదీకి వాయిదావేసింది. కాగా ఇప్పటికే నీట్ ఫలితాలపై మధ్యప్రదేశ్ హైకోర్టుకూడా స్టేవిధించింది. తమ ఎగ్జామ్ కేంద్రంలో విద్యుత్ అంతరాయం కారణంగా పరీక్ష సరిగ్గారాయలేకపోయామని కొంతమంది విద్యార్థులు పిటిషన్ దాఖలుచేసారు. పరీక్ష కేంద్రంలో విద్యుత్ అంతరాయం >>2



## 'సీజ్‌ఫైర్' నేటితో పూర్తి

### కొద్ది రోజుల్లో మళ్లీ చర్చలు: పాక్ డిప్యూటీ ప్రధాని

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** భారత్ పాకిస్తాన్‌లమధ్య కాల్పుల విరమణ ప్రతిపాదనలు ఆదివారంతో ముగుస్తున్నాయి. మరోసారి డిజిఎంలు సమావేశం అయి సరిహద్దుల వెంబడి నెలకొన్న పరిస్థితులను సమీక్షిస్తారని అంచనా. వాస్తవాధీన రేఖవెంబడి ఉద్రిక్తతలు తగ్గించి, కాల్పులు నిలిపివేసి శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు భారత్ పాకిస్తాన్‌లు రెండూ కూడా >>2



ఇఓఎస్09 ఉపగ్రహం సోలార్ ప్యానళ్లు

# రక్షణ ఉపగ్రహం నేడే నింగిలోకి

>> నిస్సైన వేయనుండగా, రక్షణ ఉపగ్రహం ఇఓఎస్09 దీని ద్వారా ప్రయోగిస్తున్నారు. ప్రయోగ సమయంలో రాకెట్ బరువు 321 టన్నులు కాగా, ఉపగ్రహం బరువు 1696.24 కిలోల బరువుగా ఉంది. అంతరిక్షంలోని 534 కిలోమీటర్ల దూరంలో 18 నిమిషాలలోపే ఇఓఎస్9ను నిర్ణిత కక్ష్యలో ప్రవేశపెట్టేలా ఈ ప్రయోగం జరుపుతున్నారు. ఇఓఎస్09 భారత రక్షణ దళానికి ఎంతో ఉపయోగపడుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే పేర్కొన్నారు. ఈ కీలక ఉపగ్రహ ప్రయోగ వేళ పార్లమెంటరీ కమిటీ బృందం షార్‌లో పర్యటన చేస్తోంది. శనివారం కూడా సుమారు 18 మందితో కూడిన ఎంపీలు, ఇతర ముఖ్య అధికారులు శ్రీహరికోటలోని వివిధ అంతరిక్ష కేంద్రాలను పరిశీలించారు. రాకెట్ అనుసంధాన భవనాలు, ప్రయోగ వేదికలు, మిషన్ కంట్రోల్ సెంటర్ తదితర ప్రాంతాల పర్యటన అనంతరం స్థానిక నక్షత్ర హోటల్‌లో ఇస్రో పెద్దలతో కీలక సమావేశాలు జరిపారు. ఈ పర్యటన కేవలం రాకెట్ ప్రయోగ వీక్షణ కోసమే కాకుండా శ్రీహరికోట అభివృద్ధికి సంబంధించి విస్తృతమైన చర్చలు జరిపినట్లు తెలిసింది. భవిష్యత్‌లో నిర్మాణం జరుపుకోనున్న మూడవ ప్రయోగ వేదిక లాంటివి ఇందులో ఉన్నాయి. శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగాలు కొత్త కాకపోయినా ఇప్పటికే వంద పూర్తి చేసుకుని, ప్రస్తుతం 101 ప్రయోగం జరుగుతున్నప్పటికీ గతంలో ఎన్నడూ లేని విధంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలు, తిరుపతి జిల్లా పోలీసులు, ఇంటలిజెన్స్, నావికా దళ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# 'సీజ్‌ఫైర్' నేటితో పూర్తి

>> తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. ఇందులోభాగంగానే సరిహద్దులవెంబడి పాక్ చొరబాట్లు, రెచ్చగొట్టే కాల్పులు కూడాజరగలేదు. అయితే ఈ కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారంతోముగుస్తున్నది. స్వయంగా పాకిస్తాన్ ఉపప్రధాని ఇషాక్‌దర్ ఆదేశ ఎంపీలవద్దనే ప్రకటించారు. డెడ్‌లైన్‌ను మరింత పొడిగించే అవకాశం ఉందని, దశలవారీగా చర్చలు కూడా జరుపుతామన్నారు. డైరెక్టర్‌జనరల్స్ మిలిటరీ ఆపరేషన్స్ చర్చల్లో ముందు కాల్పులు విరమణకు అంగీకారం కుదిరింది, 12వ తేదీవరకూ ఉన్న గడువును 14వ తేదీవరకూ పొడిగించారు. ఆతర్వాత 18వ తేదీవరకూ పొడిగించినట్లు చెప్పారు. భారత్ ఈ వివాదంపై చర్చలకు అంగీకరించవచ్చని ఇషాక్‌దర్ అన్నారు. పిపిపి చీఫ్ బిలావల్ భుట్టో తీవ్రస్థాయి వ్యాఖ్యలతో కొంతమేర చర్చలకు విఘాతం జరిగినా డిజిఎంఒల స్థాయిలో చర్చలుజరిగాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్, సరిహద్దుల్లో చొరబాట్లు, కాల్పులు, ఉగ్రవాద నిర్మూలన మినహా మరేమీ ఇతరచర్చలుండబోవని ఇప్పటికే భారత్ స్పష్టంచేసింది. ఈ క్రమంలో మరోసారి డిజిఎంఒ చర్చలకు స్పష్టమైన తేదీ అనేది ఖరారుకాలేదు.



# భారీ అగ్నిప్రమాదం:త్రుటిలో తప్పిన ప్రాణనష్టం

**కోవూరు (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** అందరూ గాఢనిద్రలో ఉన్నారు.. ఉన్నట్టుండి. ఆ ప్రాంతంలో పొగలతో కూడిన మంట రావడం జరిగింది. హుటాహుటిన ఆ ప్రాంత వాసులు లేచేసరికే మంటలు గువ్వెత్తున ఎగసాయి. ఈ సంఘటన కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీ ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది ఈ ప్రాంతంలో సుభహాన్ అనే వ్యాపారి చిత్తు కాగితాలు పేపర్లు రబ్బర్ టైర్లు ఖాళీ సిలిండర్లు ఫ్రిజ్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేస్తూ స్టాక్ పెట్టి ఉన్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా ఆ ప్రాంతంలో పొగలతో కూడిన మంటలురావడం జరిగింది. ఈమెకు సమాచారం అందుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సుభాష్ సేవా సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి సురేష్ రెడ్డి మండల పార్టీ సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి సాయిరెడ్డి తదితరులు ఆ ప్రాంతానికి చేరుకుని ఫైర్ ఇంజన్ రావడంతో సహాయ చర్యలు చేపట్టారు మంటలు చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు వ్యాపించకుండా ఫైర్ ఆఫీసర్ వేణుగోపాల్ బృందం ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ ద్వారా రాత్రి మూడు గంటల వరకు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు మొత్తం మీద ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాన్స్కో సిబ్బంది అధికారులు సంఘటన స్థలానికి వచ్చి విద్యుత్ సరఫరా నిలిపియడంలో కీలక పాత్ర పోషించారు దాదాపు మూడు గంటల వరకు మంటలు తీవ్రంగా వ్యాపించడంతో చుట్టుపక్కల గృహాల వాళ్ళు భయాందోళనలకు గురయ్యారు.

# కొన్ని ప్రాంతాలకు భారీ వర్ష సూచన

>> వర్షం అనంతపురం జిల్లా ఉరవకొండ,విడపనకల్లు,వజ్రకరూరు మండల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం దాటికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.బూఏదగవి వంక ఏరు పారుతోంది.పెంచలపాడు-పొలికి గ్రామాల మధ్య ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.దీంతో రాత్రి నుండి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీనివలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అమిద్యాల గ్రామంలో పిడుగుపాటుకు నరసింహులు అనే రైతుకు చెందిన రెండు ఎద్దులు మృతిచెందాయి. లక్షన్నర నష్టం వాటిల్లిందని రైతు నరసింహులు వాపోయాడు. చాయపురం వద్ద హంద్రీనీవా కాలువ వర్షపు నీటితో నిండిపోయింది.అల్లూరి జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలకు అవకాశం ఉంది. పిడుగులు,ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. విజయనగరం,మన్యం,ఏలూరు,కర్నేలు,నంద్యాల జిల్లాలకు కూడ హెచ్చరికలు జారీ చేశారుతూర్పు గోదావరి, ప్రకాశం,వైఎస్సార్,తిరుపతి,అన్నమయ్య జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. మన్యం-5,అల్లూరి-2,విజయనగరం-2,తూర్పు గోదావరి-1 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. పలు ప్రాంతాల్లో పిడుగులు,గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. చెటల క్రింద,శిథిల గోడలు,భవనాల వద్ద ఉండొద్దని అధికారులు సూచించారు. ఏపీలో మిగితా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# రక్షణరంగ కొనుగోళ్లకు రూ.40 వేలకోట్లు ఆమోదం

## రక్షణశాఖ కొనుగోళ్ల కమిటీ గ్రీన్‌సిగ్నల్

**న్యూఢిల్లీ, మే 17:** భారత్‌పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణ దళాలకు మరింత బలాన్ని ఇచ్చేలా భారీ ప్రోత్సాన్ని అందించనున్నారు. పరిశోధన, ఆయుధాలు, మందుగుండు, యుద్ధ సామాగ్రిని కొనుగోలు కోసం రూ.40 వేల కోట్లకు రక్షణ శాఖ ఆమోదం తెలిపింది. అత్యవసర అధికారాల కింద ఈ కొనుగోళ్లకు ఇటీవల రక్షణ మంత్రిత్వ శాఖ, సైనిక ఉన్నతాధికారుల సమావేశంలో ఆమోదం తెలిపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.అత్యవసర అధికారాల కింద, రక్షణ దళాలు నిఘా డ్రోన్లు, కమికజ్ డ్రోన్లు, లాంగ్ రేంజ్ లూటరింగ్ క్షిపణులు, రాకెట్లు వంటి సామగ్రిని కొనుగోలు చేయడంపై రక్షణ శాఖ దృష్టి సారిస్తుంది. అత్యవసర అధికారాల కింద ఒప్పందాలు కుదుర్చుకుంటున్న పరికరాలను నిర్ణీత వ్యవధిలోపు బలగాలను అందిచాలని నిర్ణయించారు. గత ఐదు సంవత్సరాల్లో ఇలా కొనుగోలు కోసం కేటాయించడం ఇది ఐదోసారి. రక్షణ ఆర్థిక విభాగం, ఆర్థిక సలహాదారులతో కలిసి ఈ కొనుగోళ్లను చేస్తాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. పాక్‌స్థావరాలపై దాడి చేయడానికి ఉపయోగించిన రాంపేజ్ మిసైల్ కూడా కూడా అత్యవసర కొనుగోలు అధికారాల కింద రక్షణ దళాలు కొనుగోలు చేశాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రత్యక్ష కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఉపయోగించిన హెరాన్ మార్క్2 డ్రోన్‌లను కూడా భారత్ ఇలానే కొనుగోలు చేసింది.

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రక్షణ రంగానికి రూ.50వేల కోట్ల మేర బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని సంబందిత వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం ఆ దిశగా సన్నాహాలు చేస్తుందని తెలిపాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం విధిగా లభిస్తుంది. దీంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ. 7లక్షల కోట్లు దాటేస్తాయి.

# మహిళలకు ఉచిత బస్సు

>> నెల్లూరు, కడపలో అందుబాటులోకి వస్తాయి. వీటి వల్ల 90 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉండే చెత్త ఎనర్జీగా తయారవుతుంది. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చెరువులు శుభ్రం చేయబోతున్నాం. చెరువుల మట్టిని వాకింగ్ ట్రాక్స్ వేస్తాం. 123 మున్సిపాలిటీ మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్లు పెట్టాం. అనంతపురం, సత్యసాయి జిల్లాలు ఓడీఎఫ్ ప్లస్ గా నిలిచాయి. 15, 995 గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్ గా చేయాలని నిర్ణయించాం. 2026 మార్చి నాటికి వందశాతం ఓడీఎఫ్ ప్లస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మరికొన్ని రైతు బజార్ల ఏర్పాటు .....రైతులకు గిట్టుబాటు ధర రావాలి, వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందాలనే లక్ష్యంతో 1998లో నేను రైతు బజార్ లు ప్రారంభించాను. పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులు ప్రారంభించాం. బస్సు వెనుక సీట్లు ఖాళీ చేయించి అందులో కూరగాయలు వేసి రైతు బజార్లకు రైతులు తరలించేలా ఏర్పాట్లు చేశాం. దీనివల్ల దళారీ బెడద తగ్గించాం. రూ.6 కోట్లు కేటాయించి కర్నూలులోని రైతుబజార్ ని ఆధునికీకరిస్తాం. ప్రస్తుతమున్న 125 రైతు బజార్ల సంఖ్యను పెంచుతాం. ఒకప్పుడు మొబైల్ రైతు బజార్లు కూడా విజయవంతంగా నడిపించాం. సీమ అభివృద్ధి నా బాధ్యత...... నేను సీమ బిడ్డను సీమ అభివృద్ధి నా బాధ్యత. ఒకప్పుడు రాయలసీమ అంటే కరువు, ఫ్యాక్షన్ అనేవారు. నేను వచ్చాక సీమలో ఫ్యాక్షనిజం మాటే వినబడకుండా చేశాను. కరువు రక్కసి నుంచి సీమ ప్రజలను కాపాడాను. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తాం. ప్రస్తుతం సీమలో 18 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ ఉంది. రాబోయే ఐదేళ్లలో 36 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ పెడతాం. 16 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఐదేళ్లు వారు పట్టించుకోలేదు. మైక్రో ఇరిగేషన్ కింద ప్రతి రైతుకు 10 ఎకరాల వరకూ 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. సీమ నాలుగు జిల్లాలకు నాలుగు ఎయిర్ పోర్టులు (తిరుపతి, కడప, పుట్టపర్తి, ఓర్వకల్లు) ఉన్నాయి. టీడీపీ చొరవతో ఈ జిల్లాలకు జాతీయ రహదారులు అనుసంధానమయ్యాయి. రాబోయే రోజుల్లో సీమ గ్రీన్ ఎనర్జీ హబ్ గా తయారవుతుంది. సోలార్ ఇక్కడి నుంచే ఉత్పత్తవుతుంది. విండ్ ఎనర్జీ ఇక్కడి నుంచే వస్తుంది. దేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి సీమ కేంద్రంగా పనిచేస్తుంది. ఒకవైపు సంక్షేమం మరోవైపు పెట్టుబడులుఎన్డీఏ ప్రజా ప్రభుత్వం. అర్హులకు సంక్షేమం అందిస్తున్నాం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నాం. ఇప్పటికే 76 ప్రాజెక్టులు తెచ్చాం. రూ.4.96 లక్షల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా రాష్ట్రంలో 4.51 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 4 వేలు మొదలు రూ. 15 వేల వరకూ పింఛను అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాం. దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. స్కూళ్ల తెరిచేలోగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం కింద రూ. 15 వేలు జమ చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. సోలార్ వెలుగులు తెస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇంటిపై కరెంటు తయారీ సౌకర్యం కల్పిస్తాం. అందరం కలిసి పేదలకు అండగా ఉందాం. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా రూపుదిద్దుకుందాం. అవసరమైన సంక్షేమ పథకాలన్నీ అందజేస్తాం. ఆదాయాన్ని పెంచే మార్గం చూపిస్తాం. పేదల జీవితాల్లో వెలుగు తేవడానికి పని చేస్తా. నేను పడే కష్టం నా కోసం, ధనవంతుల కోసం కాదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే నిర్భాగ్యులు తృప్తిగా ఉండాలని ఆలోచిస్తున్నాను. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన పారిశ్రామిక వేత్తలను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్-విశాఖ ఇక 8 గంటలే!

>> 31 గ్రామాల్లో 19వందల 96 ఎకరాలను కేంద్ర ప్రభుత్వం సేకరించింది. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 56.7 కిలోమీటర్ల మేర ఈ రహదారి విస్తరించింది. దీనిని రెండు ప్రాజెక్టులుగా చేపట్టారు. గత ఏడాది డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. మొదటి ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తవ్వగా రెండో ప్రాజెక్ట్ లో 70 శాతం మాత్రమే చేశారు. ఇంకా మూడు కిలోమీటర్ల మేర అసలు రహదారి పనులు మొదలు పెట్టలేదు. భూ సేకరణ అంశం కొలిక్కి రాకపోవడంతో మూడు కిలోమీటర్లు పనులు నిలిచిపోయాయి. ఖమ్మందేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిని హైదరాబాద్ విశాఖ మధ్య దూరం తగ్గించేందుకు ప్రధానంగా నిర్మిస్తున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే 676 కిలోమీటర్లు 12 గంటలపాటు ప్రయాణించాలి. ప్రధానంగా విజయవాడ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఈ నూతన రహదారి పూర్తయితే విజయవాడ వెళ్లకుండానే సుమారు 125 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుంది. 8 గంటల్లోనే విశాఖ నుంచి హైదరాబాద్ చేరుకోవచ్చు.నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ జాతీయ రహదారి 162 కిలోమీటర్ల దూరంలో కేవలం 8 చోట్ల మాత్రమే దీనిపై ప్రవేశించడానికి వీలుంది. తెలంగాణాలోని ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ఏపీలో తిరువూరు, జంగారెడ్డిగూడెం, గురవాయిగూడెం, దేవరపల్లి వద్ద మాత్రమే ఈ రహదారిపైకి రావడానికి అనుసంధాన రహదారులు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ పరిధిలో నాలుగు చోట్ల టోల్ ప్లాజాలు, విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. మూడు కిలోమీటర్ల పరిధిలో భూ సేకరణ అంశం కొలిక్కి వస్తే అక్కడ కూడా నిర్మాణం చేపట్టి రహదారిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్రం దృష్టిని కేంద్రీకరించింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్ర హోంశాఖకు ఆదేశాలిచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సర్కార్‌ల ప్రతిపాదనలతో పాటు విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ భేటీకి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్ర హోంశాఖ పంపించింది. ఈ సమీక్ష సమావేశంలో అమరావతిహైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖకు హోంశాఖ ఆదేశాలిచ్చింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్ ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని ఏపీ ప్రభుత్వం అభ్యర్థించింది.ఈ నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని రెండు సంవత్సరాల్లో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖకు ఆదేశాలు జారీ చేసింది. విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని హోంశాఖ సూచించింది. గతంలో ఆంధ్రప్రదేశ్ లోని వెనకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచనలు చేసింది.



శనివారం న్యూఢిల్లీలో మంత్రి లోకేష్ తనయుడు దేవాన్ష్‌ను ఆప్యాయంగా పలుకరిస్తున్న ప్రధాని మోడీ

# ప్రధాని మోడీతో లోకేష్ భేటీ

>> 3,132 కిలోమీటర్ల పాదయాత్ర విశేషాలను ఈ కాఫీ టేబుల్ బుక్ లో పొందుపరిచారు. యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయానికి బాటలు వేసింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రధాన మంత్రి, పుస్తకంపై సంతకం చేసి లోకేష్‌కు మరపురాని జ్ఞాపకంగా అందించారు. ఈ సందర్భంగా లోకేష్ కుటుంబాన్ని ప్రధాని ఆశీర్వదించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని ఆశీస్సులు, మార్గదర్శకత్వం కావాలని లోకేష్ కోరారు. రాష్ట్ర పురోగతికి ప్రధానమంత్రి అందించిన నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాకుండా, జాతీయ భద్రత, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రధానమంత్రి బలమైన నిర్ణయాత్మక నాయకత్వానికి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడంలో ఆంధ్రప్రదేశ్ తమ వంతు సహకారం అందించేందుకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా ప్రధానిని లోకేష్ కోరారు

# మహిళలకు 'వర్క్ ఫ్రం హోం'

>> పేదలకు అందుబాటులో మెరుగైన పాలన ఇచ్చేలా ముందుకెళ్తున్నాం అన్నారు.ఇటీవలే రాష్ట్రానికి ఆదాయ వనరులను పెంచే దిశలో ఆలోచన చేసామన్నారు. ఏపీలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్'లోనే సీఎం చంద్రబాబుతెలిపారు. రూ.వేలకోట్ల విలువైన ఎర్రచందనం మన రాష్ట్రానికి మాత్రమే సొంతమని దీనిని విక్రయించడం ద్వారాపెద్దఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు.

# 'సేఫ్‌జోన్'గా తిరుమల ఘాట్‌రోడ్లు!

>> షిమోషి ఆధ్వర్యంలో గ్రేహౌండ్స్ కమాండర్ ఎస్పీ డాక్టర్ గరుడ్‌సుమిత్‌సునీల్, ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ అరిఫ్‌హాఫీజ్, తిరుపతి జిల్లా ఎస్పీ ,టిటిడి సివిఎస్‌ఓ వి.హర్షవర్ధన్‌రాజు,తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, డిఎఫ్‌ఓ వివేక్‌ఆనంద్, వివిధ భద్రత దళ అధికారులు కీలక సమావేశం నిర్వహించారు. తిరుమలలో, తిరుపతిలో భద్రత సిబ్బందికి రసాయన,జీవ, కిరణ,అణు ముప్పులపై శిక్షణ ఇచ్చే ప్రతిపాదనలు చేశారు. ఏపిఎస్‌పి, ఏఆర్, ఎస్‌పిఎఫ్, హోం గార్డులు, సివిల్ పోలీసు,టిటిడి భద్రత సిబ్బంది అన్ని భద్రత దళాలను సమన్వయ పరిచి ప్రతి దళానికి స్టాండింగ్ ఆపరేటింగ్ ప్రొసైటీజర్స్ రూపొందించారు. ఇంకా ఇప్పటికే తిరుమల ఘాట్‌లో అడవివైపు 30అడుగుల వరకు ఫోకస్‌లైట్లు ,500ట్రాఫ్ సిసికెమెరాలు కూడా పని చేస్తున్నాయి. భద్రత విషయంలో ఇంకా పూర్తి స్థాయి అధునాతన సాంకేతిక పరికరాలు ఏర్పాటుతో భక్తులు మరింత ప్రశాంతంగా తిరుమలకు చేరుకుని పూర్తిస్థాయి రక్షణలో దేవదేవుని దర్శనం చేసుకునే వీలుకల్పిస్తున్నారు.

# నీట్ ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే

>> కలిగినపుడు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని వారన్నారు. దీనితో హైకోర్టు ఫలితాలను నిలిపివేయాలని ఆదేశించింది. ఫలితాలు ప్రస్తుతానికి వాయిదా పడ్డాయి. కాగా ఫలి తాల విడుదలకు సంబంధించిన తేదీపై ప్రభుత్వ అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. 2024-25 సంవత్సరానికి దేశవ్యాప్తంగా ఉన్న వైద్యకళాశాలల్లోప్రవేశాలకోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మే 4న పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు 23 లక్షలమంది దరఖాస్తుచేసుకోగా 20.8 లక్షలమంది పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షల ఫలితాలను వెల్లడించాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 18-05-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
పంచమి ఉ.5.57
ఉత్తరాషాఢ సా.6.49
వర్జ్యం రా.10.55-12.33
దు.సా.4.45-5.37
శుభసమయం :ఉ.7.30-8.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. వస్తులాభం. దైవదర్శనాలు.

**వృషభం:** నూతన ఉద్యోగయోగం. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట చెందుతారు. బంధువులను కలుస్తారు.

**కర్కాటకం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణ బాధలు తప్పవు. వాహనసౌఖ్యం.

**సింహం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కన్య :** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. దూర ప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**తుల:** కుటుంబంలో సమస్యలు ఎదురై చికాకులు పెట్టినా అధిగమించి ముందుకు సాగుతారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** దూరపు బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** పాత మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. నూతన వస్తు, వస్త్రాల లాభాలు పొందుతారు.

**కుంభం:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**మీనం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మార్కెట్లో నాసి విత్తనాల హల్‌చల్

>> ప్యాకెట్‌ను రూ.1800 నుంచి రూ.2000లకు అమ్ముతున్నారు. వీటిపై తమకెలాంటి ఫిర్యాదులు రాలేదని వస్తే చర్యలు తీసుకుంటామని అధికారులే సర్దుబాబు చేసే ప్రయత్నం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కొన్ని హైబ్రీడ్, బ్రాండెడ్ కంపెనీల పత్తి విత్తనాలను కొనుగోలు చేసేందుకు వెళ్తున్న అన్నదాతలకు షరతులు విధిస్తున్నారు. కొంత మేరకు ఇతర కంపెనీల పత్తి విత్తనాలు కొనుగోలు చేస్తేనే ఇస్తామని డీలర్లు షరతులు పెట్టారు. 6 ప్యాకెట్లు బ్రాండెడ్ కంపెనీలవి, మరో 4 సాధారణ పత్తి రకాల ప్యాకెట్లను విక్రయిస్తున్నారు.

విత్తనాలు కొనుగోలు చేసిన అన్నదాతలకు మాత్రం రూ.901కే రసీదు ఇస్తున్నారు. కానీ అధిక ధరలకు అమ్ముతున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఎమ్మార్పీ కంటే రెట్టింపు ధరకు అమ్ముతుండటం గమనార్హం. రాయలసీమ ప్రాంతాల్లోను పత్తి నాసిరకం జోరు అధికంగా ఉంది. తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుంచి లూజు విత్తనాలు తీసుకొచ్చి విక్రయాలు జరుపుతున్నారు. బహిరంగ మార్కెట్లో పత్తి విత్తన ప్యాకెట్ (450 గ్రాములు) ధర రూ.901 ఉంది.అదే లూజు విత్తనాలు కిలో రూ.1000 నుంచి రూ.1200లు తీసుకుంటున్నారు. కర్నూలు, నందికొట్కూరు, గూడూరు, కల్లూరు, కోసిగి మండలాల పరిధిలో అన్నదాతలు వీటినే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

హాలహర్వి, హుళగుంద ప్రాంతాల్లోని అన్నదాతలు కర్ణాటక రాష్ట్రం బళ్లారి, శిరుగుప్ప ప్రాంతాల్లో పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. అక్కడ ఒక ప్యాకెట్ రూ.680 నుంచి రూ.840కే లభిస్తుండటంతో వాటినే కొనుగోలు చేస్తున్నారు.పల్లెల్లో బహిరంగంగా కిలోల చొప్పున పత్తి విత్తనాలు విక్రయిస్తున్నారు. కానీ అధికారులు ఇప్పటి వరకు ఒక్కచోట కూడా తనిఖీలు చేయకపోవడం విమర్శలు తావిస్తోంది.ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల్లో అధికార, విపక్షాలకు చెందిన కొందరు చోటా,మోటా నాయకులు స్వయంగా రాజకీయాలకతీతంగా ఈ విత్తనాల దందా నిర్వహిస్తున్నారనే విమర్శలున్నాయి.

# తుర్కియేకు భారీ షాక్:

## డెస్టినేషన్ వెడ్డింగ్ మార్కెట్‌కు రూ.770 కోట్ల రాబడి నష్టం

**ఇస్తాంబుల్, మే 17:** పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న తుర్కియేకి భారత్ నుంచి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయులు బాయ్‌కాట్ తుర్కియే పిలుపునిచ్చారు. ఈ ప్రభావం ఆదేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా డెస్టినేషన్ వెడ్డింగ్స్ ద్వారా ఆ దేశం ఆర్జించే ఆదాయంపై తీవ్ర ప్రభావంచూపింది. ఈ పరిణామాల వల్ల టర్కీ దాదాపు 90 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని నష్టపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. కొంతకాలంగా విదేశాల్లో వివాహాలు చేసుకోవాలనుకునే భారతీయ సంపన్నులకు తుర్కియే ఒక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇస్తాంబుల్‌లోని చారిత్రక రాజభవనాలు, అందమైన సముద్ర తీర ప్రాంతాలు నూతన వధూవరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో 2018లో కేవలం 13 భారతీయ జంటలు తుర్కియేలో పెళ్లి చేసుకోగా, గత ఏడాది నాటికి ఈ సంఖ్య ఏకంగా 50కి చేరింది. ప్రముఖ వెడ్డింగ్ ప్లానింగ్ సంస్థ కెస్టోన్ ఉత్సవ్ సీనియర్ ప్రతినిధి నిఖిల్ మహాజన్ మాట్లాడుతూ భారత్ నుంచి డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం తుర్కియేకి వెళ్లే వారి ద్వారా ఆ దేశ పర్యాటక రంగానికి ఏటా సగటున 140 మిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తోందన్నారు. సాధారణంగా ఒక్కో వివాహానికి సగటున 3 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 25 కోట్లు వరకు ఖర్చవుతుందని, కొన్ని సందర్భాల్లో ఇది 8 మిలియన్ డాలర్లు మన కరెన్సీలో సుమారు రూ. 68 కోట్లు వరకు కూడా ఉంటుందని అక్కడి గణాంకాలు తెలియజేస్తున్నాయి. పెళ్లికి హాజరయ్యే అతిథులు స్థానికంగా పర్యటించడం వల్ల కూడా టర్కీకి అదనపు ఆదాయం సమకూరుతోంది. అయితే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆదేశం బహిరంగంగా మద్దతు ప్రకటించడం భారతీయులతీవ్ర ఆగ్రహానికి కారణమైంది. దీంతో దేశవ్యాప్తంగా బాయ్‌కాట్ తుర్కియే నినాదం ఊపందుకుంది. ఇప్పటికే దాదాపు 2,000 మంది భారతీయ పర్యాటకులు తమ తుర్కియే పర్యటనలను రద్దు చేసుకున్నారు. ఈ ఏడాది ఆదేశంలో వివాహం చేసుకోవడానికి సుమారు 30 భారతీయ జంటలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. కానీ ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో వీరంతా ప్రత్యామ్నాయ వివాహ వేదికలను ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనివల్ల తుర్కియే సుమారు 90 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ. 770 కోట్లు ఆదాయాన్ని కోల్పోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నిరసన పర్యాటకం, వివాహాలకే పరిమితం కాలేదు. ఆదేశంతో వ్యాపార సంబంధాలను కూడా భారతీయులు క్రమంగా తగ్గించుకుంటున్నారు. పండ్లు, ఆభరణాల వ్యాపారులు అక్కడినుంచి దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) కూడా తుర్కియే కంపెనీలతో ఎలాంటి వ్యాపార సంబంధాలు పెట్టుకోవద్దని పిలుపునిచ్చింది.

## మెగా డిఎస్సీకి రాష్ట్ర వ్యాప్తంగా 3,35,401 మంది అభ్యర్థులు దరఖాస్తు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డీఎస్సీకి రాష్ట్రవ్యాప్తంగా 3,35,401 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. దరఖాస్తుల గడువు ఈ నెల 15 అర్ధరాత్రితో ముగిసింది. దాంతో అన్ని పోస్టులకు కలిపి 5,77,417 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా 39,997 మంది అభ్యర్థులు ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి దరఖాస్తు చేయగా అత్యల్పంగా కడప జిల్లా నుంచి 15,812 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 7,159 మంది దరఖాస్తు చేశారు. ఈ నెల 30 నుంచి హాల్‌టికెట్ల జారీకి పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈ మెగా డీఎస్సీలో మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జూన్ 6వ నుంచి జులై 6వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

## రెండ్రోజుల పాటు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే,మే 17,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వేలో జరుగుతున్న రైల్వే నిర్వహణ పనుల కారణంగా రెండ్రోజుల పాటు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఆది, సోమవారాల్లో సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో తిరిగే 30రైలు సర్వీసులతో పాటు జంట నగరాల్లో తిరిగే 13ఎంఎంటిఎస్ రైలు సర్వీసులను, హైదరాబాద్ డివిజన్‌లో తిరిగే 10రైలు సర్వీసులను, విజయవాడ డివిజన్‌లో తిరిగే 8రైలు సర్వీసులను, నాందేడ్ డివిజన్‌లో తిరిగే 6రైలు సర్వీసులను కలిపి మొత్తం 67రైలు సర్వీసులను ఆది,సోమ వారాల్లో రద్దు చేశారు.



## తిరుమల మఠాల్లో భద్రతపై నిశిత తనిఖీలు

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూ కాశ్మీర్‌లో గతంలో జరిగిన ఉగ్రదాడితో ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో పోలీసు వర్గాలు భద్రతను కట్టుదిట్టంచేస్తున్నాయి. ఇందులో భాగంగా తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌తోబాటు తిరుమల లోని మఠాలు, గోగర్భమ్‌డ్యామ్‌వద్ద మఠాలను శనివారం ఉదయం తిరుమల పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది, బాంబుడిస్పోజల్ టీమ్, పోలీసుజాగిలాలతో తనిఖీలు చేశారు. మఠాల్లోని గదుల్లో ఉన్న భక్తులు ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, శ్రీవారి దర్శనం టిక్కెట్లు ,ఆధార్‌కార్డులు పూర్తిస్థాయిలో తనిఖీ చేసి వారికి భద్రతకు సంబంధించి,అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు పై అవగాహన కల్పించారు. తిరుమలలో ఇప్పటికే భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. టిటిడి సివిఎస్‌ఒ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో శనివారం ఉదయం ఆయా ప్రాంతాల్లో అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐలు విజయకుమార్, రాముడు, విజిలెన్స్ సిబ్బంది భక్తులను ,వారి ఆధార్‌కార్డులను, దర్శన టిక్కెట్లను తనిఖీ చేశారు. ఇదివరకే అలిపిరి వద్దనుండే భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు తిరుమలకొండపై డేగకళ్ళతో పహరాకాస్తున్నారు. ఆలయం పరిసరాలు, ఆలయ మాఢవీధులుల్లో పోలీసులు, విజిలెన్స్ నిఘాతో బాటు ఆక్టోపస్ బలగాలు మొహరించి పర్యవేక్షిస్తున్నారు.

# దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు సెల్యూట్,

### మన సైనికులకు అండగా ఉందాం

### - రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్



అనంతపురంలో నిర్వహిస్తున్న తిరంగ ర్యాలీ, పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు

**అనంతపురము, మే 17 ప్రభాతవార్త బ్యూరో** భారతదేశ సైనికుల శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుద్దామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ కార్యక్రమంతో మన సైనికులు ఉగ్రవాదులను మట్టుపెట్టారని, మన సైనికులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రులు పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తెలుపుతూ తిరంగా యాత్ర నిర్వహించారు. శనివారం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రౌండ్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్ మీదుగా.. సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు నిర్వహించిన తిరంగా యాత్రను రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, వై.సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. మంత్రులతో పాటు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివనారాయన్ శర్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, అన్ని వర్గాల నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, టీచర్లు, పోలీసులు, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ క్యాడెట్స్, తదితరులు పాల్గొన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. సరిహద్దుల్లో ప్రాణాలను అడ్డేసి నిలిచిన సైనికులకు, సైనిక శక్తి సామర్థ్యాలకు బాసటగా నిలుస్తూ దేశం మొత్తం మీద జరుగుతున్నటువంటి తిరంగా యాత్రలో భాగంగా ఈరోజు నా అనంతపురం జిల్లాలో హాజరైన వేలాదిమందికి హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతున్నామన్నారు. దేశం ఒక్కటే అన్నటు వంటిది మన గుండెచప్పుడని ఈ రోజు అర్థం అవుతుందన్నారు. ఇంత ఉదయాన్నే వేలమంది ఇక్కడ హాజర య్యారంటే దేశభక్తి ప్రతి గుండె చప్పుడుగా మారింది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరంలేదన్నారు. మొన్నటి దాకా సైన్యంలో పనిచేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా వాసి అయిన ఎం.మురళినాయక్ ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందని, వారు మన రక్షణ కోసం చేసినటువంటి త్యాగాలకు బాసటగా నిలవాలన్నారు. త్రివిధ దళాలకు సంబంధించిన సైన్యానికి మద్దతుగా ఈ దేశం మీ వెనకాలే ఉందని, దేశం కోసం మీరు చేస్తున్న త్యాగాలకు దేశం గుర్తిస్తుందని మేము మీకోసం సెల్యూట్ చేస్తున్నామన్నారు.

## అభయా యాప్ ద్వారా రోగులకు వైద్యసేవలు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆస్పత్రులకు వెళ్ళే అవకాశంలేకుండానే అత్యావసర సమయాల్లో వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేకమైన యాప్ అందుబాటులోకి వచ్చింది.ప్రభుత్వాసుపత్రులకు వెళ్ళినపుడు గతంలో రోగికి ఉన్న అనారోగ్య సమస్యలను వైద్యులు అడిగి తెలుసు కుం టుంటారు. దీని కోసం మనం పాత రికార్డులు తీసుకెళ్తుంటాం. ఒక్కోసారి అవి కనిపించకపోతే ఇబ్బందే. ఇప్పుడు ఆ అవసరం లేకుండా రోగి ఆరోగ్య చరిత్ర డిజిటలీకరణ చేస్తున్నారు. దీవల్ల సమయంతో పాటు వైద్య పరీక్షల ఖర్చులు తగ్గనున్నాయి. ప్రస్తుతం నమోదు ప్రక్రియ జరుగుతోంది.రోజుకి 50కి తక్కువ కాకుండా: ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. రోజుకు 50 మంది రోగుల వివరాలు చొప్పున ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషనరీ(ఏబీడీఎం) యాప్‌లో నమోదు చేస్తున్నారు. దీని కోసం ఒక్కో ఆస్పత్రిలో ఒక్కో వ్యక్తిని నియమించారు. రోగి ఆధార్‌కార్డుకు అనుసంధానమైన చరవాణి సంఖ్య నమోదు చేసి,14 అంకెలతో ఉన్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య డిజిటల్ కార్డు జారీ చేస్తున్నారు.సెల్‌ఫోన్‌లో యాప్‌ను పెట్టుకునే అవకాశం కల్పించారు.

వైద్య సిబ్బంది రోగి ఆరోగ్య చరిత్ర ఏబీడీఎం యాప్‌లో నమోదు చేశాక రోగుల స్మార్ట్‌ఫోన్‌లోనే వారితోనే అభాయాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. ఈ యాప్ కలిగిన రోగి,

ఓపీ కేంద్రం వద్ద క్యూలైన్‌లో నిల్చోవాల్సిన అవసరం లేదు. ఓపీ చీటీలు ఇచ్చే చోట క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ఏర్పాటు చేశారు. చరవాణీలో ఉన్న యాప్ సాయంతో స్కాన్ చేయగానే కొన్ని వివరాలు నమోదు చేయనమి చూపిస్తుంది. ఆ విధంగా నమోదు చేస్తే ఓపీ నెంబరు వస్తుంది. ఇందులోనే రోగికి అవసరమైన వైద్యుడి వివరాలు కూడ కనిపిస్తాయి.

దాని ఆధారంగా వైద్యుడిని సంప్రదిస్తే చాలు వైద్యసేవలు సులువుగా పొందవచ్చు.

## రూపాయికే సారవంతమైన మట్టి

### -రైతుల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రసాయన ఎరువుల వాడకంతో చవ్పగా ఉన్న నేలలను సారవంతంగా మార్చుకోడానికి బహుళత ప్రయోజనాలను సర్కార్ కల్పిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వంత గ్రామాల పరిసరాల్లో ఉన్న చెరువు,జలాశయాల్లో మట్టిని పొలాల్లోకి తీసుకెళ్ళడానికి సర్కార్ అనుమతినిచ్చింది. మట్టిని పొలాల్లో కలపడం వల్ల పంట దిగుబడి రెట్టింపు స్థాయిలో వస్తుందన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా మోతాదుకు మించి వాడుతున్న రసాయన మందులు, ఎరువులకు చెక్ పెట్టడానికి ఇదొక మంచి సదుపాయంగా ప్రభుత్వం తెలిపింది. మీటర్ లోతు దాకా: చెరువు,జలాశయాల్లోని ఒండ్రు మట్టిని అన్నదాతలు తమ పొలాల్లో తీసుకెళ్ళడానికి కూటమి ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎక్కడికక్కడ జలవనరుల శాక (ఎంఐ) డివిజన్ల ఈఈలకు అర్జీ చేసుకోవాలి.నిర్ధేశిత ప్రాంతాల్లోని జలాశయాలు, చెరువు పరిస్థితిని బట్టి అనుమతిస్తారు. క్యూబిక్ మీటర్ ఒండ్రు మట్టిని తవ్వుకొని తీసుకెళ్ళడానికి రూపాయి చెల్లించాలి.,ఎప్పటికప్పుడు మట్టిని తీసుకెళ్ళాలి. గుట్టగా ఉంచకూడదు. ఒక మీటర్ లోతు దాకా మాత్రమే తవ్వుకోవాలి. జలాశయం/చెరువు కట్ట పక్కనే త్వకూడదని అధికారులు పేర్కొన్నారు. మండలాల ఏఈల ద్వారా ఈఈలకు ధరఖాస్తు చేసుకుంటే సత్వరమే అనుమతిస్తామని చెప్పారు.



## ఐ ఫోన్‌లోనూ ఎస్పీడిసిఎల్ మొబైల్‌యాప్

**తిరుపతి,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుజిల్లాల పరిధిలోని ఎస్‌పిడిసిఎల్ వినియోగదారుల సౌకర్యార్థం ఐఫోన్‌లో మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ వ్యవస్థ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. గతంలో ఆండ్రాయిడ్ మొబైల్స్‌లో మాత్రమే ఎస్‌పిడిసిఎల్ యాప్ వినియోగదారులకు అందుబాటులో ఉండేదన్నారు. అయితే యాపిల్ ఐఫోన్ వినియోగదారులకు కూడా యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంస్థ ఐటి విభాగం ఆధ్వర్యంలో ఇన్వెన్సిస్ సహకారంతో యాపిల్ ఐఓఎస్ మొబైల్‌యాప్‌ను రూపొందించామని వివరించారు. ఈ యాప్ ద్వారా ఇకపై యాపిల్ ఐఫోన్ వినియోగదారులు కూడా ఎస్‌పిడిసిఎల్ మొబైల్ యాప్‌సేవలను పొందవచ్చని సిఎండి తెలిపారు. వినియోగదారులు ఈ యాప్‌ను యాపిల్‌స్టోర్‌నుండి గానీ ఏపిఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. యాండ్రాయిడ్ యాప్ తరహాలోనే ఐఓన్ మొబైల్ యాప్‌లో కూడా సర్వీస్ నంబర్ నమోదు/తొలగింపు ,విద్యుత్ బిల్లు చెల్లింపు, మొబైల్ నంబర్ అనుసంధానం, చెల్లింపుల వివరాలు, వినియోగదారుని వివరాలు ,బిల్లు గణింపు తదితర సేవలు వినియోగించుకోవచ్చన్నారు.

## బెజవాడలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ భారీ మోసం

### - నిరుద్యోగుల నుండి లక్ష రూపాయలు దోచేసిన కేటుగాళ్లు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:**నిరుద్యోగులకు ఉద్యోగం పేరుతో తెలివిగా ఎర వేసి, దండిగా దోచుకుని పరాయ్యారు,బెజవాడలో ఉద్యోగాలిప్పిస్తామని లక్షల రూపాయలు దోచేశారు. .ట్రెనింగ్ ఇచ్చి ఉద్యోగాలను ఇస్తామనే పేరుతో విజయవాడ మొగల్రాజపురం లోని నాగరాజు ట్రెనింగ్ అండ్ కన్సల్టెన్సీ సంస్థ మోసం చేసింది.ఒక్కొక్కరి వద్ద రూ.రెండు లక్షల నుండి రూ.మూడు లక్షల వరకు వసూలు చేసి బోర్డు తిప్పేశ్శారు నాగరాజు ట్రెనింగ్ అండ్ కన్సల్టెన్సీ సంస్థ నిర్వాహకులు.,...మాచవరం పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చినా న్యాయం జరగలేదని విజయవాడ పోలీసు కమీషనర్‌ను కలిసేందుకు వెళ్ళారు భాధితులు.రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది భాధితులు ఉన్నారని అంటున్నారు భాధిత నిరుద్యోగులు.ఫిర్యాదు చేసి నెలరోజుల గడిచినా ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదని భాధితులు ఆరోపిస్తున్నారు. సంస్థ ప్రతినిధులు నాగరాజు అండ్ అండ్ హెచ్‌ఆర్ శిరీషను అరెస్ట్ చేయకుంబా మాచవరం పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని మండిపడుతున్నారు.మోసపోయిన వాళ్ళందరూ ఒకేసారి వచ్చి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోయారు. వారిపై చర్యలు తీసుకునే సరికి పది సంవత్సరాలైనా సమయం పట్టవచ్చు అని హేళనగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. దీంతో...చేసేది లేక విజయవాడ సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళిన భాధితులు తమకు న్యాయం చేయాలని సీపీ రాజశేఖర్ బాబు వేడుకుంటున్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు రక్షణ పనులకు రు.25.65 కోట్లతో టెండర్లు



**రాజంపేట అర్బన్, మే17 ప్రభాతవార్త** జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్ డి ఎస్ ఎ) హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు శ్రీశైలం ప్రాజెక్టు రక్షణ పనులపై దృష్టి సారించింది. శ్రీశైలం ప్రాజెక్టు సమగ్రతకే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించిన తర్వాత జలవనరుల శాఖ స్పందించి వెంటనే రక్షణ పనులు ఈ సీజన్లోనే చేపట్టేందుకు 25.65 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శనివారం రక్షణ పనులు చేపట్టేందుకు టెండర్ ఉత్తర్వులు జారీ అయ్యాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద ఉధృతి ఏటా పెరుగుతుండడంతో డ్యామ్ రక్షణకు నిర్మాణాత్మక చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి అనివార్యమని ఇప్పటికే నిపుణులు హెచ్చరించారు. ఈ హెచ్చరికల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం డ్యాన్స్ సేఫ్టీ అథారిటీ కి ఓ లేఖ రాసింది. శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించి సలహాలు, నివేదిక ఇవ్వాలని కోరింది. ఈ మేరకు ఎన్ డి ఎస్ ఏ చైర్మన్ అనిల్ జైన్ గత నెల 29న శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించారు. కేంద్ర జల సంఘం (సి డబ్ల్యూ సి) సహాయాన్ని కూడా తీసుకొని డ్యామ్ రక్షణకు తీసుకోవాల్సిన చర్యలను ఎన్డిఎస్ఏ సిఫార్సు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం దిగువ కుడిగట్టు పటిష్టపరిచేందుకు నిర్ణయం తీసుకుంది. అలాగే 780 అడుగుల నుంచి 550 అడుగుల వరకు కూడా అప్రోచ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు 20.93 కోట్లతో టెండర్లను పిలిచారు. అలాగే కుడి, ఎడమ కొండగట్టులకు 904 అడుగుల పైన గల భాగంలో షాట్ క్రీటింగ్ చేపట్టాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు 4. 72 కోట్లు కేటాయించారు. ఈ మేరకు ఈ రెండు పనులకు టెండర్లను ఆహ్వానిస్తూ శ్రీశైలం ప్రాజెక్టు ఎస్.ఇ. టెండర్ ఉత్తర్వులు జారీ చేశారు. టెండర్లు దాఖలు చేసేందుకు జూన్ 2 చివరి గడువుగా పేర్కొన్నారు.

## పోలవరంపై కేంద్రానిది సవతి తల్లి ప్రేమ - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,మే 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఉద్ధరిస్తున్నామని చెప్తున్నవన్నీ పచ్చి అబద్ధాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆరోపించారు.రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరంలో జీవం తీసి కుట్రపూరితంగా జీరో చేశారన్నారు."ఎక్స్" వేదికగా ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఎత్తు 45.7 మీటర్ల నుంచి 41.15కు తగ్గించి విధ్వంసం చేశారు. నీటి నిల్వ సామర్థం 119.4 గిలీదిలకు కుదించి బహుళార్థ సాధక ప్రాజెక్టు కాస్త బ్యారేజీగా మార్చారు. ఆర్‌ఆర్ ప్యాకేజీని ఎగ్గొట్టేందుకు పోలవరాన్ని మొత్తంగా చంపేశారు. కేవలం రూ.22వేల కోట్ల మిగులు కోసం రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీ ఘోరంగా దెబ్బతీస్తుంది. గ్రావిటీ బేస్డ్ ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించి ఎత్తిపోతల పథకంగా మారుస్తున్నారు. 41.15 మీటర్ల ఎత్తులో నీటిని నిల్వ చేస్తే కుడి, ఎడమ కాలువలకు సహజంగా నీరు పారదనే నిపుణుల హెచ్చరికలు బేఖాతర్ చేస్తున్నారు. ఎత్తు తగ్గింపుతో ప్రాజెక్టుకు తీవ్ర నష్టం జరుగుతుంటే కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా మోడీ గారి ప్రయోజనాలే మిన్న అన్నారు. నీటి నిల్వ ఎత్తు తగ్గింపుపై చంద్రబాబు గారి తీరు చూస్తుంటే "జంకు లేని బొంకు తత్వం" అన్నట్లు ఉంది. బనకచర్ల మీదున్న ప్రేమ బాబు గారికి పోలవరం మీద లేదు. అనుసంధానం అనుమతుల మీద పెట్టిన శ్రద్ధ .. పోలవరానికి పూర్తిస్థాయి నిధుల సాధన మీద పెట్టడం లేదు.పార్లమెంట్ వేదికగా 41.15 మీటర్ల నీటి నిల్వ ఎత్తు వరకే నిధులు పరిమితం చేస్తామని బీజేపీ చెబుతుంటే నిలదీసే దమ్ము కూటమిలోని టీడీపీ, జనసేన సభ్యులకు లేదు. పోలవరానికి శుభవార్త చెప్తామంటూ ఈ నెల 28న సమీక్ష చేస్తున్న ప్రధాని మోడీకి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జాతీయ ప్రాజెక్టుగా పోలవరం బాధ్యత పూర్తిగా కేంద్రానిదే. ప్రాజెక్ట్ నిర్మాణంలో ఫేజ్ 1, ఫేజ్ 2లు మాకొద్దు అన్నారు. మొదటి దీశిలి ప్రకారం నీటి నిల్వ సామర్థం 45.7 మీటర్ల ఎత్తుకు ప్రాజెక్ట్ నిర్మాణం ఇప్పుడు జరగాల్సిందే. ప్రాజెక్ట్ గరిష్ట నీటిమట్టం 194.6 టీఎంసీలుగా ఉండాల్సిందేనన్నారు. పోలవరం ద్వారా 30 లక్షల ఎకరాలకు సాగునీరు, 28.50లక్షల మందికి తాగునీరు ఇవ్వాల్సిందే. 45.7 మీటర్ల ఎత్తు ప్రకారం ఆర్ ఆర్ ప్యాకేజీలో మిగిలిన 94వేల కుటుంబాలకు 100శాతం పరిహారం ఇవ్వాలన్నారు. మీ స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, పోలవరం ప్రయోజనాలను కాపాడాలని రాష్ట్ర ప్రజలు, రైతాంగం పక్షాన చేతులు జోడించి వేడుకుంటున్నామన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల పరిశుభ్రత మనందరి బాధ్యత

### - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అదనపు ఇఒ చౌదరి

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధిచెందిన పుణ్యక్షేత్రం తిరుమల పరిశుభ్రత మనందరిపై ఉందని, ఇక్కడకు వచ్చే యాత్రికులు కూడా స్వచ్ఛతిరుమలకు సహకరించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలి పారు. తిరుమల క్షేత్రానికి లక్షమంది భక్తులు వస్తున్నారని, పరిశుభ్రత కాపాడుకోవాల్సిన అవసరం స్థానికులపై కూడా ఉందన్నారు.స్వచ్ఛతకు తిలోదకాలు ఇవ్వకుండా భక్తులకు పరిశుభ్రమైన ఆహారం అందించాలన్నారు.వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకుని భక్తులకు దుకాణాల వద్ద మంచినీరు అందించి పరోపకారం చేయాలన్నారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం ఉదయం తిరుమలలోని బాలాజీనగర్‌లో స్వచ్ఛతిరుమల కార్యక్రమం చేపట్టారు. డిప్యూటీ ఇఒ సోమన్‌నారాయణన్,సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, ఆరోగ్యఅధికారి మధుసూదన్,విఎస్‌ఒ సురేంద్ర,ఆరోగ్యవిభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిసెలవులు.. వారాంతం - భక్తులతో కొండ కిటకిట

**తిరుమల,మే 17 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షలమంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వేసవి సెలవులు.. ఆపై వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో శనివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 18గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఐదుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. అసలే వేసవిసెలవులు.... ఆపై తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటుండటంతో తిరుమల కిటకిటలాడుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు రావడం పరిపాటి.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీ గంటి రాంబాబు, తండ్రి : శ్రీ గంటి కృష్ణ, డి.నెం.26-16-3/1, మొదటి అంతస్తు, కంబాలపేట, నందం గనిరాజు జంక్షన్ దగ్గర, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా - 533101. వేరొక చిరునామా: శ్రీ గంటి రాంబాబు, తండ్రి : శ్రీ గంటి కృష్ణ, డి.నెం. 13-2-5/1ఎ, కోటిలింగాలపేట, రామాలయం ఎదురుగా, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533101. వేరొక చిరునామా: శ్రీ గంటి రాంబాబు, తండ్రి : శ్రీ గంటి కృష్ణ, జెకె కన్సల్టెన్సీ సర్వీసెస్, డి.నెం.46-12-19/ఎ, దానవాయిపేట, శ్రేయ హాస్పిటల్ ప్రక్కన, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533103. శ్రీమతి గంటి జయ మాధవి, భర్త : శ్రీ గంటి రాంబాబు, డి.నెం.26-16-3/1, మొదటి అంతస్తు, కంబాలపేట, నందం గనిరాజు జంక్షన్ దగ్గర, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా - 533101. వేరొక చిరునామా: శ్రీమతి గంటి జయ మాధవి, భర్త : శ్రీ గంటి రాంబాబు, డి.నెం. 13-2-5/1ఎ, కోటిలింగాలపేట, రామాలయం ఎదురుగా, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533101. వేరొక చిరునామా: శ్రీమతి గంటి జయ మాధవి, భర్త : శ్రీ గంటి రాంబాబు, జెకె కన్సల్టెన్సీ సర్వీసెస్, డి.నెం. 46-12-19/ఎ, దానవాయిపేట, శ్రేయ హాస్పిటల్ ప్రక్కన, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533103

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.06-12-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.04-12-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.33,97,498/- (అక్షరాల ముప్పై మూడు లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.05.12.2023 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. 05.12.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.08-12-2024న (సాక్షి: తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.06-12-2023 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌కు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.12428/2016, తేది.24.11.2016 ప్రకారం శ్రీ గంటి రాంబాబు, తండ్రి : శ్రీ గంటి కృష్ణ & శ్రీమతి గంటి జయ మాధవి, భర్త : శ్రీ గంటి రాంబాబు గార్లచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: ఎ-షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిష్టర్ ఆఫీస్, రాజానగరం మండలం, దివాన్‌చెరువు గ్రామ పంచాయితీ, పాలచర్ల గ్రామం & తాలూకా, స్వరూప్ నగర్ హిల్ కాలనీ, ఆర్.ఎస్.నెం. 507/2 లోని ఎ.7.46 సెంట్లలో ఎ.1.70 సెంట్ల విస్తీర్ణం, ఇతర విస్తీర్ణంలో ఉన్న భూమితో కలిపి దివాన్ చెరువు గ్రామ పంచాయితీలో ఆమోద లే అవుట్ పి.ఆర్. నెం.31, తేది.31.01.1985 ప్రకారం ఒక లే అవుట్‌గా ఏర్పడినది. దీనిలో 342.22 చ॥గ॥ల స్థల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.28లో నిర్మించబడిన "శ్రీ త్రిపుర రెసిడెన్సీ" అను పేరుగల అపార్ట్‌మెంట్. హద్దులు: తూర్పు : 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : స్థలం ప్లాన్ ప్రకారం గల ప్లాట్ నెం.29, పడమర : ప్లాట్ నెం.30 స్థలం కొంత భాగం మరియు ప్లాట్ నెం.26 కొంత భాగం, ఉత్తరం : ప్లాట్ నెం.27. పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 342.22 చ॥గ॥లు లేదా 286.13 చ॥మీ॥ల స్థలంలో 1/14 వాటా అనగా 24.44 చ॥గ॥లు లేదా 20.436 చ॥మీ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థలం.

బి-షెడ్యూలు: పైన తెలిపిన ఎ-షెడ్యూలు 342.22 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన "శ్రీ త్రిపుర రెసిడెన్సీ" వాయువ్య మూలలోని మొదటి అంతస్తు నందు 1066 చ॥అ॥లు (మెట్లు, బాల్కానీలు, ఉమ్మడి ఏరియాలు మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా) విస్తీర్ణంతో గల రెండు బెడ్ రూముల ఫ్లాట్ నెం.202. హద్దులు: తూర్పు : ప్రవేశం & ఉమ్మడి వరండా, దక్షిణం : ఫ్లాట్ నెం.201, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

తేది: 13-05-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: శ్రీ చక్కపల్లి వెంకటరాజు, తండ్రి : భాస్కరరావు, డి.నెం. 78-2-17, శ్యామల నగర్, సోమలమ్మ గుడి దగ్గర, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా - 533101. వేరొక చిరునామా: శ్రీ చక్కపల్లి వెంకటరాజు, తండ్రి : భాస్కరరావు, ఫ్లాట్ నెం. 103, జిఐవి గ్రాండ్, ఎ వి అప్పారావు రోడ్డు, విద్యుత్ నగర్, జీఎఐఎల్ ఆఫీస్ ఎదురుగా, రాజమండ్రి - 533103. వేరొక చిరునామా: శ్రీ చక్కపల్లి వెంకటరాజు, తండ్రి : భాస్కరరావు, డోర్ నెం. 73-16-13, మైత్రి ప్లాజా, ఎ వి అప్పారావు రోడ్డు, రాజమండ్రి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533101.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 03-04-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.03-04-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.40,48,350/- (అక్షరాల నలభై లక్షల నలభై ఎనిమిది వేల మూడు వందల యాభై రూపాయలు మాత్రమే) + తేది.04.04.2023 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.08.06.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.13-06-2023న (ఈనాడు : తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.03-04-2023 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.12873/2022, తేది.15.12.2022 ప్రకారం శ్రీ చక్కపల్లి వెంకటరాజు, తండ్రి : భాస్కరరావు గారి పేరున గల షెడ్యూలు ఆస్తి : షెడ్యూలు -ఎ: తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, దివాన్ చెరువు గ్రామ పంచాయితీ, పాలచర్ల గ్రామం వద్ద గల జిరాయితీ మెట్ట భూమి. (1) ఆర్.ఎస్.నెం.602 లోని ఎ.20.75 సెంట్ల మొత్తం విస్తీర్ణం, దీనిలో ఎ.2.72 సెంట్ల భూమి సబ్ - డివిజన్ ఆర్.ఎస్.నెం.602/12కు సంబంధించినది. (2) ఆర్.ఎస్.నెం.602 లోని ఎ.20.75 సెంట్ల మొత్తం విస్తీర్ణం, దీనిలో ఎ.2.05 సెంట్ల భూమి, దీనిలో ఎ.0.20 సెంట్లు సబ్ - డివిజన్ ఆర్.ఎస్.నెం.602/14కు సంబంధించినది. (3) ఆర్.ఎస్.నెం.602 లోని ఎ.20.75 సెంట్ల మొత్తం విస్తీర్ణం, దీనిలో ఎ.1.85 సెంట్లు సబ్ - డివిజన్ ఆర్.ఎస్.నెం.602/16కు సంబంధించినది. (4) ఆర్.ఎస్.నెం.602 లోని ఎ.20.75 సెంట్ల మొత్తం విస్తీర్ణం, దీనిలో ఎ.1.30 సెంట్లు భూమి సబ్ - డివిజన్ ఆర్.ఎస్.నెం.602/11కు సంబంధించినది. (5) ఆర్.ఎస్.నెం.602 లోని ఎ.20.75 సెంట్ల మొత్తం విస్తీర్ణం, దీనిలో పడమర వైపు మధ్యలో ఎ.2.62 సెంట్లు, దీనిలో ఉత్తరం వైపు ఎ.0.80 సెంట్లు సబ్ - డివిజన్ ఆర్.ఎస్.నెం.602/13కు సంబంధించినది.

ఐటమ్ 1 నుండి 5 వరకు మొత్తం విస్తీర్ణం ఎ.6.87 సెంట్ల భూమిన్నీ మరికొంత భూమి కలిపి టి.ఎల్.పి. నెం. T.L.P.NO.113/2017/R తో ధృవీకరించబడిన సి.నెం.1668/2017/Rతో గుంటూరు, పట్టణ మరియు కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ నుండి అనుమతి పొంది కామన్ లే అవుట్ ప్రకారం ఇంటి ప్లాట్లుగా విభజించబడినది. ఆమోదం పొందిన లే అవుట్ ప్లాట్స్‌లోని ఆర్.ఎస్.నెం.602/12 మరియు 602/13లకు రాబడిన 2351.67 చ॥గ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.6 ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : 60 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 127.6 అ॥లు, పడమర : లే అవుట్ ప్లాన్ ప్రకారం గల ప్లాట్ నెం.7 - 127.6 అ॥లు, దక్షిణం : లే అవుట్ ప్లాన్ ప్రకారం గల ప్లాట్ నెం.5 - 166 అ॥లు, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 166 అ॥లు.,

షెడ్యూలు-బి : విస్తీర్ణం 52.55 చ॥గ॥లు లేదా 43.93 చ॥మీ॥ల అవిభాజ్యపు ఉమ్మడి హక్కుతో గల భూమిలోని చంద్రిక విలాసిని ప్రాజెక్ట్, "నటభైరవి" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ బిల్డింగ్‌లో (స్టిల్ట్ + జి + 4) 8వ బ్లాక్ లోని క్రింది అంతస్తు నందు 786 చ॥అ॥ల కార్పెట్ ఏరియా, 960 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 1200 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా మరియు అదనంగా 110 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో గల 2 బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.801 (పడమర ఫేజ్). హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, లిఫ్ట్, దక్షిణం : ఓపెన్ టు స్కై.

తేది: 13-05-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# మబ్బులు ముసురుతున్నా రైతుకు వెతలే!

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

'నాదని భూమిని నమ్మేవాడికి నాగలిపట్టి దున్నేవాడికి ఉన్నది ఎంతో సంతృప్తి ఉందిరా సుఖ సంపత్తి' -1971లో వచ్చిన రైతుబిడ్డ సినిమాలో కొసరాజు రాసిన పాటకు భిన్నంగా ప్రపంచీకరణతో వచ్చిన మార్పులతో రైతుబతుకు తల్లకిందై 'అన్నదాత జీవితమల్లా అశాంతేరా' అని పాడుకొనేలా తయారైంది. ప్రకృతి ప్రకోపంతో ఓవైపు తెలంగాణ రైతు తల్లడిల్లుతుంటే మరోపై ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులు తాలు, తరుగు, చేట, సడెం అంటూ కొల్లగొడుతున్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టి రాజు అనే రైతుక్వింటాకు 10కిలోల తరుగుతీస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నారు. ముగిసిన వ్యవసాయ సంవత్సరంలో ఖరీఫ్, రబీ సీజన్‌లు కలిపి రైతుల నుంచి రూ.6283 కోట్లు మార్కెట్‌లో దళారులు దోచుకున్నారు. రబీ సీజన్‌లోనే ఇప్పటి వరకు 13లక్షల టన్నుల ధాన్యం తరుగు, తాలు రూపంలో దళారుల గిడ్డంగుల్లోకి చేరుతోన్నది. టన్ను ధాన్యానికి 22వేల చొప్పున ధర కడితే సుమారు రూ.2860 కోట్లు. ఈ సీజన్ రైతు కష్టాన్ని దోచుకున్నారు. ఖరీఫ్,రబీ సీజన్‌లో 281లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి తెలంగాణలో జరిగింది. యాసంగి సీజన్‌లోనే 127లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కాగా అందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాలకు విక్రయానికి వస్తాయని అంచనా వేశారు. శుక్రవారం నాటికి 44.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 40కిలోల గన్నీ బ్యాగు 850 గ్రాముల బరువు వుంటుంది. ధాన్యం తూకం వేసేప్పుడు 40.850 గ్రాములు మాత్రమే తూకం వేయాలి. కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తాలు, తేమ అంటూ పేచిపెడుతూ నాలుగున్నర కిలోలు అధికంగా తూకం వేస్తున్నారు. క్వింటాల్‌కు పది కిలోలు తరుగు దళారుల జేబుల్లో నింపుకొంటుంటే రైతు కళ్లలో కన్నీళ్లు నింపుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ధాన్యం సేకరణలో కూడా జాప్యం జరుగుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ఇద్దరు మహిళా రైతులతో పాటు పదకొండు మంది రైతులు ఎండదెబ్బతో మృతి చెందారు. ఒక రైతు తాను అమ్మకాని తీసుకొచ్చిన వరిధాన్యం కుప్పపైనే మృతి చెందిన హృదయవిదారకమైన దృశ్యం ఈ రబీసీజన్‌లో ఆవిష్కృతమైంది. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్లకు చెందిన ఎండీ యాకూబ్ 38 రోజుల క్రితం వరి కోసి గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు పోశాడు. పూర్తిస్థాయిలో ఆరబెట్టిన తరువాత తేమశాతం వచ్చినా తన వడ్లు కాంటాలు పెట్టకుండా తాత్సారం చేస్తుండటంతో సోమవారం ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు.



ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్మడానికి అన్నదాతలు ఆపసోపాలు పడుతున్నారు.సాయంత్రం ఆకాశం మేఘావృతం వుతుండటంతోపాటు కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ల కొరత ఉండటంతో ధాన్యం తడిసిపోతుందని అన్నదాత ఆందోళన చెందుతున్నారు. దాదాపు 60 శాతం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు దుబాటులో లేవు. కేంద్రాలకు ఊహించిన దానికంటే ఎక్కువ ధాన్యం రావడంతో జాప్యం భగుతోంది. దీనికితోడు తేమ పేరుతో కేంద్రాల నిర్వాహకులు అధిక తూకం వేస్తుండటంతో కర్షకులు నష్టపోతున్నారు. తెలంగాణలో ఆర్థిక సంక్షోభం పెరిగిపోతుండటంతో అనంతకోటి దరిద్రాలకు శతకోటి ఉపాయాలు అన్నట్లుధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దొంగలు కూడా పెరిగిపోతున్నారు. రాళ్లతో రైతులపై దాడులు చేసి ధాన్యం ఎత్తుకుపోయే ముఠా కూడా ఇటీవల తయారైంది. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొందరు తమ అక్రమార్జనకు అనువుగా మలచుకుంటున్నారు. అరికట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించటంతో అన్నదాతలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు వర్షానికి తడవకుండా కాపాడుకోవడానికి వారు నానా తంటాలు పడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి కుటుంబ సభ్యులందరూ శ్రమిస్తున్నారు. తెలంగాణలో యాసంగిలో 54.89లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 8381ఇందిరా క్రాంతి, పీఏసీఎస్. మార్కెట్యార్డు, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దొడ్డురకం ధాన్యం క్వింటాలుకు రూ.2,320,సన్నరకానికి రూ.2,320, బోనస్ రూ.500లను ప్రభుత్వం ప్రకటించింది. వరికోతలు పూర్తిచేసి నెలరోజులు గడిచింది. 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రబీలో పంట దిగుబడిగా వస్తుందనీ అంచనా వేయగా 100లక్షల మెట్రిక్ టన్నులలోపే దిగుబడి అయింది 70లక్షల మె.ట ధాన్యం కొంటామనీ ప్రభుత్వం ప్రకటించినా కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు లేక తేమ యంత్రాలు పనిచేయక అకాల వర్షంతో కొనుగోళ్ల జాప్యం చేయడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోయాయి. తూకాల్లో జాప్యం, లారీల కొరత రైతులకు తీవ్ర మానసిక ఇబ్బందిగా మారింది. అకాల వర్షాలతో పలుకొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దవుతోంది. భారీ ఈదురుగాలు లకు టార్పాలిన్లు ఎగిరిపోతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో దోపిడి మాత్రం ఆగడంలేదు. తుంగతుర్తి మండలంలోని కేంద్రాల నిర్వాహకులు కొందరు రైతుల నుంచి వంద బస్తాలకు ఒక డబ్బా, ఆపైన బస్తాలకు బస్తా వడ్లు వసూలు చేస్తున్నారు. తామేమీ తక్కువ కాదన్నట్లు హమాలీలు కూడా అదనంగా వడ్లుకాదంటే నగదు వసూలు చేస్తున్నారు.వాస్తవానికి ధాన్యం బస్తా 41కిలోలు తూకం వేయాల్సి ఉండగా 41,200 కిలోలు తూకం వేస్తున్నారు. ఈ లెక్కన క్వింటాకు అరకిలో దగాచేస్తున్నారు. దీనికితోడు లారీ డ్రైవర్ మామూలు పేరుతో బస్తా ఒక్కంటికి రూ.2చొప్పున వసూలు చేస్తున్నారు. నిర్వాహకులు ఇప్పటికే ఒక్కో కేంద్రం నుంచి 30 క్వింటాళ్ల వరకు రైతుల పేరునలారీల్లో తరలించినట్లు తెలుస్తోంది. కొనుగోళ్ల పూర్తయ్యే నాటికి నిర్వాహకులు, హమాలీలు కలిసి ఇంకెంత సమకూర్చుకుంటారోనని రైతులు వాపోతున్నారు.ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, నేలకొండపల్లి, వైరా, తల్లాడ, ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, వేంసూర్ మండలాల్లో నిజామాబాద్ జిల్లా లోని ధర్పల్లి.ఇందల్వాయి, నందిపేట,రెంజల్ మండలాల్లో రైతుల నుంచి లారీ డ్రైవర్లు డబ్బులు వసూలు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో లింగంపల్లి, నిజాంసాగర్ తదితర మండలాల్లోనూ ఇదే సమస్య. మహబూబా బాద్ జిల్లాలోని పెద్దవంగర, నర్సింహుల పేట, ఇనుగుర్తి మండలాల్లోని కొన్ని సహకార సంఘాల కొనుగోలు కేంద్రాలు, మరికొన్ని ఐకేపీ కేంద్రాల వద్ద ఎంతో కొంత ఇవ్వకపోతే ధాన్యం తరలించడం లేదని రైతులు వాపోతున్నారు.వరంగల్ జిల్లాలో బస్తాకు ఇంత అని కాకుండా ధాన్యం అమ్మిన రైతు నుంచి రూ.300వసూలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాయలేని పరిస్థితుల్లో డబ్బులు ఇవ్వక తప్పటంలేదని రైతులు వాపోతున్నారు. తూకం వేసిన ధాన్యం మిల్లుకు చేరేవరకు వారం పదిరోజుల అవుతుండటంతో ఎండిపోయి బరువు తగ్గుతోందని బరువుతగ్గిందని కోత పెడుతున్నారని రైతుల అంటున్నారు. లారీ డ్రైవరు కూడా బస్తాకు రూ.2 చొప్పున ఎన్ని బస్తాలుతెస్తే అన్ని రూపాయలు ముడుపులు చెల్లించుకుంటున్నారు రైతులు. కొనుగోళ్ల చివరి దశకు చేరుకున్న ఈక్రమంలో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిల్లు వద్ద క్వింటాకు రూ.5 ఇస్తుంటే కొనుగోలు కేంద్రం వద్దక్వింటా లారీలోకి ఎక్కిస్తే రూ.14నుంచి రూ.15 ఇస్తుంటారు. దీంతో హమాలీలు.. పక్క జిల్లాల్లో కొనుగోళ్ల వద్దకు వెళ్తున్నారు. దీంతో లారీల్లోంచి ధాన్యం మిల్లుల వద్ద ఆన్ లోడింగ్ ఆలస్యమవుతోంది. ఇది సదరు మిల్లరు ట్రక్ట్ తయారీపై పడుతోంది. కాంటా వేశాక మిల్లుకు తరలించటంలో ఆలస్యం ఆన్లోడింగ్లో జాప్యంతో వడ్లు ఎండిపోతున్నాయి. కాంటాలు వేసిన చోట తూకానికి.. మిల్లరు ఇచ్చే ట్రక్ట్ తూకానికి వ్యత్యాసాలుంటున్నాయి. దీంతో వివాదాలు తలెత్తుతున్నాయి. తాము అమ్మిన సరకు తక్కువగా చూపారంటూ రైతులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఇప్పటికైనా రైతు క్షేమం కోసం ప్రభుత్వం సమాజం కదలిరావాలి. ●

ఇటీవల మాజీ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వం ధాన్యంసేకరణలో వైఫల్యాన్ని ఎండగడుతున్నారు. రైతులు చనిపోతుంటే పట్టించుకోకుండా అందాల పోటీల మీద రివ్యూలు పెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి తీరు.. రోమ్ నగరం తగులబడుతుంటే నీరో చక్రవర్తిఫిడేల్ వాయించినట్టుగా ఉన్నదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో వచ్చే పదిరోజుల్లో నైరుతి రుతు పవనాలు ప్రవేశించనున్నాయి. రైతులు సాగు స్నాహాలు చేసుకోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపు కాస్తున్నారు. ధాన్యం ఎప్పుడు మిల్లుకు తరలిస్తారో కొందరు ఎదురు చూస్తుంటే, మరికొందరు నగదు ఎప్పుడు బ్యాంకు ఖాతాలో చేరుతుందో అని ఎదురు చూస్తున్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన దొడ్డు,సన్నరకం ధాన్యానికి సంబంధించిన కనీస మద్దతు ధరకు మొత్తంరూ.3328.36 కోట్లు రైతులకు చెల్లించలేదు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే చెల్లిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉంది. పౌర సరఫరాల సంస్థకు చెందిన ఓపీఎంఎస్ సాఫ్ట్వేర్ పోర్టల్లో ధాన్యం కొనుగోళ్ల వివరాలు నమోదు చేశాకే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయి. ఇంకా తెలంగాణలో 19 లక్ష మె.ట.పైగా వివరాల నమోదు చేయాల్సి ఉంది.సివిల్ సప్లయ్ సన్నాలకు చెల్లించాల్సిన బోనస్ బకాయిలు ఖరీఫ్‌కు చెందినవి రూ.250 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. రబీ సీజన్ సన్నాలకు సంబంధించి రూ.767కోట్ల బోనస్ చెల్లింపులు ఇంకా చేపట్టలేదు. ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లో కనీస వసతులు లేక వడదెబ్బతో ధాన్యం రాశులపైనే రైతులు ప్రాణాలు వదులుతున్నా రని, ఇవి ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగిన హత్యలేనని, రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని హరీష్ డిమాండ్ చేశారు. చనిపోయిన రైతు కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ బిఆర్ఎస్ డిమాండ్ చేస్తే రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది.

# మళ్లీ పేర్ల కయ్యం!

శాస్త్ర — అరుణాచల్ ప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

గిల్లికజ్జాలు పెట్టుకోవడంలో పాకిస్థాన్ కంటె రెండాకులుఎక్కువే చదివింది చైనా. కానీ పాక్ మాదిరిగా ఏ ఉగ్రవాదం మీదో ఆధారపడి ప్రత్యక్ష దాడికిప్రయత్నించదు. మూలాల నుంచి మొక్కను పెకలించే దౌత్యవివాదాల ద్వారా ఆక్రమణలకు ప్రయత్నిస్తూంటుంది. కాశ్మీర్ విషయంలో పాక్ తగాదా పడుతున్నట్లే, అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా మనమీద పెత్తనం చెలాయించాలని చూస్తోంది. ఈ తగాదా ఇప్పటిది కాకపోయినా, అప్పుడప్పుడు గుర్తుచేస్తూ భారత్‌కు శిరోభారం పెంచుతోంది. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత పాక్‌లోని కొన్ని ఉగ్రశిబిరాలపై మన సైన్యం దాడులు జరపడంతో యుద్ధం దిశగా పరిస్థితులు పరిణమిస్తున్న వేళ.. చైనా కూడా భారత్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నాలు మరోసారి మొదలు పెట్టింది. దానిలో ఒక భాగమే అరుణాచల్‌లోని కొన్ని ప్రాంతాలకు పేర్లు మార్చి చైనా తాను భావించిన పేర్లు పెట్టడం. పొరిగింటిలోని వారి పిల్లలకు పేర్లుమార్చాలని ఎవరైనా అనుకుంటారా! అనుకుంటే మాత్రం మార్చగలరా? ఆ మాత్రం ఇంగిత జ్ఞానం లేక కాదు.. కానీ ఏదో విధంగా కయ్యానికి కాలు దువ్వాలన్నదే చైనా సంకల్పం. దాదాపు పదేళ్లుగా ఈ 'పేర్ల మార్పిడి' ప్రక్రియతో చైనా వృథా ప్రయత్నం చేస్తూనే ఉంది. భారత్ ఎన్ని రకాలుగా నిరసనలు ప్రకటించినా, దౌత్య పరంగా ఎన్ని చర్చలు జరిపినా 'అబ్బే! అదేం లేదు.. ఊరికేనే' అంటూనే అరుణాచల్ పై అధికారం చెలాయించడానికి చైనా ఏదో ఒక కుట్ర పన్నుతూనే ఉంది. అరుణాచల్ తమదే అని చెప్తూ రాష్ట్రం పేరునే 'జంగ్నాన్' గా గతంలోనే మార్చేసింది.అనేక ప్రాంతాలు,గ్రామాల పేర్లను ఇప్పటికి అయిదు మార్లు మార్పులు చేసి సొంత పేర్లతో పిలుస్తోంది. అరుణాచల్‌ను చైనాలో అంతర్భాగంగా భావిస్తూ తానుమార్చిన పేర్లతో మ్యాప్‌ను కూడా తయారు చేసి ప్రపంచానికి చూపుతోంది. ఈ దుందుడుకు చర్యలన్నిటిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ 'అరుణాచల్ భారత్‌లో అంతర్భాగం. చైనా వాదాన్ని తిరస్కరిస్తున్నాం' అంటూ ప్రపంచ వేదికలపై ఎన్నోమార్లు ప్రకటించింది కూడా. అయినా చైనా వక్రబుద్ధిలో మార్పు రాకపోవడమే విచిత్రం. ఒక వంక పాక్‌తో తాజా ఉద్రిక్తతలు పూర్తిగా చల్లారకుండానే గతవారం చైనా కొత్త మంట పెట్టింది. టిబెట్‌కు దక్షిణ ప్రాంతంగా అరుణాచల్‌ను చైనా భావిస్తోంది కానీ భారత్ అంతర్భాగంగా మాత్రం గుర్తించడం లేదు. ఇది ప్రాదేశిక హద్దులు తెలియకపోవడం వల్ల కాదు, చైనా దురహంకార, దురాక్రమణ ధోరణి వల్లనే. భారత్ చుట్టూ ఇప్పటికే అనేక రకాలుగా, చాలా వ్యూహాత్మకంగా చైనా దురాక్రమణలకు పాల్పడుతున్నట్లే కనిపిస్తుంది. భారత్ చుట్టూ సముద్ర తీర ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా తన ప్రాబల్యం పెంచుకుంటోంది. పాక్‌లో గ్వాదర్ పోర్ట్, శ్రీలంకలో హంబంటోటా పోర్ట్,బంగ్లాదేశ్‌లో చిట్టగాంగ్ పోర్ట్, మయన్మార్‌లో కయౌక్ప్యూ పోర్ట్‌లపై పెత్తనం సాగిస్తూతద్వారా భారత్‌కు తరచుగా ఇబ్బందులను సృష్టించే యత్నాలు చేస్తోంది.



డ్రాగన్


చైనా హ్యాకర్ల ద్వారా భారత్‌లోని కీలక సంస్థలపై సైబర్‌దాడులు కూడా పెంచుతోంది. ఈ చర్యలన్నీ భారత్‌కు నిరంతరం నిద్ర పట్టకుండా చేయాలనే. కొద్ది రోజులుగా చైనా గూఢచారి నౌక ఒకటి భారత్ సముద్ర జలాల్లో సంచరించడం కూడా అటువంటిదే. భారతీయ నౌకల కదలికలు, నిఘా,ప్రతిస్పందనసామర్థ్యం, జలాంతర్గాముల కదలికలను హైడ్రోగ్రాఫిక్ పరికరాల సాయంతో చైనా నౌక పసిగడుతోందని నిపుణులు అంటున్నారు.'ఆపరేషన్ సిందూర్' తర్వాత మన నౌకాదళం అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రం ఉత్తరతీరం వైపు చాలా అప్రమత్తంగా ఉంటోంది. ఎందుకంటే పాక్‌తో తాజాగా జరిగిన పోరు తాటాకు చప్పుళ్ల వంటిది కాదు. మరికొంచెం ముందుకు వెళ్లి ఉంటే,రెండు దేశాలకు జరిగే నష్టాన్ని అంచనా వేయలేం.కానీ బెడద పాక్‌తో తప్పినంత మాత్రాన సరిపోదు కదా! అదే సమయంలో చైనా కవ్వింపులు మొదలయ్యాయి. చైనా గూఢచారి నౌకలో అత్యంత అధునాతన సెన్సర్లుకూడా ఉన్నాయనిఅంటున్నారు. వాటివల్ల మన ఐఎన్ఎస్ విక్రాంత్ సహా, యుద్ధ నౌకల కదలికలను చైనా పసిగట్టి ఏదైనా ముప్పు తేవడానికి ప్రయత్నించవచ్చు. బెల్ట్‌అండ్ రోడ్ ఇనీషియేటివ్ కింద చైనా పాక్ ఎకనమిక్ కారిడార్ నిర్మాణం జరుగుతోంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గుండా సీపెక్ ప్రాజెక్టును నిర్మించడంపై భారత్ మొదటి నుంచి అభ్యంతరం చెబుతూనే ఉంది. అయినా చైనా ఈ ప్రాజెక్టును కొనసాగిస్తూనే ఉంది. ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే పాక్‌లో రాజకీయంగా, ఆర్థికంగా స్థిరమైన పరిస్థితులుండాలి. చైనా నిఘా పెట్టడానికి ఇదికూడా ఒక కారణం కావొచ్చని తెలుస్తోంది. ఇలా ఏదో ఒక రకంగా భారత్‌కు 'స్థిమితం' లేకుండా చేయడమే చైనా వ్యూహం. డ్రాగన్ దేశం ఎప్పుడు ఏం చేస్తుందోననే అంశంపై భారత్ తన దృష్టిని కేంద్రీకరించవలసిరావడంతో ప్రాధమ్యాలు కూడా మారిపోతుంటాయి. పాక్ వైపు కంటె చైనా వైపు ఎక్కువ దృష్టి పెట్టిన సమయంలో దాయాది దేశం మళ్లీ ఏ కుట్రకైనా పాల్పడవచ్చు. పేర్ల మార్పు వ్యూహం కూడా అటువంటిదే. అరుణాచల్‌లోని 27 ప్రాంతాలకు తాజాగా చైనా తాననుకున్న పేర్లను పెట్టింది. చైనా ఇలాపేర్లుమార్చడం ఇది ఐదోసారి. ఇంతకు ముందు 2017, 21, 23, 24 లో నాలుగుసార్లు చాలా గ్రామాలకు కొత్త పేర్లుపెట్టింది. దాదాపు 90 ప్రాంతాలు, గ్రామాల పేర్లను ఇప్పటిదాకా మార్చేసింది. గత సంవత్సరం నాలుగో విడతలో 30 ప్రాంతాల పేర్లు మార్చినప్పుడు భారత్ చాలా తీవ్రంగానే ప్రతిస్పందించింది.అయినా వక్రబుద్ధిమార్చుకోని చైనా గత బుధవారం (14,మే ) మరో 27 ప్రాంతాల పేర్లు మార్చినట్లు ప్రకటించింది. ఇది పైకి చిన్నదిగా కనిపించినా చాలా ప్రమాదకరమైన అంశమే. పాక్ చేసే ప్రత్యక్ష దాడి కంటే ఎక్కువ ప్రమాదకరం. భారత్ తగిన విధంగా వ్యూహం రూపొందించకపోతే ముందు ముందు మరిన్ని సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ●

# మరో కొత్త 'సుంకం'!

శాస్త్రం — అమెరికా

**గన్ని మోహన్**

ప్రపంచంలో ఎన్నడూ వినని, చూడని కొత్త చట్టాలు, బిల్లులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. డోజ్ వ్యవస్థను స్థాపించి ప్రభుత్వ ఉద్యోగుల్లో కోత విధించడం, ఖజానాకు భారం అనిపిస్తే చాలు ఎలాంటి చర్యనైనా చేపట్టేందుకు ట్రంప్ వెనకాడటంలేదు. ఈక్రమంలో దేశ అత్యున్నత న్యాయవ్యవస్థ నుంచి చీవాట్లు ఎదురవుతున్నా కూడా ట్రంప్ తనదారిలో తాను వెళ్లడం అలవాటుగా మార్చేసుకున్నారు. మనం మళ్లీగ్రేట్ అమెరికాను నిర్మిద్దాం, అమెరికా ఫస్ట్, అమెరికన్ ఫస్ట్‌నినాదమే లక్ష్యంగా వెళుతున్న ట్రంప్‌ముందు వలసదారులపై వేటువేసారు. ఫలితంగాసుమారు ఆరులక్షలమందికిపైగా స్వదేశాలకు పలాయనం చిత్తగించారు. ఉక్రెయిన్ యుద్ధం ముగించేస్తామంటూ పుతిన్‌తో తానుమాట్లాడితే తప్ప సంధి కుదరదని చెపుతున్న ట్రంప్ పాకిస్థాన్ భారత్‌ల మధ్య నేనే మధ్యవర్తిత్వం చేసామని, ఒత్తిడి చేయడంతో రెండుదేశాలు అంగీకరించాయని అందువల్లనే అతిపెద్ద అణ్వస్త్రదాడి ముప్పు తప్పిందంటూ విదేశాల్లో సైతం ఆయన చెప్పుకుంటున్నారు. ఈ విధానాల్లో ఎలాంటి మార్పు లేకపోయినా అదేదారి అదే పద్ధతి ఎంతమాత్రం తీరుమార్చుకోని ట్రంప్‌ఇప్పుడు అమెరికా ఖజానా పరిపుష్టం చేసే పనిలో పడినట్లుంది. గోల్డ్‌కార్డ్ వీసానుప్రవేశపెట్టి 10 మిలియన్ డాలర్ల రుసుం విధించారు.తనకంటూ సొంతంగా ఒకకొత్త క్రిప్టో కరెన్సీని ప్రవేశపెట్టారు. అక్కడితో ఆగకుండా ఇప్పుడు ఖజానా సమృద్ధిగా ఉండాలంటే కొంత మేర కఠిన కార్యాచరణ తప్పదంటూ ఇప్పుడు ట్రంప్ వలసదారులపై మరో భారం మోపారు. అమెరికాలో నివసిస్తున్న విదేశీయులంతా తమ స్వదేశానికి సొమ్ములు పంపించుకుంటేఐదుశాతం సుంకం విధిగా చెల్లించాలి. ఇందుకోసంఅమెరికా ఉభయసభల్లో ప్రత్యేక బిల్లును తెస్తోంది. ఈనెల 12వ తేదీనే ప్రతినిధుల సభలో ఈబిల్లు ప్రతిపాదించారు. బిల్లు అమలుకు వస్తే అంతర్జాతీయ నగదు బదిలీలపై ఐదుశాతం పన్ను విధిస్తారు. అలాగే ప్రామాణిక తగ్గింపును పెంచడం, చిన్న పిల్లలపై పన్ను క్రెడిట్ 2028 వరకూ, 2500 డాలర్లకు పెంచడం ద్వారా 2017 పన్నుకోతలు, ఉద్యోగాల చట్టాన్ని శాశ్వతం చేయాలనే లక్ష్యంతోనే ఈ బిల్లును ప్రవేశపెట్టారు.రెండోసారి అధికారంలోకి వచ్చిన రిపబ్లికన్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బాహాటంగానే ఈ చట్టాన్ని 'గ్రేట్' అని వర్ణించారు. ఈనెల 26వ తేదీ మెమమోరియల్ డే ఉన్నందున ఈలోపే ఈ బిల్లు ఆమోదింప చేసుకోవాలని ట్రంప్ యోచనచేస్తుండటం చూస్తే అమెరికాలో నివసించే ప్రతి విదేశీయుడు తన కుటుంబానికి సొమ్ములు పంపిస్తే ఐదుశాతం పన్నులు రూపంలో చెల్లించుకోవాలి.



ట్రంప్

కష్టపడి సంపాదించుకున్న సొమ్ములపై మళ్లీ పన్నులేమిటని ఇప్పటికే ప్రవాసులంతా పెదవి విరుస్తున్నా ట్రంప్ మాత్రం ట్రెజరీ పరిపుష్టం కావాలంటే పన్నులుతప్పవన్న భావనతోనే ఉన్నారు. ఒక్క భారత్‌కే విదేశాలనుంచి ఏటా 8300 కోట్ల డాలర్లు జమలు వస్తున్నాయి. అందులో అత్యధికభాగం అమెరికానుంచే కావడం విశేషం. ఇపుడు కొత్త బిల్లు అమలుకు వస్తే ప్రతి లక్ష రూపాయలకు ఎన్నారైలు ఐదువేల రూపాయలు పన్ను రూపంలో చెల్లించుకోవాలి. భారతీయ రిజర్వు బ్యాంకు నివేదికల ప్రకారం2011 సంవత్సరంలో 55.6బిలియన్ డాలర్ల జమలు భారత్‌కు వచ్చేవి. అదే 2024 నాటికి 118.7 బిలియన్ డాలర్లకు పెరిగాయి.అంటే గత ఏడాది భారత్ అందుకున్న మొత్తం జమలలో అమెరికా నుంచే అత్యధికంగా ఉన్నాయి.అంటే27.7శాతం వాటాతోఉంది. అంటే మొత్తం 32.9 బిలియన్ డాలర్ల జమలకు ఈ 27.7శాతం వాటా సమానంగా ఉంటుంది. అంటే ఐదుశాతం చొప్పున పన్నులు విధిస్తే సుమారు 1.64 బిలియన్ డాలర్లు ప్రవాసులంతా చెల్లించుకోవాలి.గడచిన రెండు దశాబ్దాల నుంచి భారత్ అత్యధిక విదేశీ జమలు రాబట్టుకునే దేశాల్లో మొదటిదిగా ఉంది. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం ప్రపంచ స్థాయి చెల్లింపుల్లో భారత్‌కు అత్యధిక వాటా ఉంది. 14శాతం ఉన్నట్లు అంచనావేసింది. గత ఏడాది ఈ జమలు భారత్‌కు 129 బిలియన్ డాలర్లవరకూ వచ్చాయి. ఆతర్వాత మెక్సికో 68 బిలియన్ డాలర్లు, చైనా 48 బిలియన్‌డాలర్లు, ఫిలిప్పీన్స్ 40 బిలియన్ డాలర్లు, పాకిస్థాన్‌కు 33 బిలియన్ డాలర్లు విదేశీ జమలరూపంలో అందాయి. ట్రంప్ ప్రతిపాదించిన ఐదుశాతం సుంకం అమలుకువస్తే ఈ దేశాలకు వెళ్లే జమలన్నింటిపైనా అదనపు భారం పడుతుంది. నిజానికి అమెరికా అంటేనే వలసదార్ల రాజ్యం అన్న పేరుంది. ప్రపంచంలోనే అత్యధిక వలసజనాభా ఉన్నదేశంగా అమెరికా నిలిచింది. ప్రపంచదేశాల నుంచి 53.3 మిలియన్ల మంది నివాసితులు అమెరికాలో ఉపాధి పొందేందుకు వచ్చినవారు, స్థిరనివాసాలు ఏర్పాటుచేసుకుని జీవిస్తున్నవారున్నారు.మొత్తం అమెరికా జనాభాలో వీరు 15.8 శాతం వాటాతోఉన్నారు. అమెరికాలో విదేశీ సంతతి జనాభా 47.78 మిలియన్లకు చేరిందని అమెరికా లెక్కలే చెపుతున్నాయి.అంతకుముందు సం॥ కంటే 1.6 మిలియన్లు పెరిగారు. ఇక ఇతరదేశాలకంటే భారత్‌నుంచి అమెరికాకు వెళ్లి నివసిస్తున్న పౌరులు 5.4మిలియన్లమంది ఉన్నారు. అమెరికా జనాభాలో వీరివాటా 1.6 శాతంగా ఉంది.ట్రంప్ ప్రతిపాదించిన ఐదుశాతం సుంకం అమలుకు వస్తే ప్రతి లక్షకు ఐదువేలు భారత కరెన్సీలో ఎన్నారైలు చెల్లించుకోవాలి.ఈ రూపేణా ట్రంప్ అమెరికా ట్రెజరీని పరిపుష్టం చేయాలన్న బలమైన లక్ష్యంతోఉన్నారు. ప్రవాసుల కారణంగానే అమెరికన్లకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయన్న భావనఅక్కడి అమెరికన్లలో నెలకొన్న తరుణంలోట్రంప్ విధానాలువారికి ఎంతో ఆమోదయోగ్యంగా కనిపిస్తున్నాయి. కానీ ట్రంప్ వలసదారులపై మరిన్నిఅస్త్రాలు ఎక్కుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్లిష్టకాలంలో భారత్ తనకున్న సంబంధాలను అమెరికావద్ద ప్రస్తావిస్తేతప్ప ప్రవాసులకు ఎదురయ్యే ముప్పు నుంచి తప్పుకోలేని పరిస్థితి ఎదురవుతుంది. ●

# తుర్కియే, అజర్‌బైజాన్‌ల పర్యాటకం కుదేలు



యేచన్ చంద్రశేఖర్

పాకిస్థాన్ ప్రేరేపిత లష్కర్ ఏ తోయిషిబా అనుబంధ సంస్థగా చెప్పబడుతున్నది రెజిస్టెంట్ ఫ్రంట్ పహల్గామ్‌లో జరిపిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకుల ప్రాణాలు పొట్టనబెట్టుకున్న తరువాత భారతదేశం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్" నేపథ్యంలో తుర్కియే అజర్‌బైజాన్‌లు పాకిస్థాన్‌కు బాహాటంగా మద్దతు ప్రకటించాయి. అంతేకాదు, తుర్కియేఅందించిన మూడు నుండి నాలుగు వందల డ్రోన్‌లను భారతదేశంలోని సైనిక పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ ప్రయోగించింది. లడఖ్‌లోని లేహ్ నుండి గుజరాత్‌లోని సర్ క్రీక్‌వరకు మొత్తం పశ్చిమ సరిహద్దులో 36ప్రదేశాలలో భారత గగనతలంలోకి చొరబడి డ్రోన్‌లను ప్రయోగించారని భారత ప్రభుత్వం ప్రత్యేక పత్రికా సమావేశంలో తెలిపింది. పాకిస్థాన్ పంపిన దాదాపు 400 డ్రోన్లలో, చాలా వాటిని భారత సైన్యం సమర్థవంతంగా కూల్చివేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ఫోరెన్సిక్ నిపుణుల ప్రాథమిక అధ్యయనం ప్రకారం ఇవి తుర్కియేకి చెందిన 'సిస్ గార్డ్ సోంగర్" డ్రోన్లుగా తేలింది. ఇటీవలి ఘర్షణలలో అజర్‌బైజాన్ పాకిస్థాన్‌కు సైనిక సహాయం అందించినట్లు ప్రత్యక్ష ఆధారాలు లేనప్పటికీ, దౌత్యపరంగా కాశ్మీర్ సమస్యపై ఆ దేశం వైఖరిని బహిరంగంగా సమర్థించింది.భారతదేశం దాడికి పూనుకోక ముందే తుర్కియే వైమానిక దళం విమానం నగరంలో దిగిన కొద్ది రోజులకే తుర్కియే నావికాదళం యుద్ధనౌక కరాచీ ఓడరేవుకు చేరుకుంది. ఇది భారతదేశానికి తీవ్ర ఆగ్రహం తెప్పించింది. తుర్కియే రాష్ట్ర ప్రసారకర్త టిఆర్‌టి వరల్డ్ భారత వ్యతిరేక కథనాలను విస్తృతం చేస్తోందని, ముఖ్యంగా కాశ్మీర్ పరిస్థితికి సంబంధించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందని ఆరోపిస్తూ మే 14, 2025న టిఆర్‌టి వరల్డ్ అధికారిక ఎక్స్ ఖాతాను భారత దేశం బ్లాక్ చేసింది. ఆగస్టు 2019లో ఆర్టికల్ 370 రద్దు సమయంలో తరువాత కూడా అంతర్జాతీయ వేదికలపై, ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగన్ పదే పదే కాశ్మీర్ సమస్యను లేవనెత్తిన విషయం మనకు తెలుసు. ఇదిలా ఉంటే, గత ఐదు సంవత్సరాలలో భారత్ తుర్కియే దేశాల మధ్య వాణిజ్యం గణనీయంగా వృద్ధి చెందడంతో పాటు 2022-23లో ద్వైపాక్షిక వాణిజ్యం 13.8 బిలియన్ డాలర్లకు చేరింది. భారత్ నుండి ఎగుమతులు 6.65 బిలియన్ డాలర్లకు తుర్కియే నుండి దిగుమతులు 3.78 బిలియన్ డాలర్లకు చేరుకున్న పరిస్థితులలో భారత్‌కు వ్యతిరేకంగా తుర్కియే పాకిస్థాన్‌తో అంటకాగడాన్ని భారతీయులు జీర్ణించుకోలేకపోయారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పూర్తిస్థాయి యుద్ధానికి దారితీసే ప్రమాదముందని తుర్కియే విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొనడంతోపాటు పాకిస్థాన్‌కు సైనిక మద్దతు అందించడం, అజర్‌బైజాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ కూడా ఇస్లామాబాద్‌కు మద్దతుగా పాకిస్థాన్ ప్రజలతో సంఘీభావంగా ఉంటూ, అమాయక బాధితుల కుటుంబాలకు మేము సంతాపం తెలియజేస్తున్నాము,గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాము" అని ఒక ప్రకటన విడుదల చేయడం భారతీయులను తీవ్ర అసహనానికి గురిచేసింది. భారతదేశం,పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో వ్యాపారులు టర్కిష్ ఆపిల్‌లను బహిష్కరించడంతో తుర్కియేని నిషేధించాలనే ధోరణి ఊపందుకుంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌పాక్ మధ్య ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతల నడుమ తుర్కియే పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు అందించిన నేపథ్యంలో, దేశవ్యాప్తంగా తుర్కియేని నిషేధించు" అన్న ఉద్యమం తీవ్రరూపం దాలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ 11.76 టన్నుల ఆపిల్‌లను దిగుమతి చేసుకుంది. ఇందులో పూణే మార్కెట్‌కు రూ.1,000 నుండి 1,200 కోట్ల వరకు దిగుమతి అయ్యాయి. కాగా తుర్కియే పాకిస్థాన్‌కు మద్దతు అందించిన నేపథ్యంలో పూణేలో వ్యాపారులు తుర్కియే ఆపిల్‌లను బహిష్కరించడం ద్వారా నిర్ణయాత్మక చర్య తీసుకున్నారు.




దీంతో స్థానిక మార్కెట్ల నుండి తుర్కియే ఆపిల్‌లు ఒక్కసారిగా అదృశ్యమయ్యాయి. కేవలం వ్యాపారులే కాదు పౌరులు కూడా ఈ ఉద్యమంలో చేరడం గమనార్హం. ఈ బహిష్కరణ నగర పండ్ల మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేస్తుందని భావిస్తున్నారు. అంతేకాదు, పూణేలోని వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ కమిటీ మార్కెట్‌లో ఆపిల్ వ్యాపారి సుయోగ్ జెండే ఇటీవలి రోజుల్లో తుర్కియే ఆపిల్‌లకు డిమాండ్ గణనీయంగా తగ్గిందని ధృవీకరించారు. తుర్కియే దిగుమతులకు బదులుగా హిమాచల్,ఉత్తరాఖండ్, ఇరాన్ మరియు ఇతర ప్రాంతాల నుండి ఉత్పత్తులను స్వీకరిస్తున్నామని ఈ నిర్ణయం తమ దేశభక్తికి నిదర్శనం అని ఆయన అన్నారు. స్థానిక వినియోగదారులు కూడా ఈ బహిష్కరణకు మద్దతు తెలుపుతూ మన దగ్గర ఎంచుకోవడానికి చాలా ఆపిల్ రకాలు ఉండగా మన శత్రుదేశానికి మద్దతు అందించే దేశం నుండి మనం ఎందుకు కొనుగోలు చేయాలి?" అని అంటున్నారు. పూణేతో పాటు ముంబై ఇతర ప్రధాన నగరాల్లోని వ్యాపారులు తుర్కియే ఆపిల్స్ నిల్వచేయడం మానేసి, వాటి స్థానంలో ఇరాన్, వాషింగ్టన్, న్యూజిలాండ్ సహా హిమాచల్ఉత్తరాఖండ్ వంటి భారతీయ రాష్ట్రాల నుండి ఉత్పత్తులను సేకరిస్తున్నారని టైమ్ ఆఫ్ ఇండియా నివేదిక ఏజెన్సీలను ఉటంకిస్తూతెలిపింది. తుర్కియే ఆపిల్స్ బహిష్కరణ ముమ్మరం కావడంతో, రిటైల్ ఆపిల్ ధరలు కిలోకు రూ. 20నుండి30 దాకా పెరిగినట్లు మరియు 10 కిలోల కార్టన్ల హోల్‌సేల్ ధరలు రూ. 200 నుండి 300 వరకు పెరిగినట్లు తెలుస్తోంది. తుర్కియేను బహిష్కరించండి" అనే హ్యాష్‌ట్యాగ్ తరహా పిలుపు కేవలం సామాజిక మాధ్యమాల ఆగ్రహానికి మాత్రమే పరిమితం కాలేదు. పూణేలోని పండ్ల మార్కెట్లతోపాటు ఇది ఉదయపూర్‌లోని పాలరాయి యార్డుల వరకు దావానలంలా వ్యాపించింది. భారతదేశ పాలరాయి కేంద్రమైన ఉదయపూర్ నుండి తుర్కియే దిగుమతుల పట్ల తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తుతోంది. ఉదయపూర్ మార్బుల్ ప్రాసెసర్స్ అసోసియేషన్, భారతదేశానికి అతిపెద్ద పాలరాయి సరఫరాదారు అయిన టర్కీ నుండి దిగుమతులను పూర్తిగా నిలిపివేయాలని పిలుపునిచ్చిందని ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐ నివేదించింది. తుర్కియే పాలరాయిపై నిషేధం కోరుతూ తాము ప్రధానమంత్రికి లేఖ రాసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కపిల్ సురానా ఏఎన్ఐకి తెలిపారు.ప్రతిసంవత్సరం భారతదేశం దిగుమతి చేసుకునే పాలరాయిలో దాదాపు 70శాతం అంటే రూ. 2,500 నుండి 3,000కోట్లకు పైగా విలువైన 14 నుండి 18 లక్షల టన్నుల పాలరాయిని తుర్కియే నుండే సరఫరా అవుతుందని మనలో ఎంతమందికి తెలుసు? ఇటీవలి సంవత్సరాలలో తుర్కియే అజర్‌బైజాన్ రాజధాని బాకుకు భారత పర్యాటకుల తాకిడి బాగా పెరిగింది. తుర్కియే సాంస్కృతిక పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రకారం, 2014లో 119,503 మంది భారతీయ పర్యాటకులు ఆ దేశాన్ని సందర్శించగా, గత సంవత్సరం దాదాపు 62.2మిలియన్ల విదేశీ పర్యాటకులు సందర్శించారని అందులో 3,30,000 మంది భారతీయులు అని,ఇది గత సంవత్సరంతో పోలిస్తే 20.7 శాతం అధికమని తెలిపింది. తమ దేశ పర్యాటకరంగ ఆదాయం 2024లో ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి 61.1బిలియన్ డాలర్లకు చేరుకుందని, ఇది అంతకు ముందు సంవత్సరం కంటే 8.3శాతం అధికమని తుర్కియే పర్యాటక బోర్డుతెలిపింది. ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, గత సంవత్సరం తుర్కియే సందర్శించిన భారతీయ సగటు సందర్శకుల ఖర్చు 972 డాలర్లుగా నమోదైంది. ఈ లెక్కన భారత పర్యాటకులు తుర్కియేని బహిష్కరిస్తే, ఆదేశానికి దాదాపు 291.6మిలియన్ డాలర్ల ప్రత్యక్ష నష్టంతో పాటు భారతీయ వివాహాలు, కార్పొరేట్ కార్యక్రమాలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను రద్దు చేసుకుంటే పరోక్షంగా మరింత ఆర్థిక నష్టం వాటిల్లుతుంది. మరో పక్క, భారతదేశం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సైనిక చర్యను ఖండిస్తూ తుర్కియే అజర్‌బైజాన్ దేశాల విదేశాంగమంత్రిత్వ శాఖలు చేసిన ప్రకటనలను తప్పుబడుతూ, భారతదేశం నుండి తుర్కియే అజర్‌బైజాన్‌లకు ప్రయాణాన్ని బహిష్కరించాలని విస్తృతంగా ఆన్‌లైన్లో ప్రచారం చేపట్టగా అది ఆశించిన ప్రభావాన్ని చూపింది. దేశవ్యాప్తంగా వేలాది మంది తుర్కియే అజర్‌బైజాన్ దేశాలకు తమ ప్రయాణ ప్రణాళికలను రద్దుచేసుకోగా, టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ట్రావెల్ ఆపరేటర్లు ఈ దేశాలకు బుకింగ్‌లను నిలిపివేశారు. ●

# గుజరాత్ ఎంఎన్‌రేగాలో భారీ స్కాం

## రూ.250 కోట్లమేర నిధుల మళ్లింపు

## మంత్రి కుమారుడు సహా నిందితుల అరెస్టు



**అహ్మదాబాద్, మే 17:** రూ.71 కోట్ల ఎంఎన్‌రేగా కుంభకోణం గుజరాత్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను కుదిపేసింది, రాష్ట్ర పంచాయతీ మరియు వ్యవసాయ మంత్రి బచు ఖాబాద్ కుమారుడు బల్వంత్ ఖాబాద్ సహా నిందితులను అరెస్టు చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకంలో భారీ అవకతవకలకు సంబంధించిన ఈ కుంభకోణం దాహోద్ జిల్లాలోని ధన్‌పూర్ మరియు దేవ్‌గఢ్ బరియా తాలూకాలలో బయటపడింది. అరెస్టును ధృవీకరిస్తూ, దాహోద్ డిప్యూటీ ఎస్పీ జగదీష్ భండారి వివరాలు తెలిపారు. ధన్‌పూర్ మరియు దేవ్‌గఢ్ బరియాలో ఎంఎన్‌రేగా కుంభకోణానికి సంబంధించి బల్వంత్ ఖాబాద్ మరియు అప్పటి తాలూకా అభివృద్ధి అధికారి (టిడిఒ) దర్శన్ పటేల్‌లను అరెస్టు చేశామన్నారు. ఈకేసులో మంత్రి చిన్న కుమారుడు కిరణ్ ఖాబాద్ పరారీలో ఉన్నాడు. ఈ కుంభకోణం మధ్యలో కేవలం కాగితాలపై ఉన్న కల్పిత మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, రోడ్లు, బండ్లు మరియు ఇతర ప్రజా పనుల యొక్క బాగా వ్యవస్థీకృత నెట్‌వర్క్ ఉంది. ఎంఎన్‌రేగా కింద గిరిజన ఉపాధి కోసం ఉద్దేశించిన నిధులను నకిలీ సర్టిఫికెట్లు మరియు నకిలీ ఇన్‌వాయిస్‌ల ద్వారా మళ్లించారని, ఆ డబ్బును మంత్రి కుమారులతో సంబంధం ఉన్న ఏజెన్సీలకు మళ్లించారని ఆరోపణలు ఉన్నాయి. దేవ్‌గఢ్ బరియా మరియు ధన్‌పూర్ తాలూకాలలో ప్రాజెక్టు అమలులో పెద్ద అవకతవకలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఎ) డైరెక్టర్ బిఎంపటేల్ గుర్తించిఆడిట్‌కు ఆదేశించడంతో మోసం బయటపడింది, బల్వంత్ మరియు కిరణ్ ఖాబాద్ నడుపుతున్న రాజ్ కన్స్ట్రక్షన్ మరియు రాజ్ ట్రేడర్స్ అనే సంస్థలు ఈ మోసాలకు పాల్పడ్డాయి. వీరిద్దరూ ముందస్తు బెయిల్ కోరుతూ ముందస్తు ఆధారాలను పొందారు. 2021 మరియు 2025 మధ్య, కువా, రెధానా మరియు సిమామోయి వంటి గ్రామాలను పూర్తయిన ఎంఎన్‌రేగా ప్రాజెక్టుల లబ్ధిదారులుగా తప్పుగా గుర్తించారు. దేవ్‌గఢ్ బరియా నుండి 28 మంది మరియు ధన్‌పూర్ నుండి ఏడుగురు 35 మంది మెటీరియల్ సరఫరాదారులు స్థానిక అధికారుల సహాయంతో నకిలీబిల్లులు సృష్టించినట్లు అధికారులు కనుగొన్నారు. ఆడిట్‌లలో కనిపించని లాగ్‌లు, ఉనికిలో లేని పని ప్రదేశాలు మరియు విస్తృతమైన డాక్యుమెంట్ ఫోర్జరీ బయటపడింది. సుమారు రూ.160 కోట్ల మోసపూరిత క్లెయిమ్‌లు పరిశీలనలో ఉన్నాయి. మరింత లోతుగా ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటు చేయబడింది. ఇప్పటివరకు, దేవ్‌గఢ్ బరియాలో రూ.60.90 కోట్ల నకిలీ బిల్లులు మరియు ధన్‌పూర్‌లో రూ.10.10 కోట్ల నకిలీ బిల్లులను ట్రాక్ చేశారు. ప్రతిపక్ష నాయకుడు అమిత్ చావ్డా గతంలో ముఖ్యమంత్రికి రాసిన లేఖలో ఈ కుంభకోణం గురించి హెచ్చరించారు, ఈ మోసం దాదాపు రూ.250 కోట్లుగా అంచనా వేశారు. మంత్రి రాజీనామా చేయాలని మరియు రాష్ట్ర స్థాయిలో క్రిమినల్ దర్యాప్తును డిమాండ్ చేశారు. ఒత్తిడి పెరుగుతున్నప్పటికీ, మంత్రి బచు ఖాబాద్ మౌనంగా ఉన్నారు మరియు అధికార బిజెపి నుంచి ఎటువంటి అధికారిక స్పందన లేదు. ప్రతిపక్షాలు మరియు పౌర సమాజం నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. ఒక సాధారణ ఆడిట్‌గా ప్రారంభమైన ఆడిట్ గుజరాత్‌లో అతి పెద్ద సంక్షేమ కుంభకోణాలలో ఒకటిగా పేలిపోయింది, ఇది పాతుకుపోయిన అవినీతిని బహిర్గతం చేసింది మరియు ప్రభుత్వ జవాబుదారీతనంపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసింది.



# సత్తా చాటిన భారత్ వైమానిక రక్షణ వ్యవస్థలు

## 600లకుపైగా పాకిస్థాన్ డ్రోన్లు కూల్చివేత

**న్యూఢిల్లీ, మే 17:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సైనిక దాడుల్లో భారత వైమానిక రక్షణ వ్యవస్థలు సత్తా చాటాయి. 600కు పైగా పాకిస్థాన్ డ్రోన్లను ఇవి కూల్చివేశాయి. భారత రక్షణ స్థావరాలకు ఎటువంటి నష్టం జరగకుండా కాపాడాయి. మే 7న పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ధ్వంసం చేసింది. దీనికి ప్రతిస్పందనగా భారత్ సరిహద్దులోని నగరాలను పాకిస్థాన్ సైన్యం లక్ష్యంగా చేసుకున్నది. భారత సైనిక స్థావరాలపై దాడుల కోసం వందలాది డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించింది. కాగా, భారత వైమానిక రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా వాటిని అడ్డుకున్నాయి. 600కు పైగా పాకిస్థాన్ డ్రోన్లను కూల్చడంతోపాటు ధ్వంసం చేశాయి. పాక్ డ్రోన్లను అడ్డుకునేందుకు విస్తృతమైన వైమానిక రక్షణ గొడుగును భారత సైన్యం అమలు చేసింది. నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) నుంచి అంతర్జాతీయ సరిహద్దు (ఐబి) వరకు పలు కీలక ప్రాంతాల్లో వెయ్యికిపైగా ఎయిర్ డిఫెన్స్ గన్స్‌ను మోహరించింది. ఎల్-70 ఎయిర్ డిఫెన్స్ గన్, జు-23 ఎంఎం గన్, శిల్కా గన్ సిస్టమ్ వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే పెద్ద వైమానిక ముప్పును ఎదుర్కొనేందుకు 750కు పైగా స్వల్పశ్రేణి ఉపరితలం నుంచి గాలిలోకి ప్రయోగించే క్షిపణి (ఎస్ఎఎం) వ్యవస్థలను కూడా భారత సైన్యం మోహరించింది. మరోవైపు భారత భూభాగంలోకి ప్రవేశించిన ప్రతి వైమానిక లక్ష్యాన్ని పర్యవేక్షించడం, ట్రాక్ చేయడం, ఎయిర్ డిఫెన్స్‌ను యాక్టివేట్ చేయడం కోసం ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఆకాశ్ తిర్ వ్యవస్థ ఎంతో కీలకంగా వ్యవహరించింది. ఈ ఇంటిగ్రేటెడ్ ఏరియల్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (ఐఎసిసిఎఫ్) ను కొన్ని నెలల కిందటే ఆకాశ్ తిర్ ప్రాజెక్టు కింద వైమానిక దళంలోకి చేర్చినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి. నిర్దిష్టమైన పనితీరును ప్రదర్శించినట్లు వివరించారు.

# తుర్కియే యాపిల్స్ బ్యాన్ చేయండి

## వాషింగ్టన్ యాపిల్స్‌పై సుంకం రాయితీ వద్దు

## హిమాచల్ యాపిల్ సాగుదారుల డిమాండ్




**చండీఘర్, మే 17:** హిమాచల్‌ప్రదేశ్‌లోని యాపిల్ సాగుదారులు తుర్కియే యాపిళ్లను బ్యాన్‌చేయాలని డిమాండ్ చేసారు. దేశ ఆర్థిక వ్యవస్థలో యాపిల్ సాగుదారులు కీలకంగా ఉన్నారని, ఒక్క హిమాచల్‌నుంచే యాపిల్ ఆర్థికవ్యవస్థకు ఐదువేల కోట్లవరకూ అందిస్తున్నారని, అందువల్ల దేశీయ ఉత్పత్తులను ఆదరించే వీలుగా తుర్కియే యాపిళ్లను పూర్తిగా నిషేదించాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. అలాగే వాషింగ్టన్ యాపిల్స్‌పైనా దిగుమతి సుంకాలను తగ్గించాలని, ఎలాంటి మినహాయింపులు ఇవ్వకూడదని వారు కోరుతున్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాక్ సైనిక మద్దతుతోపాటు డ్రోన్లసాయం అందించడంపై ఇప్పటికే తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ బాయ్‌కాట్ తుర్కియే పిలుపునిచ్చిన వర్తక వాణిజ్యసంఘాలకు తోడు ఇపుడు హిమాచల్ యాపిల్ సాగుదారులు కూడా తోడయ్యారు. సంయుక్త కిసాన్‌మంచ్ కన్వీనర్ హరీష్ చౌహాన్ మాట్లాడుతూ తాము త్వరలోనే హిమాచల్ గవర్నర్ శివప్రతాప్ శుక్లానకలిసి చర్చలు జరపనున్నట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీ గవర్నర్‌ను కలుస్తామన్నారు. అలాగేప్రధాని నరేంద్ర మోడీకి కూడా ఒక వినతిపత్రం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్రం టర్కిష్ యాపిల్స్ దిగుమతులను వెంటనే నిలిపివేయాలని కోరతామన్నారు.

ఇరాన్‌నుంచి కూడా యాపిల్ పండ్లను దిగుమతిచేసుకోవద్దని, వాషింగ్టన్ యాపిల్స్‌పైనా దిగుమతిసుంకాలను తగ్గించవద్దని రైతులు డిమాండ్‌చేసారు. వివిధ దేశాలనుంచి దిగుమతి అవుతున్న యాపిల్స్‌పై కనీస దిగుమతిధరలు కిలోకు 100గా ఉన్నాయి. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం కిలోకు రూ.50 చొప్పున సుంకం ఛార్జిచేస్తామని ప్రకటించింది. జులై మధ్యస్తం నుంచి హిమాచల్‌లో యాపిల సీజన్‌ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది గత ఏడాదికంటే ఎక్కువ రావచ్చని 2.18 కోట్ల బాక్సులు పైబడి ఉంటుందని హరీష్ చౌహాన్ తెలిపారు. తుర్కియే, ఇరాన్‌లనుంచి దిగుమతి చేసుకుంటున్నందున దేశీయ యాపిల్ సాగు దార్లకు విపరీత నష్టం వాటిల్లుతోందని, తుర్కియే యాపిల్ కిలో 60 నుంచి 65కు అమ్ము తుంటే ఇరాన్ యాపిల్స్ కిలో 38 నుంచి 40 కే లభిస్తున్నాయని గుర్తుచేసారు. అదే హిమాచల్ యాపిల్ ఉత్పత్తి వ్యయం కిలోకు 40గా ఉందని, బెస్ట్‌క్వాలిటీ యాపిల్‌ను మార్కెట్‌లో రూ.50 నుంచి 60కి మించకుండా విక్రయిస్తున్నట్లు తెలిపారు.

1.29 మెట్రిక్ టన్నులు తుర్కియేనుంచి దిగుమతి అయ్యాయని గత ఏడాది మాత్రం 1.11 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గినట్లు చౌహాన్ వివరించారు. ఇరాన్‌నుంచి 1.07 లక్షల టన్నులు దిగుమతి అవుతున్నాయన్నారు. ఇప్పటికే తాము కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్‌ను కలిసి సమస్యలు వివరించినట్లు హరీష్ చౌహాన్ వెల్లడించారు.

# ముంబయి ఎయిర్‌పోర్టులో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదుల అరెస్టు!



**ముంబయి, మే 17:** ముంబయి విమానాశ్రయంలో ఐసిస్ స్లీపర్ సెల్ మెంబర్స్ అని భావిస్తున్న ఇద్దరిని ఎన్ఐఎ అరెస్టు చేసింది. ఇండోనేసియా జకార్తా నుంచి మళ్లీ భారత్‌లోకి ప్రవేశిస్తున్న అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్ వాలా, తల్హాఖాన్‌లను రెండో నంబరు టెర్మినల్ వద్ద ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారు. అనంతరం ఎన్ఐఎ వారిని అరెస్ట్ చేసింది. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్, సిరియా ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. ఐసిస్ సానుభూతి పరులైన వీరు 2023లో ఉగ్రవాదుల కోసం పుణేలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ ఐఇడి, ఇతర పేలుడు పదార్థాలు తయారు చేసినట్లు గుర్తించారు. అదే కేసులో 8 మంది ఐసిస్ సానుభూతిపరులను అరెస్టు చేయగా వీరిద్దరు మాత్రం ఎన్ఐఎ కళ్లుగప్పి ఇండోనేషియా పారిపోయారు. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఐఈడీలు తయారుచేసిన ప్రదేశంలోనే బాంబు తయారీ వర్క్‌షాపులు కూడా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. వారిపై ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. వారి సమాచారం ఇస్తే ఒక్కొక్కరికి మూడు లక్షలు ఇస్తామని ఎన్ఐఎప్రకటించింది. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేయడం, హింస, ఉగ్రవాదం ద్వారా దేశంలో ఇస్లామిక్ పాలనను స్థాపించాలన్న ఐసిస్ ఎజెండా కోసం వీరు పనిచేసినట్లు అధికారులు తెలిపారు. భారత్‌లో శాంతి, మత సామరస్యాన్ని దెబ్బతీయాలని కుట్ర పన్నారని వివరించారు అరెస్ట్ చేసిన అనుమానిత ఐసిస్ స్లీపర్ సెల్ సమయంలోనే మరోవైపు, దాదాపు రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తల సమయంలోనే ఎందుకు ముంబయి వచ్చారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో నిర్మూలించాలనే కేంద్ర ప్రభుత్వం లక్ష్య సాధన కోసం ఎన్ఐఎ తీవ్రంగా ప్రయత్నిస్తోందని వెల్లడించారు. కాగా, భారత్ ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడంలో ఈ అరెస్టులు కీలక ముందడుగు అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, పహల్గాం పాశవిక దాడి చేసిన ఉగ్రవాదుల కోసం ఎన్ఐఎ బృందాలు జమ్ముకశ్మీర్ అంతటా జల్లెడ పడుతున్నాయి. స్థానిక అధికారులతో కలిసి ఉత్తరకశ్మీర్‌లోని కుప్వారా, శ్రీనగర్, గందేర్‌బాల్, బారాముల్లా వంటి 10 ప్రదేశాల్లో సోదాలు చేపట్టారు.

# న్యాయమూర్తులు సామాజిక వాస్తవాలు విస్మరించకూడదు

## చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్



**న్యూఢిల్లీ, మే 17:** న్యాయమూర్తులు సామాజిక వాస్తవాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) సత్కార కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, సామాజిక వాస్తవాలను అర్థం చేసుకోవడంలో, వాటికి ప్రతిస్పందించడంలో న్యాయమూర్తుల పాత్రను నొక్కి చెప్పారు. ఇటీవలే 52వ చీఫ్‌జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టిన బీఆర్ గవాయ్‌ను బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) సత్కరించింది. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ మానవ అనుభవాల సంక్లిష్టతను విస్మరిస్తూ, నేటి న్యాయవ్యవస్థ చట్టపరమైన విషయాలను కఠినమైన నలుపుతెలుపు పదాలతో చూడకూడదని చెప్పారు. న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టడానికి మొదట్లో నేను చాలా సంకోచించాను. కానీ మా నాన్న ఓ విషయం చెప్పారు. న్యాయవాదిగా ఉండడం వల్ల బాగా డబ్బులు వస్తాయి. కానీ న్యాయమూర్తిగా పనిచేయడం వల్ల సామాజిక, ఆర్థిక న్యాయం పట్ల డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కున్న దార్శనికతను ముందుకు తీసుకెళ్లడానికి వీలు కలుగుతుందని మా తండ్రి నొక్కి చెప్పారు. అందుకే మా నాన్న సలహాకు కట్టుబడి ఉండాలని నిర్ణయించుకున్నానని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. జస్టిస్ బీఆర్ గవాయ్ హైకోర్టు న్యాయమూర్తిగా 22 సంవత్సరాలు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 6 సంవత్సరాలు పనిచేశారు. న్యాయవ్యవస్థలో ఉన్నవారు ఒంటరిగా ఉండాలని, ప్రజలతో సంబంధాలు పెట్టుకో కూడదు అనే భావాలను చీఫ్ జస్టిస్ గవాయ్ తోసిపుచ్చారు. న్యాయమూర్తులు అందరితో కలిసి ఉండాలని చెప్పారు. న్యాయ నియామకాల్లో మహిళలకు, అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం పెరగాలని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, వివిధ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు హాజరైన ఓ ముఖ్యమైన సమావేశాన్ని జస్టిస్ గవాయ్ గుర్తు చేసుకున్నారు. ఆ సమావేశంలో ఇప్పటి వరకు న్యాయవ్యవస్థలో ప్రాతినిధ్యం లేని, తక్కువ ప్రాతినిధ్యం ఉన్న వర్గాలకు చెందిన అభ్యర్థులకు సరైన అవకాశం కల్పించాలని జస్టిస్ చంద్రచూడ్ కోరారు. అత్యంత నైపుణ్యం ఉన్న మహిళా న్యాయవాదులను కచ్చితంగా గుర్తించి, ప్రోత్సహించాలని చీఫ్ జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ ప్రయత్నం కచ్చితంగా విజయవంతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థలోని ఖాళీల భర్తీ సమస్యను కూడా జస్టిస్ గవాయ్ ప్రస్తావించారు. సరిపడ న్యాయమూర్తులు లేకపోవడం వల్ల పెండింగ్ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. నియామకాలను వేగం వంతం చేయడంలో సహకార విధానాన్ని అవలంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# భారత్ సమాచారాన్ని పాక్‌కు అందించిన విద్యార్థి అరెస్టు!

**న్యూఢిల్లీ, మే 17:** పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై హర్యానాలో ఓ విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పటియాలలోని ఖల్సా కళాశాలలో దేవేంద్రసింగ్ ధిల్లాన్ పొలిటికల్ సైన్స్ చదువుతున్నాడు. మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్‌కు వెళ్లి అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్ద మొత్తంలో డబ్బు ముట్టచెప్పినట్లు తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడు. దేవేంద్రసింగ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ దర్యాప్తుకు పంపించాం. డబ్బు లావాదేవీలకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నాం. దీనిపై పూర్తి దర్యాప్తు కొనసాగుతోంది. ఇక ఇటీవల పాకిస్తాన్ ఐఎస్ఐకు గూఢచర్యం చేస్తున్న ఒక వ్యక్తిని సైతం పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో మెకానిక్‌గా పని చేస్తున్న రవీంద్రకుమార్ ఓ అమ్మాయి వలపు వలలో చిక్కి భారత సైన్యం ఆయుధాలకు సంబంధించి సున్నితమైన సమాచారాన్ని పాక్ అధికారులకు చేరవేశాడు. దీంతో పాటు గగన్‌యాన్ ప్రాజెక్టు వివరాలను అందించినట్లు విచారణలో తేలింది. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న ఐఎస్ఐ సభ్యులతోనూ అతడు నేరుగా టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడయింది.

# ఇటలీ పిఎం మెలోనికి మోకాలిపై కూర్చొని అల్బేనియా ప్రధాని స్వాగతం



**టిరానా, మే 17:** అల్బేనియా రాజధాని టిరానాలో ఐరోపా రాజకీయ కమ్యూనిటీ సదస్సు జరిగింది. ఈ సమావేశానికి యూరోపియన్ యూనియన్ దేశాల నేతలు హాజరయ్యారు. అయితే, ఈ సదస్సుకు విచ్చేసిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అల్బేనియా దేశ ప్రధాని ఎడి రమా స్వాగతం పలికిన తీరు ఆసక్తికరంగా మారింది. మోకాలిపై కూర్చొని ఎడి.. ఆమెను ఆహ్వానించారు. మెలోనీ కారు దిగి వేదిక వద్దకు వస్తుండగా అల్బేనియా ప్రధాన మంత్రి ఎడి మోకాలిపై కూర్చొని చేతులు జోడించి నమస్కారం చెబుతూ స్వాగతం పలికారు. వర్షంలోనూ ఆయన పలికిన ఈ ఆత్మీయ ఆహ్వానానికి మెలోనీ ఫిదా అయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కాగా మెలోనీ తన 'ఇటాలియన్ సిస్టర్' అని చెప్పే ఎడి రమా ఆమె ఎప్పుడు కనిపించినా సరే ఇలాగే పలకరిస్తారు. ఈ యేడాది జనవరిలో మెలోనీ పుట్టినరోజు నాడు ఓ సదస్సులో కలిసిన ఎడి.. ఆమెకు మోకాలిపై కూర్చొని స్కార్ఫ్‌ను కానుకగా ఇచ్చారు. ఇటాలిన్ భాషలో ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అప్పుడు కూడా వీరి విడియో నెట్టింట తెగ చక్కర్లు కొట్టింది.


# గడువు దాటితే అమెరికా నుంచి బహిష్కరణ

## కీలక అడ్వైజరీ జారీ చేసిన భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం

**న్యూఢిల్లీ, మే 17:** నిర్దేశిత గడువు దాటి అమెరికాలో ఉంటున్నవారిని ఉద్దేశించి భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఈ అంశంలో ఉల్లంఘనకు పాల్పడితే కలిగే తీవ్ర పరిణామాలను స్పష్టంగా వెల్లడించింది. బహిష్కరణ ముప్పు తప్పదని, అదేవిధంగా భవిష్యత్తులో అమెరికాకు ప్రయాణంపై శాశ్వత నిషేధం ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఎంబసీ పోస్టు పెట్టింది. పర్యాటక, విద్యార్థి, వర్క్ పర్మిట్స్ సహా వివిధ వీసాలపై అమెరికాలో నివసిస్తోన్న భారతీయులను ఉద్దేశించి ఈ హెచ్చరిక చేసింది. అమెరికా ప్రయాణంపై నిషేధం పడితే భవిష్యత్తులో అక్కడ చదువు, వృత్తి వ్యక్తిగత అవకాశాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. నిర్దేశిత గడువు ముగిసిన తర్వాత ఏవైనా అనుకోని పరిస్థితుల కారణంగా దేశాన్ని వీడటంలో ఇబ్బందులు ఏర్పడితే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోకుండా ఉండేందుకోసం యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. కాగా అమెరికాలో గడువుకు మించి ఉంటున్నవారు తక్షణమే దేశాన్ని విడిచి వెళ్లిపోవాలని అక్కడి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం గతంలో హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. అమెరికాలో 30 రోజులకు నిబంధనలకు మించి నివసిస్తున్న వారు ఖచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు. అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి అని గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నిబంధనలు పాటించకపోతే తక్షణమే దేశం నుంచి పంపిచేస్తామని పేర్కొంది. అంతే కాదు ఫైనల్ ఆర్డర్ అందుకొన్న వారు ఒక్కరోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్లు ఫైన్, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని, వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది.

# భారత్ క్షిపణుల దెబ్బ తగిలింది

## పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ అంగీకారం



**ఇస్లామాబాద్, మే 17:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో దాయాది పాకిస్థాన్ వణికిపోయింది. మన మిలిటరీ దాడులు ఆ దేశ వైమానిక దళాన్ని చావుదెబ్బ కొట్టాయి. శత్రువుల కీలక వైమానిక స్థావరాలను మన క్షిపణులు ధ్వంసం చేశాయి. అయితే, ఈ నష్టంపై ఇన్నాళ్లూ బుకాయిస్తూ వస్తోన్న పాక్ తాజాగా దాన్ని అంగీకరించింది. భారత క్షిపణుల దెబ్బ తమకు తగిలిందని స్వయంగా ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధ్రువీకరించారు. శుక్రవారం రాత్రి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ షెహబాజ్ ఈ విషయాన్ని వెల్లడించారు. మే 9-10 మధ్య రాత్రి సమయంలో రావల్పిండిలోని నూర్‌ఖాన్‌సహా ఇతర వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసినట్లు పాక్ ప్రధాని అంగీకరించారు. ఇందుకు సంబంధించిన విడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

**ఆ సమయంలో ఈత కొడుతున్నా: షెహబాజ్**

'ఆ రోజు తెల్లవారుజామున ప్రార్థనలు ముగించుకుని ఈత కొట్టేందుకు వెళ్లా. నా సెక్యూర్డ్ ఫోన్ మాత్రమే తీసుకెళ్లా. రెండుసార్లు మోగింది. ఆర్మీ ఛీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ లైన్‌లో ఉన్నారు. ఫోన్ ఎత్తగానే భారత్ దాడులు చేస్తున్న విషయాన్ని చెప్పారు. వాటిని ఎదుర్కొనేందుకు వైమానిక దళం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతోపాటు చైనా యుద్ధ విమానాలను కూడా వినియోగిస్తోందని మునీర్ తెలిపారు' అంటూ షెహబాద్ వివరించారు. అయితే, భారత్‌పై పాక్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు కూలిపోయిన విషయాన్ని మాత్రం ఆయన చెప్పకపోవడం గమనార్హం. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సైనిక స్థావరాలు, పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడి చేసింది. దీంతో న్యూఢిల్లీ ప్రతిదాడికి దిగింది. అత్యంత కచ్చితత్వంతో పాక్‌లోని దాదాపు డజను సైనిక స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. ఇందులో ఆ దేశానికి అత్యంత కీలకమైన పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ ఉన్న చక్లాలలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌తో పాటు సర్గోదా, భోలారీ వైమానిక స్థావరాలున్నాయి. దాడుల్లో ఇవి ధ్వంసమైన తీరు ఉపగ్రహ చిత్రాల్లో బయటికొచ్చింది. పాక్ వాయుసేనకు చెందిన దాదాపు ఐదోవంతు మౌలిక వసతులు, ఫైటర్‌జట్లు భారత్ దాడిలో ధ్వంసమైనట్లు సమాచారం.

# పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించేందుకు ఎంపిల బృందం



**న్యూఢిల్లీ, మే 17:** ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపిల పేర్లను శనివారం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఎంపిలు శశిథరూర్(కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్ (బిజెపి), బైజయంత్ పాండా (బిజెపి) సంజయ్ కుమార్ ఝా (జెడియు), కనిమొళి (డిఎంకె), సుప్రియా సూలే (ఎన్సీపి, ఎస్పీ), శ్రీకాంత్ శిండే (శివసేన) విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో అయిదు దేశాలకు వెళతాయి. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏ విధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. వీరు ముఖ్యంగా అయిదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించనున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు. పాక్ బెదిరింపులకు దీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరణ. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే ఖచ్చితంగా లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్తాన్ అనుసరిస్తున్న పాత్రను దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును వివరించడం. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్, పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది.

# బిన్‌లాడెన్ ఆపరేషన్ తరహాలోనే 'సిందూర్': ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్



**లక్నో, మే 17:** ఆపరేషన్ సిందూర్‌పై భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో ఉగ్రవాది బిన్ లాడెన్‌ను అమెరికా వేటాడి అంతమొందించిన ఘటనతో ఆపరేషన్ సిందూర్‌ను పోల్చారు. భారత్ మునుపెన్నడూ లేని విధంగా పాకిస్థాన్‌లోకి చొచ్చుకొని వెళ్లి మరీ ఉగ్రమూకలను ఏరిపారేసిందని చెప్పారు. 2 మే 2011న అమెరికా దళాలు ఇదే విధంగా వ్యవహరించాయని లాడెన్ పేరు ప్రస్తావించకుండా ధన్‌ఖడ్ మాట్లాడారు. ప్రపంచానికి తెలిసేలా భారత్ చేసి చూపించింది. శాంతియుత వాతావరణానికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉగ్రవాదుల్ని తుదముట్టించడం ద్వారా ఒక గ్లోబల్ బెంచ్ మార్క్‌ను సెట్ చేసిందని ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ధన్‌ఖడ్ అన్నారు.

భారత్ ఎంతో కచ్చితత్వంతో దాడులు చేసిందని, ఉగ్ర శిబిరాలకు మాత్రమే నష్టం వాటిల్లిందని చెప్పారు. అమెరికా చరిత్రలో అత్యంత విషాద ఘటనగా మిగిలిన ఘటన వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై 11 సెప్టెంబర్ 2001లో (9/11) అల్‌ఖైదా జరిపిన ఉగ్రదాడి. ఈ దాడిలో దాదాపు మూడువేల మంది ప్రాణాలు కోల్పోయారు.

# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

## - పట్టువస్త్రాలు సమర్పించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మే 17 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళ క్షేత్రంలో వెలసిన లక్ష్మినరసింహస్వామివార్ల బ్రహ్మ రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం వైశాఖ శుద్ధ బహుళ పంచమి శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరిగింది. ఈనెల 9వ తేది శుద్ధ ద్వాదశి శుక్రవారం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, బలిహరణ, మంగళహారతి కార్యక్రమాల కొనసాగాయి. ఉదయం రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మేళతాళలు మంగళవాయిద్యాల నడుమ రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రధానాలయంలో లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు పట్టువస్త్రాలతో ఘనంగా సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన నృసింహస్వామివారి ఉత్సవమూర్తులను మంత్రి పయ్యావుల కేశవ్ మోస్తూ మేళతాళాల నడుమ ప్రత్యేకంగా ముస్తాబుచేసిన రథంవద్దకు తీసుకురాగా రథంలో ప్రతిష్టించి బ్రాహ్మణులు మడుగుతేరు కార్యక్రమాన్ని శాస్త్రోత్తంగా నిర్వహించగా మంత్రి పయ్యావుల కేశవ్ రథాన్ని లాగారు. సాయంత్రం రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులు నమో నారసింహ అంటూ బ్రహ్మరథాన్ని (ధూళోత్సవం) నిర్వహించారు. ఉద్భవలక్ష్మి ఆలయంవద్ద నుండి ప్రధాన ఆలయమున్న కొండచుట్టూ రథాన్ని లాగి తిరిగి యథాస్థానానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమం అరగంటపాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, సీఈవో డి.పాండురంగారెడ్డి, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, అర్చకులు ద్వారకనాథాచార్యులు, బాలాజీచార్, గుండురావుస్వామి, వాసుస్వామి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత లాభం కోసం కాకుండా సమాజోద్ధరణకై విద్యను ఉపయోగించాలి

## ఆవిష్కరణ ఫలాలు అట్టడుగు స్థాయి వరకు చేరాలి

## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

## ఘనంగా జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవం

**అనంతపురం సిటీ, మే 17 ప్రభాతవార్త** విద్యార్థులు తమ విద్యను వ్యక్తిగత లాభం కోసం కాకుండా సమాజోద్ధరణకై ఉపయోగించాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సూచించారు.జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవం ఎన్టీఆర్ ఆడిటోరియంలో జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.హెచ్.సుదర్శనరావు అధ్యక్షతన నిర్వహించారు.జేఎన్టీయూ కులపతి హోదాలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ హాజరుకాగా,ఐఐటి కాన్పూర్ సివిల్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎంఆర్. మాధవ్ ముఖ్యఅతిథిగా.పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లారెన్స్ ల్యాబ్స్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.సత్యనారాయణ చావకు గౌరవ డాక్టరేట్ ను రాష్ట్ర గవర్నర్ ప్రధానం చేశారు..అదే విధంగా 26 మంది విద్యార్థులకు 41 బంగారు పథకాలను గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అందజేశారు అన్ని విభాగాలలో ప్రతిభ చూపి పూజిత్ కుమార్ రెడ్డి అత్యధికంగా ఆరు బంగారు పథకాలు,సుప్రజా నాలుగు బంగారు పతకాలను అందుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు యువతను సిద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా సంస్కరణలకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. జాతీయ విద్యా విధానం (వినిశ) 2020 అమలు ద్వారా కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో నాలుగు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు, ప్రవేశ నిష్క్రమణ ఎంపికలు, బహుళక్రమశిక్షణా కోర్సులు మరియు ఎంపికఆధారిత క్రెడిట్ వ్యవస్థలను ప్రవేశపెట్టిందన్నారు..రొటీన్ లెర్నింగ్ నుండి నైపుణ్య అభివృద్ధి, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత ఆవిష్కరణలపై దృష్టి మళ్లిందన్నారు.అనంతపురం జేఎన్టీయూ ఇప్పటికే ఎన్ఈపి 2020 సిఫార్సులను అమలు చేసి దాని ప్రయోజనాలను పొందుతోండటం హర్షించదగ్గ విషయమన్నారు.మీ అభ్యాసం సమాజ భాగస్వామ్యంగా మారనివ్వాలని గ్రామీణ భారతదేశం కోసం స్వచ్ఛందంగా ముందుకు సాగి ఆవిష్కరణలు చేయాలని స్థిరమైన పరిష్కారాలను నిర్మించాలని సూచించారు.ఈ గ్రామాల భూమిలో, మీ ప్రభావం కార్పొరేట్ బోర్డు గదులను దాటి అట్టడుగు స్థాయి వరకు చేరుకోవాలని ఆకాంక్షించారు."చీమను చూసి క్రమశిక్షణను నేర్చుకో, భూమిని చూసి ఓర్పును నేర్చుకో, చెట్టును చూసి ఎదుగుదల నేర్చుకో, ఉపాధ్యాయుని చూసి సుగుణాలను నేర్చుకో" అని భారత మాజీ రాష్ట్రపతి భరతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ ఒక సందర్భంలో మాట్లాడారని విద్యార్థులకు గుర్తు చేశారు.ప్రపంచం మీ ఆలోచనలు, మీ నాయకత్వం, మీ కరుణ కోసం ఎదురు చూస్తోందని ధైర్యంగా వినయంతో ముందుకు సాగండని సూచించారు.అదే విధంగా జేఎన్టీయూ అనంతపురం వారసత్వాన్ని గర్వంగా ముందుకు తీసుకెళ్లండని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ స్నాతకోత్సవంలో డిగ్రీపట్టాలు అందుకున్న విద్యార్థులు అందరిని గవర్నర్ అభినంద నందించారు. ముఖ్యఅతిథిగా హాజరయిన ఐఐటి కాన్పూర్ సివిల్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొ.ఎంఆర్. మాధవ్ మాట్లాడుతూ ఈ కాన్వకేషన్ మీ ప్రయాణానికి ముగింపు కాదని,కొత్త ప్రారంభమని దేశం యొక్క భవిష్యత్తును రూపొందించే అభ్యాసకులు, నాయకులు, సృష్టికర్తలని సూచించారు.

# విజయవాడ జిల్లా జైలు సూపరింటెండెంట్ హంసా పాల్ బదిలీ

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని జిల్లా జైలు సూపరింటెండెంట్ హంసా పాల్ బదిలీ అయ్యారు. ఆయన్ని రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి బదిలీ చేసారు.దాంతో పాటు నెల్లూరులోని శిక్షణ కేంద్రానికి అటాచ్ చేశారు. జైళ్లశాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్లుగా ఉన్న మహ్మద్ ఇర్ఫాన్, కాంతారాజ్, వెంకటరెడ్డిలను అదనపు సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పించారు. మహ్మద్ ఇర్ఫాన్‌ను విజయవాడ కారాగారానికి, కాంతారాజ్‌ను గుంటూరు, వెంకటరెడ్డిని చిత్తూరు జైలుకు బదిలీ చేస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులిచ్చారు. ప్రస్తుతం విజయవాడ జైలు సూపరింటెండెంట్‌గా ఉన్న హంసా పాల్ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విధేయుడిగా ముద్రపడ్డారు. గతంలో అక్రమాస్తుల కేసులో జగన్ బృందం చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్నప్పుడు పాల్ అక్కడ జైలర్‌గా ఉన్నారు. జగన్ పాలనలో జరిగిన అక్రమాలకు సంబంధించిన కేసుల్లో నిందితులు విజయవాడ జైలులోనే రిమాండ్‌లో ఉన్నారు. దీంతో ఇక్కడి పర్యవేక్షకుడిని బదిలీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పచ్చని చెట్లను పెంచుదాం, ఎండ వేడిమిని అధిగమిద్దాం..

## ఎన్టీఆర్‌జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పచ్చదనానికి ప్రాధాన్యతానిచ్చి చెట్లను పెంచడం ద్వారా ఎండ వేడిమిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 'బీట్ ద హీట్' నినాదంతో సత్యనారాయణపూరం సర్కిల్ 2 కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమానికి భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై స్వచ్ఛత కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అనంతరం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాల విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి వాటిని విజయవంతం చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. ఎండ వేడిని అధికమించేందుకు చెట్లను నాటి సంరక్షించడమే ఏకైక మార్గం అన్నారు. సాధారణంగా పట్టణాలలో ఎక్కువ శాతం భూమి కాంక్రీట్ తో కప్పబడి ఉంటున్న కారణంగా మొక్కలు పెరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల పట్టణ ప్రాంతంలోని ప్రజలు అధిక వేడిమి బారిన పడతారన్నారు. దీనిని అధికమించేందుకు ప్రభుత్వ స్థలాలతో పాటు ప్రైవేట్ స్థలాలో కూడా మొక్కలను నాటి సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.




బీట్ ద హీట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్టీఆర్‌జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి

# సేంద్రియ ఎరువుల గుంతలపై అవగాహన కల్పించండి : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశుద్ధం సమస్యకు చెక్ పెట్టేందుకు సేంద్రియ ఎరువుల గుంతల(కంపోస్ట్ పిట్)పై పెద్దఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్టీఆర్ జిల్లాకలెక్టర్ లక్ష్మీశ అన్నారు.మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో తొలివిడత లక్ష్యమైన 17 వేల గుంతలకు అంచనాలు రూపొందించాలన్నారు. వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. శనివారం జిల్లాలోని జి.కొండూరులో సేంద్రియ ఎరువుల గుంతల తవ్వకం కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో సేంద్రియ ఎరువుల గుంతలను ప్రజలు ఎలాంటి ఖర్చు లేకుండా ఏర్పాటు చేసుకోవచ్చున్నారుఏ. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండు రకాల గుంతలు అందుబాటులో ఉన్నాయన్నారు.. టైప్2లో మీటరు వ్యాసంతో 3 అడుగుల లోతుగల గుంతలను రెండింటిని వాటికి తవ్వినమట్టిని ఒక అడుగు వదిలి చుట్టూ గుట్టగా వేయాలన్నారు,. దీనికి రెండు పనిదినాలు కల్పిస్తారు. ఇంటివద్ద వంట గది వ్యర్థాలతో ఇతర ఇంటి వ్యర్థాలతో వీటిని నింపి ఒక గుంత నిండిన తరువాత రెండో గుంత ఉపయోగించడం జరుగుతుంది. టైప్ 1 కంపోస్టు పిట్ పశువులు కలిగిన ఇళ్లు లేదా పశువుల షెడ్ల వద్ద ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. 1.5 మీ. పొడవు, 1.5 మీటర్ల వెడల్పు, 3 అడుగుల ఒకటి లేదా రెండు గుంతలను పశువులు కలిగిన ఇళ్ల వద్ద/పశువుల షెడ్ల వద్ద ఏర్పాటు చేసుకుంటారు వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చేందుకు నిర్మాణం చేయడం జరుగుతుందని, ఒక గుంత నిర్మాణానికి మూడు పనిదినాలు చొప్పున రెండింటికీ ఆరు పనిదినాలు కల్పిస్తారు. ఈ గుంతల ద్వారా పశు వ్యర్థాలను, పశువుల పేడ వంటివాటిని ఇందులో వేసి కంపోస్టుగా మార్చవచ్చు. దీనివల్ల పారిశుద్ధం మెరుగుపడటంతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటుందన్నారు. కంపోస్టు పిట్‌లతో సరైన విధానంలో వివిధ వ్యర్థాలు పూర్తిస్థాయి సేంద్రియ ఎరువుగా మారుతుందని, వీటిని మనం రసాయన ఎరువుల జోలికి పోకుండా ఆరోగ్యకరంగా ఎరువును పొలాలకు ఉపయోగించుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశవివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు.మిగిలిన వారికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్యకుమారి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రక్తపోటు శిభిరాన్ని కలెక్టర్ లక్ష్మీశపారంభించి రక్తపోటు పరీక్షలను చేయించుకున్నారు.

# లిక్కర్ స్కామ్ పూర్తిగా రాజకీయ ప్రేరేపితం

## జగన్ అరెస్టే లక్ష్యంగా దీన్ని సృష్టించారు : మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కామ్ పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, జగన్ అరెస్టే లక్ష్యంగా దీన్ని సృష్టించారని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) తెలిపారు. వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పేర్ని మీడియాతో మాట్లాడారు. ఒక్క ఆధారం కూడా లేకుండా సాక్షుల స్టేట్‌మెంట్లతో కేసు నడిపిస్తున్నారని, స్కిల్ స్కామ్ కేసులో జైలుకు పంపారన్న కక్షతోనే చంద్రబాబు కుట్రను నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఎపి లిక్కర్ స్కామ్ రాజకీయ ప్రేరేపితమని అత్యున్నత న్యాయస్థానం బెయిల్ రిజక్టు ఆర్డర్‌లోనే స్పష్టంగా పేర్కొనడం కూటమి కక్షసాధింపులకు నిదర్శనమని తెలిపారు. కృష్ణమోహన్‌రెడ్డి, ధనంజయరెడ్డి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన ఆర్డర్‌లో ప్రస్తావించిన అంశాలను చూస్తే ఈ విషయం తేటతెల్లమవుతోందన్నారు. ఇది పూర్తిగా తప్పుడు కేసని అన్నారు. ధనంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి ఇద్దరూ ఎవరికీ లబ్ధి కలిగించాలని సిఫార్సు చేయలేదని అన్నారు. ఈ కేసులో ఆధారాలు లేవని విచారణ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ తప్పుకున్నారని, ఆనంతరం అనుకూల అధికారిని తీసుకొచ్చారని పేర్కొన్నారు. భారతీ సిమెంట్స్‌ను అమ్మేశారని, అయినా దానితో సంబంధం ఉందని జగన్‌పై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రిటైర్డ్ ప్రభుత్వాధికారులు కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డిల బెయిల్ పిటీషన్లను తిరస్కరిస్తూ సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఆర్డర్‌లో ప్రస్తావించిన అంశాలను చూస్తే ఈ విషయం తెట్టతెల్లమవుతోందని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్ళిన చంద్రబాబు దానికి ప్రతిగా కక్షతోనే ఈ తప్పుడు కేసును సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి తప్పుడు కేసులతో వైయస్ జగన్‌ను భయపెట్టాలని అనుకోవడం వారి అవివేకమని అన్నారు. తాజాగా కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డిల బెయిల్‌ను సుప్రీంకోర్ట్ తిరస్కరించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ఆర్డర్‌లో ఈ కేసు రాజకీయ ప్రేరేపితంగా కనిపిస్తున్నప్పటికీ ఏపీ ప్రభుత్వ వాదనలు కేసు దర్యాప్తు కీలక దశలో ఉన్నదని పదేపదే చెబుతున్నారు కాబట్టి, న్యాయస్థానాలు పోలీస్ విచారణలో తలదూర్చకూడదనే కారణంతో బెయిల్ ఇవ్వడం లేదని చెప్పారు. అంటే సుదూరంలోని సుప్రీంకోర్ట్ న్యాయస్థానానికి కూడా ఇది రాజకీయ ప్రేరేపిత, కక్షసాధింపు కేసు అని అర్థమయ్యింది. కానీ ఇక్కడ ఉన్న మీడియాకు మాత్రం పొరపాటున ఇది కక్షసాధింపు అని కనిపించదు. ఎందుకంటే రాష్ట్రంలో సర్వం చంద్రబాబు మయం అయిపోయింది. సాధారణంగా ఎక్కడైనా ఒక పిటీషన్ వస్తే దానిపై ఏ విచారణా సంస్థ అయినా ఒక్కో ఆధారాన్ని సేకరిస్తూ, దానిని బట్టి ఎవరి పాత్ర దానిలో ఉందో నిర్ధారించుకుంటూ ముందుకు సాగుతారు. కానీ లిక్కర్ కేసులో వైయస్ జగన్ లక్ష్యంగా కేసును మొదలుపెట్టారు. ఎక్కడా ఒక్క సాక్ష్యం, ఒక్క ఆధారం లేకుండానే ఎవరినో పట్టుకోవడం, వారిని బెదిరించడం వారి వాగ్మూలంతో మరొకరిపై కేసు

# రైలు ప్రయాణికుల మొబైల్స్ చోరీలపై ఆర్‌పిఎఫ్ డేగ కన్ను!

## ఆపరేషన్ అమానత్ కింద మొబైల్ రికవరీలు

**గుంతకల్లు రైల్వే,మే 17,ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల రక్షణ,భద్రతలపై రైల్వే రక్షకాదళం(ఆర్‌పిఎఫ్) డేగా కళ్లతో ప్రత్యేక దృష్టి సారించింది. దక్షిణ మధ్య రైల్వేలోని రైల్వే రక్షణ దళం ప్రయాణికులకు గణనీయమైన సేవలను అందించే దిశలో భాగంగా ఆపరేషన్ అమానత్ కింద ప్రయాణికులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శోధించి గుర్తించడం ద్వారా తిరిగి పొందడానికి డిజిటల్ సాధనాలను సమర్థవంతంగా తన ప్రయత్నాలను విస్తృతంగా విస్తరించింది. ఏప్రిల్ 3న సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సిఇఐఆర్) పోర్టల్‌కు యాక్సెస్ ఇచ్చిన తర్వాత, ఆర్పీఎఫ్ సైబర్ సెల్ వెంటనే రంగంలోకి దిగింది. తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని స్పష్టమైన ఫలితాలుగా మార్చింది. రైలు మదద్ ద్వారా సంఘటనను నివేదించి నమోదు చేసినప్పుడు మాత్రమే కోల్పోయిన సొత్తును రికవరీ చేయడానికి ఆర్‌పిఎఫ్ అధికారం ఉంది. ఈకేసులో ఫిర్యాదుదారు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ అభివృద్ధి చేసిన సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ ఆధారిత ట్రాకింగ్, పోయిన లేదా దొంగలించబడిన పరికరాలను బ్లాక్ చేయడానికి వీలవుతుంది. అయితే ఆర్‌పిఎఫ్ ప్రత్యేక సైబర్ సెల్ జోన్ వ్యాప్తంగా రికవరీ ఆపరేషన్లను నడపిస్తున్నది. విజయవాడ డివిజన్ నుంచి ఏప్రిల్ 13న మొదటి ఫిర్యాదు నమోదైంది. అప్పటి నుంచి ఆర్‌పిఎఫ్ సైబర్ సెల్ దక్షిణ మధ్య రైల్వేలో మొత్తం 123 ఫిర్యాదులను పరిష్కరించింది.

# తిరుమలలో గొల్లశరభయయాదవ్ విగ్రహం ఏర్పాటుచేయాలి

## - సిఎస్‌కు యాదవ సంక్షేమ చైర్మన్ వినతి



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయం తలుపులు తెరిచే సన్నిధిగొల్ల తొలివ్యక్తి శరభైయాదవ్ విగ్రహాన్ని తిరుమలలో ఏర్పాటుచేయాలని రాష్ట్ర యాదవసంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ జి.నరసింహయాదవ్ కోరారు. నేటికీ ఆ దేవదేవుని ప్రథమదర్శనం సన్నిధిగొల్లలకేనని ,అంతటి ప్రాధాన్యత ఉన్న కులంలో శరభైయాదవ్ తొలిసారిగా స్వామివారు తిరుమలకు వేంచేసిన రోజుల్లో పుట్టలో దాగివున్న సమయంలో తొలుత గుర్తించి గోమాత పాలుఇచ్చేలా ఈయన చేసినసేవలు నిదర్శనమన్నారు. దేశంలో అతిపెద్దకులమైన యాదవకులానికి న్యాయం చేయాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. ప్రథమంగా వేంకటేశ్వరస్వామి దర్శనభాగ్యం కలిగి వున్న యాదవ వంశంలో శరభైయాదవ్ సన్నిధి గొల్లఅని, ఈ మేరకు యాదవసంఘం తొలి సమావేశంలో దీన్ని ప్రతిపాదించి ప్రభుత్వానికి పంపారు. తిరుమలలో తరిగొండ వెంగమాంబ, అనంతాళ్వారు, తిరుమలనంబి,బావాజీ మహంతు స్వామిభక్తులకు మఠాలు, ఉద్యానవనాలు ఉన్నాయని, సన్నిధిగొల్లలకు ఎలాంటి జ్ఞాపకాలు లేవన్నారు. దీన్నిబట్టి తిరుమలలో నిజమైన భక్తుడు శరభైయాదవ్ విగ్రహం ఏర్పాటుకు చూడాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలసి తమ విజ్ఞప్తి చేస్తామని నరసింహయాదవ్ తెలిపారు. ఈ విషయంపై యాదవసంఘం నాయకులు ఈతమాకుల హేమంత్‌కుమార్‌యాదవ్, చింతాభరణియాదవ్, మునస్వామి యాదవ్ పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రపై ప్రజలను చైతన్యవంతులను చేద్దాం : డిఎఫ్ఎస్ఒ ఎ.రవీంద్రరావు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** పరిసరాలను పరిశుభ్రపరచడంతో పాటు ప్రజలను చైతన్యవంతులను చేయడం ద్వారా స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాలను చేరుకోగలుగుతామని జిల్లా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి ఎ.రవీంద్రరావు అన్నారు. స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో గల జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా కార్యక్రమంలో డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి ఎ.రవీంద్రరావు, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ జె.సుమన్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల డీసీవో ఎ.మురళీకృష్ణలు, ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నారు. బీట్ ది హీట్ ఇతివృత్తంతో ఈ నెల స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జరుపుతున్న నేపథ్యంలో రవీంద్రరావు.. సహచర అధికారులతో కలిసి కార్యాలయ సందర్శకులకు చల్లని తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా పచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమిచ్చి, ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి మూడో శనివారం ప్రభుత్వ కార్యాలయాలు, ఆవరణల్లో ప్రత్యేకంగా స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి అధికారి, సిబ్బంది ఇందులో పాల్గొనడం బాధ్యతగా గుర్తెరగాలని అప్పుడే ప్రజలు చైతన్యవంతులై స్వచ్ఛందంగా స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కాగలుగుతారన్నారు. కార్యాలయానికి వచ్చే సందర్శకులకు పచ్చదనం, పరిశుభ్రత గురించి చాటిచెప్పే విధంగా నినాదాలతో కూడిన స్టిక్కర్లను ప్రదర్శించాలన్నారు.



జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా కార్యక్రమంలో డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు

# అసలైన లిక్కర్ స్కాం కూటమి ప్రభుత్వంలోనే ఉంది

## - వైఎస్సార్సీనేత అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, మే 17 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న కక్షసాధింపు రాజకీయాలకు భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజకీయ నాయకులపైనే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్‌లపై కూడా అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. కొందరు అధికారులకు పోస్టింగ్స్ కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల వాళ్లు కూడా విస్తుపోయే పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో స్కిల్ స్కాంలో చంద్రబాబును సాక్షాధారాలతో అరెస్ట్ చేశారని, ఈ ప్రభుత్వంలో ఏదో ఒక విధంగా జగన్‌పై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారన్నారు. సర్వీస్‌లో ఉన్న వారినే కాకుండా రిటైర్డ్ అయిన అధికారులను కూడా అరెస్ట్ చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ కార్యదర్శిగా పని చేసిన ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, ఓఎస్డీగా పని చేసిన కృష్ణమోహన్‌రెడ్డిని అరెస్ట్ చేయడం కక్షసాధింపు చర్యల్లో భాగమేనన్నారు. లిక్కర్ వ్యవహారంలో ఆధారాలు లేకపోయినా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. 2014 నుంచి 2019 వరకు ఏ డిస్టలరీ ద్వారా మద్యం సరఫరా జరిగిందో అవే డిస్టలరీల నుంచే వైఎస్ జగన్ హయాంలోనూ జరిగాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కూడా అవే డిస్టిలరీలు మద్యం సరఫరా చేస్తున్నాయని తెలిపారు. వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ ఎలాంటి ఆధారాలు లేకపోయినా..తప్పుడు కేసులు పెడుతూ, అందులో అందరి పేర్లు చేరుస్తూ, తప్పుడు సాక్షాలు సృష్టిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చర్యల కారణంగా భవిష్యత్‌లో రాష్ట్రంలో ఏ అధికారీ పనిచేయలేని పరిస్థితిని తీసుకొస్తున్నారన్నారు.

# 23లోగా ఆడిట్ రిపోర్ట్స్, నోడ్యూస్ సర్టిఫికెట్లు సమర్పించండి

## - రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు ఎన్నికల అధికారుల ఆదేశం

**గుంతకల్లు రైల్వే,మే 17,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలకమండలిలు తమ తమ ఇన్‌స్టిట్యూట్‌లకు సంబంధించిన ఆడిట్ రిపోర్ట్స్,విద్యుత్,వాటర్ బకాయిలకు సంబంధించిన నోడ్యూస్ సర్టిఫికేట్లను ఈ నెల 23లోగా రైల్వే యాజమాన్యానికి సమర్పించాలని సంబంధిత ఉత్తర్వులు జారీ చేశారు. కాలవ్యవధి పూర్తి అయిపోయిన రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు డివిజన్ అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. రాయలసీమ,గుంతకల్లు రైల్వేడివిజన్ పరిధిలో పాకాల,గుత్తి,రేణిగుంట, నందలూరు, కడప,గుంతకల్లు,డోన్,రాయచూరులలో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల నిర్ణీత కాలవ్యవధి పూర్తై మూడు నెలలు అవుతోంది. కాగా 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన తనిఖీ నివేదికలను (ఆడిట్ రిపోర్ట్స్), విద్యుత్, వాటర్ బకాయిలను సంబంధించిన నోడ్యూస్ పత్రాలను(సర్టిఫికేట్) ఈ నెల 23లోగా సమర్పించాలని, ఎన్నికలు అయి కొత్త కమిటీలు ఏర్పడే వరకు ఎలాంటి ఆర్థిక లావాదేవీలకు పాల్పడరాదని ఎన్నికల అధికారులు తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రైల్వే యాజమాన్యం జూన్/జూలై మాసాల్లో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల పాలకమండలిలకు ఎన్నికలు నిర్వహించేందుకు రైల్వే ఎన్నికల అధికార వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి.

# రాకెట్ ప్రయోగాల రాచబాట.. దేశానికి రక్షణకోట



**శ్రీహరికోట (తడ), మే 17 ప్రభాతవార్త** శ్రీహరికోట అనే ఒక దీవి గత ఆరు దశాబ్దాలుగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు గుండెకాయలా మారింది. రాకెట్ ప్రయోగాల రాచబాటగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న శ్రీహరికోట ప్రస్తుతం దేశ రక్షణకు రక్షణ కోటగా ఎదిగింది. ఆదివారం ఉదయం జరుపుతున్న పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ద్వారా రక్షణ రంగానికి సేవలు అందించేందుకు ఇఓఎస్09 అనే ఉపయోగాత్మక ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇటీవల దేశ సరిహద్దుల్లో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధ వాతావరణం నేపథ్యంలో మన రక్షణ రంగానికి సహాయపడే ఉపగ్రహాన్ని ఇక్కడి నుంచి ప్రయోగిస్తున్నారు. ఇప్పటికే వంద రాకెట్లు ప్రయోగించి చరిత్ర సృష్టించిన ఇస్రో ఆదివారం నాటి ఉపగ్రహంతో మరో చరిత్రకు శ్రీకారంచుట్టనుంది. శ్రీహరికోట పేరు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మార్మోగుతోంది. బుల్లి రాకెట్లతో మొదలై అతిపెద్ద జిఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్ల దాకా ఎదిగిన మన షార్ నేడు అంతరిక్షం నుంచి దేశానికి వివిధ సేవలు అందించే ఉపగ్రహాలతో పాటు ఉగ్రవాదుల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టే శక్తివంతమైన ఉపగ్రహం ప్రయోగానికి సిద్ధమైంది. ఇఓఎస్09 అనే ఉపగ్రహం రీశాట్ సిరీస్‌లో ఒకటి. సింథటిక్ అపర్చర్ రాడార్ ఇందులో కీలకమైన పరికరం. అత్యంత శక్తివంతమైన అధునాతన కెమెరాలను ఈ ఉపగ్రహంలో ఉంచి ప్రయోగిస్తున్నారు. 2.4 కిలోవాట్ల పవర్ కలిగిన ఈసుమారు 1700 కిలోల ఉపగ్రహం ఐదేళ్ల పాటు అంతరిక్షం నుంచి దేశానికి రక్షణ రంగ సేవలు అందించనుంది. శ్రీహరికోటలో ఇప్పటికే మొదటి, రెండవ ప్రయోగ వేదికలు ఉన్నాయి.



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# కోనసీమ తిరుమల వాడపల్లి కి పోటెత్తిన భక్తజనం



**ఆత్రేయపురం, మే 17, ( ప్రభాతవార్త ) :** ఏడు వారల వెంకన్న గా భక్తుల కోర్కెలు తీర్చే దైవంగా శోభిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. వేలాది మంది భక్తులు గోవింద నామ స్మరణ తో మాడ వీదులన్నీ భక్త జనంతో కిక్కిరిసి పోయాయి. మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. దీంతో శనివారం ఒక్కరోజు స్వామి వారికి రూ, 52లక్షలు ఆదాయం సమాకూరింది.ఒకపక్క ఎండ తీవ్రత ఉన్నఆ దేవదేవుని కనులారా వీక్షించి, తరించాలన్న ఆత్రుతతో భక్తులు బారులు తీరి వెంకన్న స్వామిని దర్శించుకున్నారు.తెల్లవారుజామునుండి ఆలయ పరిసరాలు కిక్కిరి సాయి. వేకువజామున 3 గంటలకు సుప్రభాత సేవ, తొలి హారతి తో ప్రారంభమైన స్వామివారి సేవలు రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, బెంగళూరు వంటి ప్రాంతాల్నుంచి దాదాపు 60 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు దేవస్థానం డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్య చక్రదరరావు తెలిపారు. ముప్పై వేలమంది అన్న ప్రసాదం స్వీకరించారు.ఎండ తాపానికి తగ్గట్టు భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్ళు, ఏర్పాటు చేయడంతో పాటు, మజ్జిగ, త్రాగు నీరు, చంటి పిల్లలకు పాలు, బిస్కెట్స్, ఉచిత పులిహెూర పంపిణీ చేసారు. వివిధ జిల్లాల నుండి ఆర్టిసి అధికారులు ప్రత్యేక బస్సులను నడిపారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సూపరింటెండెంట్ లు పులపర్తి రాంబాబు, సిబ్బంది ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేసారు.

# నిడదవోలు లో రూ.105.80 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు - మంత్రి దుర్గేష్

**నిడదవోలు, మే 17, ( ప్రభాతవార్త ) :**
రాష్ట్రంలో నిడదవోలు పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేసి అందమైన నిడదవోలుకు బాటలు వేస్తానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొ న్నారు. శనివారం నిడదవోలు మున్సిపాలిటీ అధికారులతో సమావేశం నిర్వహించి పట్టణ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. త్వరలోనే నిడదవోలు పట్టణాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన పనులు చేపడతామని మంత్రి దుర్గేష్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 11 నెలల కాలంలో నిడదవోలు పట్టణంలో రూ. 105.80 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని వివరాలు వెల్లడించారు. మున్సిపాలిటీ సాధారణ నిధుల నుండి రూ. 15.75 కోట్ల అంచనా వ్యయంతో 240 అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా ఖర్చు చేస్తున్నామన్నారు. రూ. 8.12 కోట్లతో ఇప్పటికే 187 పనులు పూర్తి అయ్యాయని స్పష్టం చేశారు. మిగిలిన నిధులతో మిగిలిన అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు.ఇది పేరుకే ఐ లవ్ నిడదవోలు కాదు అందమైన నిడదవోలుకు బాటలు వేస్తామన్నారు. అభివృద్ధిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలు సమాన నిష్పత్తిలో ముందుకు తీసుకెళ్లాలన్నదే తమ ధ్యేయమన్నారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, చట్టవ్యతిరేక కార్యకపాలకు అడ్డుకట్ట వేసేందుకు నిడదవోలు పట్టణ వ్యాప్తంగా దాదాపు 250 సీసీ కెమెరాలు అవసరమవుతాయని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమోరాలు అందుబాటులోని వస్తున్నట్లు తెలిపారు.డంపింగ్ యార్డు కొరత, ఘన వ్యర్థాల నిర్వహణ సమస్య వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని భావించి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లకుండా నిడదవోలు పట్టణాన్ని పరిశుభ్రంగా, వ్యర్థ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టనున్నామని మంత్రి దుర్గేష్



అన్నారు. పట్టణంలో ఆర్ఓబీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి దుర్గేష్ అన్నారు. త్వరితగతిన ఆర్ఓబీ పూర్తికి చర్యలు తీసుకుంటామన్నారు. నిడదవోలు పట్టణంలో రెండో దశలోని టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చారు. రూ 4.53 కోట్లతో మాల్గుడి చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. గ్రీనింగ్ కార్పొరేషన్ సహకారంతో చెరువులో పూడిక తీయించి సుందరీకరణ చర్యలు చేపడతామన్నారు. మెప్మా వెండర్స్ కు సంబంధించిన మార్కెటింగ్ కోసం రూ. 40 లక్షలు మంజూరు అయ్యాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. రూ. 1.50 కోట్ల నిధులకు మళ్లీ ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. ప్రస్తుతం సౌకర్యాల కొరతతో సమస్యగా మారిన మార్కెట్ షెడ్లను దాదాపు రూ. 2 కోట్లతో ఆధునికీకరిస్తామన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రాజమండ్రి పరిసర ప్రాంతాలతో పాటు ప్రత్యేకంగా రూ. 3 కోట్లతో నిడదవోలును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. క్రీడలకు ప్రాధాన్యమిస్తూ, క్రీడాకారులకు అండగా ఉంటామని మంత్రి దుర్గేష్ అన్నారు. నిడదవోలులో క్రీడా మైదానం ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ టి. కృష్ణవేణి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణు - కాలుష్య రహిత సమాజం కోసం
# ప్రతిఒక్కరు పాటు పడాలి : మండల స్పెషల్ ఆఫీసర్ యం.వి.రామారావు

**ఆత్రేయపురం, మే 17, ( ప్రభాతవార్త ) :**
స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయములో "బీట్ ది, హీట్" అనే థీమ్ కార్యక్రమము నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల స్పెషల్ ఆఫీసర్ యం.వి.రామారావు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ , గ్రామ సర్పంచ్ గెడ్డం సుధా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్బంగా మండల స్పెషల్ ఆఫీసర్, యం.వి.రామారావు మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవం పాటించాలని, మంచి ఆలోచనలతో ప్రజలు ముందుకు సాగాలనీ, అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. అదే విధంగా ఈ రోజు నిర్వహించిన "బీట్ ది హీట్" అనే థీమ్‌లో భాగంగా వడదెబ్బ నుండి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమములోఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట



రామన్, మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించుకోవాలని, ఈ రోజు మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద ముప్పు కాలుష్యం అని విసర్జిత పదార్థాల ద్వారా నగరాల్లో ఉత్పత్తయ్యే వ్యర్థాలకు చాలా వరకు ప్లాస్టిక్ ఒక కారణము అని, ఇది పర్యావరణ కాలుష్యానికి కారణమవుతుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్లాసిక్ సంచుల వినియోగము నిషేదించి చేతి సంచులను వాడలాని సూచించారు. ఈ కార్యక్రమములో ఎపిఓ, విజయా రెడ్డి, ఎపియం,ఆర్.యం.డి. గంగాధర్, గ్రేడ్-5 కార్యదర్శి, షేక్ షమీర్ వల్లి, మండల పరిషత్ సీనియర్ సహాయకులు, పి.అనిల్ కుమార్, టైపిస్టు పి.పురుషోత్తమ రావు, టెక్నికల్ అసిస్టెంట్ లు, వెలుగు సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామర్లకోట మున్సిపల్ చైర్మన్ పదవి రాజీనామా ఉపసంహారణ



**సామర్లకోట, మే 17, ( ప్రభాతవార్త ) :**
సామర్లకోట మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి తన చైర్మన్ పదవికి మూడు రోజుల క్రితం రాజీనామా చేసి ఉండడం విధితమే అయితే ఆమె శనివారం మధ్యాహ్నం తన రాజీనామాను ఉపసంహరించుకుంటున్నానని మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్యకు ఉపసంహరణ లేఖను అందజేశారు. శనివారం మధ్యాహ్నం గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి మున్సిపల్ కార్యాలయంకు విచ్చేసి తమ రాజీనామా ఉపసంహర పత్రాన్ని మున్సిపల్ కమిషనరుకు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ పదవి అవిశ్వాస తీర్మానం అంశం హైకోర్టు లో విచారణలో ఉన్నందున ఈనెల 15 వ తేదీన చేసిన రాజీనామా లేఖను ఉపసంహరించుకుంటునట్లు ప్రకటించారు.తన పదవి అంశం కోర్టు లో విచారణలో ఉన్నందున ఈ అంశంపై తదుపరి వివరణ ఇవ్వరన్నట్లు అరుణ తెలియజేశారు అయితే సామర్లకోటలో మున్సిపల్ చైర్ పర్సన్ మార్పు అంశం రోజుకో విధంగా వెలుగు చూస్తుండగా అటు ప్రజలు ఇటు కౌన్సిల్ సభ్యులు ఏమి జరుగుతుందని ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారు.

## హనుమాన్ జన్మదినం మహెూత్సవ కరపత్రాలు విడుదల

**అంబాజీపేట, మే 17, ( ప్రభాతవార్త ) :**
అంబాజీపేట పశువుల మార్కెట్ ఆవరణలో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి జన్మదినం సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను శనివారం విడుదల చేశారు.

# కిలోకు రూ.500 ధరకు కోకో గింజల కొనుగోళ్లు



**నిడదవోలు, మే 17, ( ప్రభాతవార్త ) :**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కోకో గింజలను కిలోకు రూ. 500 ధరకు కొనుగోలు చేసేందుకు మాండలీజ్ సంస్థ అంగీకరించిందని మంత్రి కందుల దుర్గేష్ గారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తాము పండించిన కోకో పంట ఉత్పత్తులకు ధర లేకపోవడంతో ఆందోళనకు దిగిన రైతులకు భరోసానిస్తూ శనివారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ గారు అధికారులు, ట్రేడర్లు, రైతులతో కోకో కొనుగోళ్లు,గిట్టుబాటు ధరలపై చర్చించారు. రైతులు అహర్నిశలు శ్రమించి పండించిన కోకో గింజలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులకు, కంపెనీలకు మధ్య అనుకూల వాతావరణం ఉండాలని, కంపెనీలు రైతు పక్షపాతిగా వ్యవహరించాలని సూచించారు. కోకో రైతులు సాగు చేసిన చివరి గింజ వరకు కొనుగోలు జరపాలని ఈ సందర్భంగా ఆదేశించారు. కూటమి ప్రభుత్వం కోకో రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కోకో రైతులను ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి దుర్గేష్ గారి హామీతో కోకో రైతులు ఆందోళన విరమించారు..

# మహిళల ఆర్థిక ప్రగతే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

**సీతానగరం, మే 17, ( ప్రభాతవార్త ) :**
మహిళల ఆర్థిక ప్రగతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన మరియు సాధికారత కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహిళలు



టైలరింగ్ శిక్షణ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పేద మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీతో పాటు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ కూడా అందిస్తోందని ఆయన తెలిపారు. దీని ద్వారా మహిళలు పురుషులతో సమానంగా తమ కుటుంబాలను పోషించుకునే ఆర్థిక శక్తిగా ఎదుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారతకు ఒక ముఖ్యమైన ముందడుగు అని, కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఆత్మవిశ్వాసం మరియు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆయన కోరారు. బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మూడు నెలల పాటు శిక్షణ పొందిన అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తామని శిక్షణ కాలంలో డెబ్భై శాతం హాజరు ఉన్నవారికి సర్టిఫికెట్‌తో పాటు ప్రోత్సాహకంగా పదిహేను వందల రూపాయలు అందజేస్తామని ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఎంపీపీ గుర్రాల జోష్ణ, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తలుపులమ్మ లోవలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**తుని( రౌతులపూడి ), మే 17 , ( ప్రభాతవార్త ) :**
స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం దేవదాయ, ధర్మదాయ శాఖ లోవ గ్రామంలో వేంచేసి యున్న శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అందుబాటులోకి తీసుకు వచ్చిన ఆధునిక పరిశుభ్రత యంత్రాలతో ఆలయ ప్రాంగణం శు



భ్రత చేశారు. ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్ధాలు వచ్చిన భక్తులకు తెలియచేసి ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారు. ఆలయం వద్ద ప్రముఖ శీతల పానీయాలు కంపెనీ వారు ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రమాదాన్ని నివారించడానికి రెండు రీసైక్లింగ్ యంత్రాలు భక్తులకు అందుబాటులో ఉంచుట జరిగినది. ఆలయం ప్రాంగణంలో మైకులు ద్వారా భక్తులకు ప్లాస్టిక్ వాడకం నిలిపి వేయాలని, పర్యావరణం పరిరక్షించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాయామంతోనే రక్తపోటు నివారణ



**మామిడి కుదురు, మే 17, ( ప్రభాతవార్త ) :**
వ్యాయామం తోనే రక్తపోటును నివారించుకోవచ్చు అని నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి స్వర్ణలత పేర్కొన్నారు.ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా శనివారం నగరం గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైకిల్ తొక్కడం,నడపటం, వ్యాయామం ద్వారా రక్తపోటు అదుపులో ఉంటుందన్నారు ర్యాలీలో హెల్త్ అసిస్టెంట్ ఏడుకొండలు ఏఎన్ఎం సునీత ఆశా కార్యకర్తలు దుర్గకుమారి దివ్య దుర్గ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# విసిని కర్రల అలంకరణలో వేణుగోపాల స్వామి

**పిఠాపురం, మే 17, ( ప్రభాతవార్త ) :**
విసిని కర్రల ప్రత్యేక అలంకరణలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారు శనివారం భక్తులకు దర్శనం ఇచ్చారు.ఆలయం నందు అర్చకులు విజయ జనార్ధనాచార్యులు ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో విశేష వైశాఖ పూజ ఘనంగా నిర్వహించారు.ఉదయం స్వామి అమ్మవార్లకు కోట ఫణీంద్ర కుమార్ శర్మ పర్యవేక్షణలో పంచామృతాభిషేకం జరిపించి సహస్రనామార్చన చేశారు.ఈ సందర్భంగా స్వామివారికి 108 విసిని కర్రలు,మామిడి పళ్ళతో ప్రత్యేక అలంకరణ చేశారు. సాయంత్రం ఆలయం వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో వేద స్వస్తి జరిగింది.అనంతరం భక్తులకు మామిడి పళ్ళు వేసిన కర్రలు ప్రసాదం అందించారు.ప్రత్యేక అలంకరణను తిలకించ డానికి అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి సేవా సమితి ప్రెసిడెంట్ చెరుకుపల్లి శ్రీనివాస్ కార్యనిర్వహణాధికారి



నున్న శ్రీరాములు, సభ్యులు శ్రీరామ్ మోహన్, జనసేన నాయకులు,వీర మహిళలు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**మామిడికుదురు, మే 17, ( ప్రభాతవార్త ) :**
మామిడి కుదురు శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని శాఖ గ్రంథాలయ అధికారి ఏకేవీఆర్ సూర్యనారాయణ తెలిపారు. ప్రస్తుతం కొంతమంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా నిర్వహిస్తున్న పుస్తక పఠనం, చిత్రలేఖనం లో పాల్గొంటున్నారన్నారు. అలా కాకుండా ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరు భాగస్వామి కావాలి : డిఆర్ఓ వెంకట్రావు


**కాకినాడ టౌన్, మే 17, ( ప్రభాతవార్త ) :**
పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు కోరారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ ఉష్ణ తాపం నుంచి ఉపశమనం కల్గించే లక్ష్యంతో ఈ నెల స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. శనివారం నుంచి నెల రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో వేడి నుంచి రక్షణ పొందే మార్గాలు, వడదెబ్బపై అవగాహన, నివారణా చర్యలను సూచించడం, చలివేంద్రాల ఏర్పాటు, మజ్జిగ, ఓఆర్ఎస్ పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. పశుపక్షాదులకు సైతం త్రాగునీరు అందించే ఏర్పాటు చేయాలని కోరారు. చెట్లు వాతావరణ తాపాన్ని



తగ్గిస్తాయని, కాబట్టి ప్రతీఒక్కరూ విరివిగా మొక్కలను నాటాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తే ఆరోగ్యకరంగా ఉంటారని డిఆర్ఓ సూచించారు. కలెక్టరేట్లో ఉన్న మొక్కలకు అందరూ నీరు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డిఆర్ఓ ప్రారంభించి ప్రజలకు మంచినీటిని అందించారు. స్వచ్ఛాంధ్ర దివస్ సందర్భంగా క్లాప్ మిత్రలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన రావు, వివిధ సెక్షన్ల సూపర్డెంట్లు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురంలో గంధం సిస్టర్స్ కూచిపూడి ఆరం గ్రేటం మహెూత్సవం

**అమలాపురంటౌన్, మే 17, ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ నాట్య గురువులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గంధం తనుశ్రీ, బ్రాహ్మణి అతి చిన్న వయసులోనే కూచిపూడి అరంగ్రేటం మహెూత్సవాన్ని శనివారం అమలాపురంలో నిర్వహించారు. పది ప్రపంచ రికార్డులలో తమ పేర్లను ఈ నాట్య ప్రదర్శనతో సుస్థిరం చేసుకోవడానికి ప్రదర్శన చేశారు. ఈ నాట్య ప్రదర్శనకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి రంగా



న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ అల్లాడి సోంబాబు, జనసేన నాయకులు తాతాజీ తదితరులు పాల్గొని తిలకించారు.

# ఆర్టీసీ బస్ ను ఢీ కొట్టిన కారు..వివాహిత మృతి, నలుగురికి గాయాలు



**అంబాజీపేట, మే 17, ( ప్రభాతవార్త ) :** అంబాజీపేట మండలం ముక్కామల-వక్కలంక వంతెన వద్ద ప్రధాన రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వివాహిత మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా ఒక బాలికకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు,సమీప బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముక్కామల, వక్కలంక వంతెనకు మధ్య ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సును కారు బలంగా ఢీ కొట్టింది. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా నిజాంపేటకు చెందిన దొమ్మేటి శ్రావణ్ కుమార్, అతని భార్య రేఖాలక్ష్మి,వీరి కుమార్తెలు లాస్య, మోహన గణప్రియ, అత్త కె.ధనలక్ష్మితో కలిసి కారులో కొత్తపేట మండలం వాడపల్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని అమలాపురం వస్తున్నారు. ముక్కామల వచ్చే సరికి అమలాపురం నుండి విజయవాడ వెళుతున్న ఆర్టీసీ బస్సు కారు బలంగా ఢీ కొట్టిందన్నారు. దీంతో కారు ముందర భాగం నుజ్జునుజ్జు జరిగింది. అలాగే ఆర్టీసీ బస్సు కుడివైపు ముందర భాగం దెబ్బతింది. క్షతగాత్రులను 108లో అమలాపురం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో రేఖాలక్ష్మి (38)మృతి చెందారన్నారు. శ్రావణ్ కుమార్, లాస్య, మోహన గణప్రియ, ధనలక్ష్మిలకు తీవ్రగాయాలకు కాగా ఆస్పత్రికి తరలించారు. రేఖాలక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆస్పత్రికి పంపారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై కె.చిరంజీవి పరిశీలించి ట్రాఫిక్ను పునరుద్దరించారు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శ్రావణ్ కుమార్ నిజాంపేటలో స్థిరపడి అక్కడే నివాసముంటున్నారని, ఇతని స్వగ్రామం ప్రెంచి యానాం కాగా, మృతురాలు రేఖాలక్ష్మి తల్లితండ్రులది అమలాపురం. శ్రావణ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ నుండి వారం రోజుల క్రితమే వానపల్లి పల్లాలమ్మ అమ్మవారి జాతర, తీర్థంనకు వచ్చినట్లు తెలిసింది. అక్కడనుండి స్థానికంగా ఉన్న బంధువులను చూసుకుంటూ కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి వెంకన్న దర్శనానికి శనివారం వెళ్లారు. అనుకోని సంఘటనతో ఆ కుటుంబం చిన్నాభిన్నం అయ్యింది. భార్య చనిపోవటం, శ్రావణ్ కుమార్ తో పాటు కుమార్తెలకు, అత్తకు గాయాలు కావడంతో ఆ కుటుంబాన్ని దిక్కు తోచని స్థితిలోకి నెట్టేసింది. వేసవి సెలవులకు కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులతో సరదాగా గడుపుదామని వచ్చిన ఆ కుటుంబానికి కోలుకోలేని నష్టం జరిగిపోయింది.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీబాల బాలాజీ ఆలయం



**మామిడికుదురు, మే 17, ( ప్రభాతవార్త ) :** మామిడికుదురు మండలంలోని అప్పనపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది.సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తెల్లవారుజామునుండే పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. అనేమంది తలనీలాలు,ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ ఒక్కరోజు అన్ని అర్జిత సేవల ద్వారా రూ.3,49,454లు ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వాహణాధికారి ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. వేసవి దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సిబ్బంది పలు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయంలో బాంబు స్క్వాడ్ తనిఖీలు.... అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయంలో బాంబు స్క్వాడ్ బృందం శనివారం విస్తృతంగా తనిఖీలు చేసింది. ఉగ్ర దాడుల నేపథ్యంలో రక్షణ చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించారు. స్వామివారి ఆలయంతో పాటు పాత గుడిలో కూడా తనిఖీలు చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఆలయాల్లో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు బృందం సభ్యులు తెలిపారు. ఆలయ ఈవో సత్యనారాయణ రాజు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# ఏలేశ్వరంలో తిరంగా యాత్ర




**ఏలేశ్వరం, మే 17, ( ప్రభాతవార్త ) :** ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొనిఏలేశ్వరం పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభా రాజా,జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త మేడిశెట్టి సూర్యకిరణ్(బాబి), జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం,ఏలేశ్వరం టౌన్ నాయకులు బంక కోదండ రామ్,జిల్లా కార్యదర్శి దాసం శేషారావు, శంఖవరం మండలం అధ్యక్షులు గాబుసుభాష్,ప్రత్తిపాడు మండలం అధ్యక్షులు రామకుర్తికామేష్, తలపంటిబుజ్జి,మేకలకృష్ణ, గొర్లె నాగేశ్వరరావు, గంగిరెడ్డల మణికంఠ, సిరిపురపుశ్రీను, కానూరి బ్రహ్మానందం,నాని,దుర్గ ప్రసాద్, సలాధి విష్ణు,గుండబిల్లిప్రసాద్, కండిపల్లి ప్రవీణ్,గౌతుబుజ్జి,పిల్లిదుర్గ, మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# పంట కాలువలు మట్టిని తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దేవా



**మామిడి కుదురు, మే 17, ( ప్రభాతవార్త ) :** మామిడికుదురు మండలం మగటపల్లి గ్రామంలో పంట కాలువలో మెరకగా ఉన్న మట్టిని తొలగించే కార్యక్రమాన్ని రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ శనివారం ప్రారంభించారు. పంట కాలువల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మగటపల్లి పాలెంలో అంబేద్కర్ విగ్రహం నుంచి గోగన్నమఠం మెయిన్ రోడ్డు వరకు పంట కాలువలోని మెరక మట్టిని తొలగించే పనులకు ఎమ్మెల్యే దేవా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,పి.గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి సెంటర్ డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, నీటి సంఘ చైర్మన్ కడలి కృష్ణమోహన్,ఈలి శ్రీనివాస్, వర్ధినేని బాబ్జి,దొడ్డ జయరాం, చాగంటి స్వామి,నరిల్ల సత్యనారాయణ,కుంపట్ల బాబ్జి యాలంగి శ్రీనివాస్,బొలిశెట్టి నాగభూషణం,నామన నానారు, నక్కా త్రిలోచంద్రావు, తదితరులు పాల్గొన్నారు.

## పహల్గం లో జాతీయ జెండా తో ఎమ్మెల్యే నానాజీ తిరంగ యాత్ర : శాంతియుత జీవనం సాగిస్తున్న పహల్గం ప్రజలు




**కాకినాడ రూరల్, మే 17, ( ప్రభాతవార్త ) :** జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు జమ్మూ కాశ్మీర్ పహల్గం లో జాతీయ జెండా ఎగురవేసి కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ తిరంగ యాత్ర చేపట్టారు.భారత దేశం లో ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేక పాకిస్థాన్ ఇలాంటి దుర్మార్గపు చర్యకు పాల్పడింది అని నానాజీ అన్నారు. పహల్గమ్ లో ప్రజలు పూర్తి శాంతి, సాధారణ జనజీవనం సాగిస్తున్నారని తెలిపారు. పెహల్గామ్ లో ప్రస్తుత పరిస్థితులను ప్రజలకు తెలియచేయాలనే ఉద్దేశ్యం తో అక్కడ పర్యటించడం జరిగిందన్నారు. ఉగ్రవాదులపై పోరాటం చేసిన భారత దేశా త్రివిధ దళాలకు అండగా దైవ శక్తి తోడుగా ఉండాలనే సంకల్పంతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఆదేశాలతో తమిళనాడు పళనీ క్షేత్రం లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికీ జనసేన నాయకులు, జన సైనికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లక్ష్యమే ప్రభుత్వ ధ్యేయం - ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, రాష్ట్ర ఉన్నతాధికారులు, కలెక్టర్



**సామర్లకోట, మే 17, ( ప్రభాతవార్త ) :** సామర్లకోట మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి తన చైర్మన్ పదవికి మూడు రోజుల క్రితం రాజీనామా చేసి ఉండడం విధితమే అయితే ఆమె శనివారం మధ్యాహ్నం తన రాజీనామాను ఉపసంహరించుకుంటున్నానని మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్యకు ఉపసంహరణ లేఖను అందజేశారు. శనివారం మధ్యాహ్నం గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి మున్సిపల్ కార్యాలయంకు విచ్చేసి తమ రాజీనామా ఉపసంహర పత్రాన్ని మున్సిపల్ కమిషనరుకు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ పదవి అవిశ్వాస తీర్మానం అంశం హైకోర్టు లో విచారణలో ఉన్నందున ఈనెల 15 వ తేదీన చేసిన రాజీనామా లేఖను ఉపసంహరించుకుంటునట్లు ప్రకటించారు. తన పదవి అంశం కోర్టు లో విచారణలో ఉన్నందున ఈ అంశంపై తదుపరి వివరణ ఇవ్వరన్నట్లు అరుణ తెలియజేశారు అయితే సామర్లకోటలో మున్సిపల్ చైర్ పర్సన్ మార్పు అంశం రోజుకో విధంగా వెలుగు చూస్తుండగా అటు ప్రజలు ఇటు కౌన్సిల్ సభ్యులు ఏమి జరుగుతుందని ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లక్ష్యమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, రాష్ట్ర ఉన్నతాధికారులు, కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి స్వచ్ఛ దివాస్ కార్యక్రమ జోనల్ అధికారి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగిళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ హాజరయ్యారు. బీట్ ది హీట్ థీమ్ తో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా శనివారం తుని ఏరియా ఆసుపత్రిలో వయోవృద్ధుల వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం వడగాల్పులు, ఎండ తీవ్రతను తట్టుకునేలా మహిళా అభివృద్ధి- శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణీ, బాలింతలకు బాల సంజీవని పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా తుని ఏరియా ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. వడగాల్పులు, తీవ్ర ఉష్ణోగ్రతలకు సంబంధించి వాతావరణ శాఖ జారీ చేసే సూచనలు, హెచ్చరికలు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ అందరి చేత కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తుని ఏరియా ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు సత్కరించారు. అన్నా క్యాంటిన్ లోని వసతులు, భోజనం నాణ్యతను రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు,జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

# నాటు సారా రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



**రౌతులపూడి, మే 17, ( ప్రభాతవార్త ) :** కాకినాడ జిల్లా ఎస్. పి.బిందు మాధవ్ ఐ. పి. ఎస్ ఉత్తర్వులు ప్రకారం, పెద్దాపురం డీస్పీ శ్రీహరి రాజు మరియు ప్రత్తిపాడు సి. ఐ సూర్య అప్పారావు ఆధ్వర్యంలో శనివారం రౌతులపూడి పోలీస్ స్టేషన్ ఎస్సై కి రాబడిన నాటు సారా అక్రమ రవాణా కి సంబంధించి సమాచారం మేరకు రౌతులపూడి గ్రామ శివారు లో మరిడమ్మా తల్లి గుడి దగ్గర వాహనాల తనిఖీ చేస్తుండగా, వాహన తనిఖీల్లో ఎస్.పైడిపాల గ్రామానికి చెందిన లింగేటి దేవుడు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 20 లీటర్ల నాటు సారా ను స్వాదినం చేసుకొని, కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై జి. వెంకటేశ్వరరావు తెలిపారు.ముద్దాయి ని జ్యాడిసియల్ రిమాండ్ నిమిత్తం ఆదివారం తునిజె. ఎఫ్. సి. ఎం కోర్ట్ నందు హాజరు పరచడం జరుగుతుందన్నారు. వాహన తనిఖీల్లో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సూరిబాబు , కానిస్టేబుల్స్ ఉదయ్ కిరణ్,రాఘవ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ హరీష్ మాధుర్



**అంబాజీపేట, మే 17, ( ప్రభాతవార్త ) :** సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్సవ కార్యక్రమం సందర్భంగా గత నెల 29న ఆలయ ప్రాంగణంలో జరిగిన ఘటనలో మృతి చెందిన ఇరువురు యువకుల కుటుంబాలను అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ శనివారం పరామర్శించారు.సింహాద్రి అప్పన్న ఆలయంలో జరిగిన ప్రమాదంలో అంబాజీపేట కొర్లపాటివారిపాలెంకు చెందిన జన సైనికులు పత్తి దుర్గా స్వామినాయుడు, కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావులు మృతి చెందిన విషయం తెలిసిందే.ఎంపీ హరీష్ మాధుర్ ఇరువురి స్వగృహాలకు వెళ్లి కూటమి శ్రేణులతో కలిసి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ అనుకోని ఘటనకు చింతిస్తూ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్గ్రేషియా రూ.25 లక్షలను మృతుల తండ్రులు పత్తి వీర వెంకట సత్యనారాయణ (దత్తుడు),కుంపట్ల శ్రీనివాసరావులకు ఇప్పటికే అందజేయడం జరిగిందన్నారు. మృతుల కుటుంబాల్లో ఒక్కొక్కరికి ఉద్యోగం ఇస్తామన్న ప్రభుత్వ హామీ అమలయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమాలలో ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొన్నారు. అలాగే మృతుల కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగా గౌతమ్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత ప్రాధాన్యం

**- జిజి హెచ్ స్వచ్ఛ దివస్ లో సిటీ ఎమ్మెల్యే కొండబాబు**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 17, ( ప్రభాతవార్త ) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ ప్రభుత్వ సర్వజనసామాన్య ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిటీ ఎమ్మెల్యే కొండబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం.పీ.ఆర్ విఠల్ అధ్యక్షతన మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడంతోపాటు, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత అత్యవసరమని. ప్రభుత్వ ఆసుపత్రుల్లో శుభ్రత పాటించడం తప్పనిసరిగా ఆచరించాలని హితవు పలికారు. జిజిహెచ్ సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్లో పరిశుభ్రత పట్ల చైతన్యాన్ని తీసుకువస్తాయని. పర్యావరణ పరిరక్షణ, వ్యాధుల నివారణ,సమాజ హితానికి ఇది కీలకమైన అంశమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల సమన్వయంతో మాత్రమే నిజమైన పరిశుభ్ర భారత లక్ష్యం నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచే ప్రయత్నం జరుగుతోందని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సిబ్బంది సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, నర్సులు, పారిశుద్ధ్య కార్మికులు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొక్కలు నాటటం ద్వారా పచ్చదనం పెంపొందించడమే కాక, శుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే ఆసుపత్రి యంత్రాంగ లక్ష్యమని డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం స్వచ్ఛ దివస్ లక్ష్యాన్ని వివరిస్తూ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ సి. ఎస్. ఆర్. ఎమ్. వో డాక్టర్ వి. వర ప్రసాద్, ఏ. ఆర్. ఎమ్. వో డాక్టర్ లావణ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ యమున, రేడియాలజీ హెచ్ వోడి డాక్టర్ అనురాధ, నర్సింగ్ గ్రేడ్ 1 సూపరింటేండెంట్ ఎన్. సంధ్యా రాణి, గ్రేడ్ 2 విజయ శ్రీ, హెల్త్ ఇన్ స్పెక్టర్ సువర్ణ రాజు, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మల్లి పూడి వీరు,ఉద్యోగుల సంఘం నాయకులు పేపకాయల వెంకట కృష్ణ, పాలపర్తి మూర్తి బాబు, కట్టిమేను మోహన్, పలు విభాగాల అధిపతులు, నర్సింగ్ విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలుపుదాం : కమిషనర్ కేతన్ గార్గ్, జె. సి. చిన్న రాముడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 17, ( ప్రభాతవార్త ) :** మొక్కలను పెంచి పచ్చదనాన్ని పంచే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలని కమిషనర్ కేతన్ గార్గ్ సూచించారు. 16వ వార్డు ఆవా వాంబే గృహ సముదాయాల వద్ద శనివారం 'స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్ర'లో భాగంగా చేపట్టిన బీట్ ద హీట్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్నరాముడు, ఎమ్మెల్సీ సోమువీర్రాజుతో కలసి ఆయన పాల్గొన్నారు. తొలుత బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నగరంలో పటిష్టంగా అమలుపరుస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈ మూడో శనివారం 'బీట్ ద హీట్' క్యాంపెయిన్ నిర్వహించుకున్నట్లు వెల్లడించారు. వేసవి ఎండల రీత్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. నగరవ్యాప్తంగా ఇప్పటికే 40 చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పలు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులకు ఎండతీవ్రత లేకుండా ఉండేందుకు నెట్లను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాజమహేంద్రవరం నగరంతో పాటు చుట్టూ ఉన్న మరో 10 పంచాయతీలు కలుపుకుని మొత్తం 6,560 రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపట్టడం సంతోషదాయకమన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణ, కాలుష్య రహిత సమాజ నిర్మాణ కోసం ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఒక మొక్కను నాటాలన్నారు. మొక్కలను నాటి వదిలేయడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. ట్రీ గార్డులను ఏర్పాటు చేయడం ద్వారా 95 శాతానికి పైగా మొక్కలను కాపాడుకోవచ్చన్నారు. కనుక ప్రతిఒక్కరూ బాధ్యతగా ఒక మొక్కను దత్తత తీసుకోవాలని.. విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అలాగే అర్బన్ హెల్త్ సెంటర్ ఉన్న ఖాళీ ప్రదేశం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 25 లక్షల నిధులు మంజూరైనట్లు కమిషనర్ తెలిపారు. పచ్చదనం పరిఢవిల్లేలా చుట్టూ మొక్కలతో ఓ బయో ఫెన్సింగ్ ని కూడా త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలోనే అత్యంత పరిశుభ్ర నగరంగా రాజమహేంద్రవరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతిఒక్కరూ నెలలో మూడవ శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్నరాముడు మాట్లాడుతూవేసవి దృష్ట్యా వడదెబ్బ తగలకుండా ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పెరుగుతున్న ఎండల తీవ్రత నేపథ్యంలో ఆరోగ్యం విషయంలో ప్రజలు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏదైనా అత్యవసర పని ఉంటే తప్ప మధ్యాహ్న సమయాల్లో బయటకు వెళ్ళరాదన్నారు. ఎక్కువ ద్రవ పదార్థాలు, ఓఆర్ఎస్ తీసుకోవాలని తెలిపారు. మనుషులతో పాటు పశువులు, పక్షులు కూడా తాగునీటికి ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆలోచించి తమ ఇంటి పరిసరాల్లో వాటి కోసం ప్రత్యేకంగా నీటి తొట్టిలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఆరోగ్య శాఖ అధికారులు నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపులను ప్రతిఒక్కరూ సద్వినియో గపరచుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర గ్రేడింగ్ లో రాజమహేంద్రవరం మెరుగైన ఫలితాలు కనబరచడం సంతోషదాయ కమన్నారు. నగరపాలక సంస్థ అధికారులు, ప్రజల సహకారంతోనే ఇది సాధ్యపడిందన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. మొక్కలు ఎన్ని నాటావెూ ముఖ్యం కాదని.. ఎన్నింటిని పరిరక్షించామన్నది ముఖ్యమని ఎమ్మెల్సీ అన్నారు. కనుక భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. అనంతరం ప్రజల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం స్థానికులతో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, సెక్రటరీ జి.శైలజావల్లి, సూపరిటెండింగ్ ఇంజనీర్ ఎం. సీహెచ్.కోటేశ్వరరావు, ఎంహెచ్ఓ వినూత్న, నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ యానపు యేసు, డివిజన్ ఇంఛార్జి వరప్రసాద్, ఇతర అధికారులు, పెద్దసంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మేకప్ మరకలా?



వేడుకలన్నాక కాస్త మేకప్ టచ్ లేకపోతే ఎలా? సమస్యల్లా ఆ సందడిలోపడి ఆదమరిచినప్పుడే! గమనించుకోకుండా కాటుకో, లిప్‌స్టిక్కో దుస్తులకు అంటిందో.. వదిలించడం పెద్ద తలనొప్పి. సులువుగా పోగొట్టే మార్గాలు కావాలా.. అయితే చదివేయండి.

♦ హైనెక్ కాలర్ డ్రెస్ వేడుకున్నారా? మనం ప్రత్యేకంగా అంటించుకోనక్కర్లేదు. మెడకు వేసిన ఫౌండేషన్, కాంపాక్ట్ చక్కగా దుస్తులకు అతుక్కుపోతుంది. లేత దుస్తులైతే మరకలు మరింత బాగా కనిపిస్తాయి. ఇలాంటప్పుడు ఒక చిన్న గిన్నెలో గోరువెచ్చని నీటిని తీసుకొని దానికి కొద్దిగా లిక్విడ్ డిషవాష్‌ను కలపాలి. దూదిని ఆ నీటిలో ముంచి, నెమ్మదిగా మరక ఉన్నప్రాంతంలో రుద్దకుండా సున్నితంగా అద్దాలి. దూదితోపాటుగా మేకప్ వచ్చేస్తుంది. అవసరమైతే దూదిని మార్చుకుంటే సరిపోతుంది.

♦. చూసుకోకుండా లిప్‌స్టిక్, మస్కారా, ఐ లైనర్ పూసేసుకున్నారా? ఇంట్లో షేవింగ్ ఫోమ్ ఉంటే సమస్య తీరినట్లే. షేవింగ్ ఫోమ్‌ని మరక ఉన్నచోట రాసి, పావుగంట వదిలేయండి. తరవాత దూదితోగానీ శుభ్రమైన వస్త్రంతోగానీ ఫోమ్‌ని తుడిచేయాలి. ఆపై చల్లని నీటితో కడిగేస్తే సరిపోతుంది. ఇంకా ఆనవాళ్లు కనిపిస్తోంటే మరోసారి ఈ ప్రక్రియను అనుసరిస్తే సరి.

♦ నెయిల్ పాలిష్ అంటితే.. రెండు దూది ఉండలను తీసుకొని నెయిల్ పాలిష్ రిమూవర్‌లో ముంచాలి. మరక ఉన్న ప్రాంతంలో వస్త్రానికి ఇరువైపులా వాటిని ఉంచి కొద్ది సేపు అద్దితే చాలు. అదే ఊడొస్తుంది.

♦ ముదురు రంగు దుస్తులు వేసుకుని అలా అలా పౌడర్ ఫౌండేషన్‌తో టచప్ ఇద్దామను కున్నామనుకోండి. అది పొరపాటున వాటిపై పడితే తిప్పలు మామూలుగా ఉండవు. దుస్తులపై తెల్లని పొరలా ఎంతసేపటికీ వదలదు. అలాంటప్పుడు చేతులకు కాకుండా హెయిర్ డ్రైయ్యర్‌కి పనిచెప్పండి. దాంతో బ్లో చేస్తే.. ఆనవాళ్లు లేకుండా పౌడర్ వదిలిపోతుంది. కావాలంటే చూడండి. □

# న్యాయ నిర్ణేతలుగా లక్ష్యాన్ని చేరుకుని..

ఒకే ఒక్క మార్కుతో గురి తప్పారామె, అయినా, దాని గురించి బాధపడకుండా, ఆ అనుభవంతో ఈ సారి పక్కాగా సన్నద్ధమయ్యారు. లక్ష్యాన్ని చేరుకుని... ఇంట్లో మూడో జడ్జిగా నిలిచారు హైదరాబాద్‌కు చెందిన విభీషా.



**బిటెక్ తర్వాత 'లా' ...**

బిటెక్ చదివి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పనిచేశారు నిఖీషా తండ్రి కె. ఖుషా న్యాయమూర్తి ప్రస్తుతం హైదరాబాద్‌లో సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా పనిచేస్తున్నారు. ఆయన స్ఫూర్తితో న్యాయమూర్తి కావాలనుకున్నారు నిఖీషా. తాజాగా విడుదలైన తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీసెస్ పరీక్ష ఫలితాల్లో ఆమె ప్రతిభ కనబరిచి కలను నిజం చేసుకున్నారు. నిఖీషాకు 2019లో న్యాయవాది శాంతికుమార్‌తో వెళ్లింది. ఆ తర్వాత చదువు కొనసాగుతుంది. ఎల్.ఎల్.బి. పూర్తిచేసి 2020లో న్యాయవాదిగా పట్టా పొందారు. 2022లో జ్యుడీషియల్ సర్వీసెస్ పరీక్ష రాయగా, ఒక్క మార్కుతో ప్రిలిమ్స్ తప్పారు. అప్పటికి నిఖీషా ఎనిమిది నెలల గర్భిణి. ఆ పరీక్షల్లో ఆమె సోదరి భావన ఎంపికయ్యారు. ఆమె ప్రస్తుతం మహబూబ్‌నగర్‌లో 4వ ఆదనపు జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2024లో మరోసారి నోటిఫికేషన్ రావడంతో ఈసారి ఎలాగైనా లక్ష్యం సాధించాలని పట్టుదలతో పరీక్షకు సిద్ధమయ్యారు నిఖీషా. 2024 జూన్‌లో ప్రిలిమ్స్ నవంబర్‌లో మెయిన్స్ పూర్తిచేసి, ఏప్రిల్ 2025లో జరిగిన ఇంటర్వ్యూనూ విజయవంతంగా పూర్తిచేసి 44 మందిలో స్థానం సంపాదించారు. రెండేళ్ల వయసున్న కవల కుమార్తెల బాధ్యతను చూసుకుంటూనే కఠినమైన పరీక్షకు సన్నద్ధమయ్యారు. మెయిన్స్‌కు పది రోజుల ముందు తల్లికి సర్జరీ అయింది. భర్త సహకారంతో పిల్లల్నీ, తల్లినీ చూసుకుంటూనే ప్రణాళిక తప్పకుండా చదివారు. తండ్రి ఇద్దరు కుమార్తెలు ఒకేసారి న్యాయ మూర్తులుగా సేవలందించడం చాలా అరుదు. ఈ విజయం ఆమె కృషి, పట్టుదలనే కాదు, కుటుంబ మద్దతుని ప్రతిబింబిస్తోంది.




**డాక్టర్ అవ్వాలనుకుని..**

సెలవులకు హైదరాబాద్‌లో ఉండే పెదనాన్న ఇంటికి వెళ్లేవారమే. ఆయన ప్రభుత్వ ప్లీడర్. అతని కుమారుడు జడ్జి ఇద్దరూ నల్లకోటు వేసుకుని విధులకు వెళ్లడం చూసి తానూ న్యాయమూర్తి కావాలని కలలుకన్నారు. సివిల్ జడ్జిగా ఎంపికై దాన్ని నిజం చేసుకున్నారు. తేజస్విని. ఈమెది మహబూబ్‌నగర్. తండ్రి నాగ్యానాయక్ నవాబ్‌పేట మండల విద్యాధికారి. తల్లి సరోజ జడ్చర్ల మండల పంచాయతీ అధికారి. ఈమెకో తమ్ముడు. పదో తరగతి వరకూ ఉన్న న్యూ రిషి ఉన్నత పాఠశాలలో చదివిన తేజస్విని... హైదరాబాద్‌లో ఇంటర్ బైపీసీ చదివారు. 978 మార్కులు సాధించారు. ఆపై హైదరాబాద్‌లోని మహాత్మాగాంధీ లా కళాశాలలో ఐదేళ్ల న్యాయవాద కోర్సులో చేరారు. 2022లో ఎల్ఎల్‌బీ, ఆపై 2024లో ఉస్మానియా నుంచి ఎల్ఎల్ఎం పూర్తిచేశారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక య్యారు. డాక్టర్ కావాలనుకున్నా. కానీ పెదనాన్న సాయి చక్రవర్తి(మాజీ ప్రభుత్వ ప్లీడర్), అన్నయ్య రాధాకృష్ణ చౌహాన్(హుజూర్‌నగర్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి)లను చూశాక పేదలకు వైద్యం చేయడం ద్వారా న్యాయం అందించడాన్ని లక్ష్యంగా మార్చుకున్నా. వాళ్ల మార్గ నిర్దేశంలోనే న్యాయవాద విద్యను అభ్యసించా. పోటీ పరీక్షల కోసం హైదరాబాద్‌లో శిక్షణ తీసుకున్నా. రోజుకు 12-13 గంటలు చదివేదాన్ని. స్నేహితులతో బృంద చర్చలు, పాత ప్రశ్న పత్రాల సాధనతోపాటు. న్యాయవాద విద్యకు సంబంధించిన అనేక పుస్తకాలు చదివి సొంతంగా నోట్స్ రాసుకునేదాన్ని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు విడివిడిగా నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలను రాసి, రెండు చోట్ల ఎంపికయ్యా. పేదలకు చట్టాలపై అవగాహన కల్పించి, తమ హక్కులను కాపాడుకునేలా చైతన్యం తీసుకొస్తాను అని తేజస్విని చెబుతున్నారు. □

# గుండె పదిలంగా ఉండాలా..



శారీరక ఆరోగ్యానికి నడక, యోగా.. ఇలా నచ్చిన వ్యాయామాలను చేస్తుంటాం కదా! వాటిలో శ్వాస వ్యాయామాలకీ చోటివ్వండి వీటితో మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు అంటున్నారు నిపుణులు.

★ నేలమీద కూర్చొని దీర్ఘంగా శ్వాస తీసుకోవాలి. తరవాత నెమ్మదిగా నోటితో ఆ గాలిని వదిలేయాలి. లేదా ముక్కు ఒక రంధ్రంతో దీర్ఘశ్వాస తీసుకొని మరోదాని నుంచి వదలాలి. వీటిలో నచ్చినదాన్ని రోజుకు కనీసం 2 నిమిషాలైనా ప్రయత్నించాలి.

★ రోజులో ఇంటిపని, ఆఫీసుపని అంటూ పరుగులు పెడుతుంటాం. ఈ క్రమంలో ఒత్తిడి బారిన పడతాం. దాన్నుంచి బయటపడటానికి శ్వాస వ్యాయామాలు ఉత్తమ పరిష్కారం.ఇవి నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచి ఒత్తిడి, ఆందోళలను తగ్గిస్తాయి.

★ ప్రతిరోజూ వీటిని జీవనశైలి భాగం చేసుకుంటే ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడుతుంది. అంతేకాదు, ఆస్తమా మొదలైన దీర్ఘకాలిక వ్యాధులకూ ఇది ప్రయోజనకరం.

★ లోతుగా ఊపిరి పీల్చుకుని వదలటం వల్ల శరీరానికి రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దాంతో అవయవాల పనితీరు మెరుగుపడుతుంది. రక్తపోటును తగ్గించడానికీ ఇది ఉత్తమ సాధనం. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. □

## చెలి చిట్కా

★తలకే కాకుండా శరీరానికి కూడా నూనెను పట్టించి మర్ధన చేయడం వలన శరీరానికి చక్కని వ్యాయామం లభించి దేహపుష్టి కలుగుతుంది.

★ అరటికాయ ముక్కలుగా కోసేటప్పుడు తోలుతీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలోముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు.

★ ఖాళీడబ్బాలను తలక్రిందులుగా అలమరలో పెట్టినట్లయితే మీకు కావలసిన డబ్బాను గుర్తించడం సులభం. □

# వెరైటీ వడియాలు

పచ్చిమిర్చి, కొత్తిమీరల ఘుమాయింపుతో నోరూరించే చారన్నంలో కాసిని వడియాలు నంజుకుంటే చాలదా.. తృప్తిగా తిన్నామనిపించటానికి! తరచూ ఒకటే అయితే విసుగని.. బియ్యప్పిండి, మినపప్పు, రవ్వ, సగ్గుబియ్యం, గుమ్మడి.. రకాలు తింటుంటాం. వడియాల్లో ఇంకా బోల్డన్ని వెరైటీలున్నాయి..

## ఉల్లి..

**కావలసినవి:** మినప్పప్పు పావు కిలో, మిరపకాయలు 20, ఉల్లిపాయలు కిలో, పసుపు అర చెంచా, ఉప్పు రుచికి తగినంత, అల్లం ముద్ద చెంచా, ఇంగువ పావు చెంచా

**తయారీ:** మినప్పప్పును రాత్రి పూట నానబెట్టాలి. ఉదయం ఆ నీళ్ల తీసేసి, కాస్త ఉప్పు వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఉల్లిపాయలు పొట్టు తీసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. మిరపకాయలను కచ్చాపచ్చాగా దంచాలి. మినప్పిండిలో ఉల్లి తరుగు, ఉప్పు, పసుపు, అల్లం ముద్ద, దంచిన మిరపకాయలు, ఇంగువ వేసి కలియబెట్టాలి. ఈ మిశ్రమాన్ని చెంచాతో పాలిథిన్ కవరు మీద అంగుళం వెడల్పున వడియాలు వేసి ఎండబెట్టాలి. ఇక నూనెలో వేయించుకుంటే రసం, పప్పుచారు, సాంబారు, పులుసుల్లో సూపర్‌గా ఉంటాయి.



## పాలకూర..



**కావలసినవి:** బియ్యప్పిండి కప్పు, జీలకర్ర చెంచా, పాలకూర 2 కట్టలు, పచ్చిమిరప కాయలు మూడు, ఉప్పు రుచికి తగినంత, నువ్వులు పావు కప్పు

**తయారీ:** కడిగిన పాలకూరను తరిగి కొద్దిగా నీళ్ల పోసి గ్రైండ్ చేయాలి. బియ్యప్పిండిలో నాలుగు కప్పుల నీళ్ల, పాలకూర గుజ్జు వేసి కలియతిప్పుతూ ఉడికించాలి. అందులో ఉప్పు, నువ్వులు, జీలకర్ర, మిర్చి జతచేసి ఉండలు కట్టకుండా కలియబెడుతూనే ఉండాలి. చిక్కబడ్డాక దించేసి వస్త్రం మీద వడియాలు పెట్టి.. రెండు రోజులు ఆరబెట్టాలి.

## టొమాటో..

**కావలసినవి:** బియ్యప్పిండి కప్పు, సగ్గుబియ్యం పావు కప్పు, టొమాటోలు 4 అల్లంఅంగుళం ముక్క పచ్చిమిరపకాయలు 2, ఉప్పు రుచికి అవసరం, జీలకర్ర చెంచా

**తయారీ:** బియ్యప్పిండిలో రెండు కప్పుల నీళ్ళ పోసి ఉండలు కట్టకుండా కలపాలి. సగ్గుబియ్యం కడిగి ఓ గంట నానబెట్టాలి. టొమాటో ముక్కలను గ్రైండ్ చేయాలి. ఆ గుజ్జు గిన్నెలోకి తీసి.. ఆరు కప్పులు నీళ్ల, నానిన సగ్గుబియ్యం, ఉప్పు కలిపి మధ్యమధ్యలో కలియబెడుతూ ఉడికించాలి. నాలుగు నిమిషాల తర్వాత బియ్యప్పిండి, జీలకర్ర, కచ్చాపచ్చ దంచిన అల్లం, పచ్చిమిరపకాయల ముద్ద వేసి కలపాలి. అడుగంటకుండా అప్పుడప్పుడూ కలియతిప్పుతూ పది నిమిషాలు ఉడికించాలి. చిక్కగా అయ్యాక దించేసి.. పాలిథిన్ పేపరు మీద చెంచాతో వెడల్పుగా వడియాలు వేసి.. రెండు రోజులు ఎండబెట్టాలి.



## బీట్‌రూట్ ..

**తయారీ:** బియ్యపిండి-కప్పు ఉప్పు-రుచికి తగినంత, బీట్‌రూట్-రెండు, ఎండుమిర్చి-రెండు, జీలకర్ర-చెంచా, మిరియాల పొడి - అర చెంచా.

**తయారీ :** బీట్‌రూట్ చెక్కు తీసి ముక్కలు కోయాలి. వాటికి ఎండుమిర్చి, ఉప్పు జోడించి గ్రైండ్ చేయాలి. ఈ గుజ్జులో ఐదు కప్పుల నీళ్ల, జీలకర్ర, మిరియాల పొడి జతచేసి ఉడికించాలి. బియ్యపిండిలో రెండు కప్పుల నీళ్ల పోసి ఉండలు కట్టకుండా కలపాలి. దీన్ని తెర్లుతున్న బీట్‌రూట్ నీళ్లలో వేసి.. కలియబెడుతూనే ఉండాలి. చిక్కబడిన తర్వాత దించేసి.. శుభ్రమైన వస్త్రం మీద పల్చగా వడియాలు పెట్టి ఎండలో ఆరబెట్టుకోవాలి.



## సొరకాయ

**కావలసినవి :** మినప్పప్పు-పావు కిలో, సొరకాయ తురుము-6 కప్పులు, రాళ్లుప్పు-చెంచా, మెత్త ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి ముద్ద- 2 చెంచాలు.



**తయారీ :** మినప్పప్పును నాలుగైదు గంటలు నానబెట్టి.. ఆ నీళ్ల తీసేసి.. ఆస్త ఉప్పు జోడించి గ్రైండ్ చేయాలి. కడిగిన సొరకాయను తురుముకోవాలి. చెక్కు తీయనవసరం లేదు. అందులో రాళ్లుప్పు చల్లి.. శుభ్రమైన వస్త్రంలో వేసి.. మూటకట్టాలి. దాని మీద చిన్న రోలు లాంటి బరువైన వస్తువునుంచాలి. నీరంతా పోయిన సొరకాయ తురుము, పచ్చిమిర్చి ముద్దలను మినప్పిండిలో కలపాలి. ఈ మిశ్రమంతో పాలిథిన్ కాగితం మీద కాస్త మందంగా, వెడల్పుగా వడియాలు పెట్టి.. మూడు రోజులు ఎండబెట్టాలి. వాటిని తడి లేని డబ్బాలో భద్రం చేసుకోవాలి.

## క్యాబేజీ..

**కావలసినవి :** మినపప్పు-150 గ్రాములు, క్యాబేజీ-పావుకిలో, ఉప్పు-రుచికి తగినంత, పసుపు-అర చెంచా, పచ్చిమిర్చి ముద్ద-రెండు చెంచాలు, జీలకర్ర-ముప్పావు చెంచా, ఇంగువ-పావు చెంచా.

**తయారీ :** క్యాబేజీని సన్నగా తురమాలి. మినపప్పును ఐదు గంటలు నానబెట్టి ఉప్పు జోడించి మెత్తగా రుబ్బాలి. అందులో క్యాబేజీ తురుము, పసుపు, జీలకర్ర, ఇంగువ, పచ్చిమిర్చి ముద్ద వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో వడియాలు పట్టి రెండు మూడు రోజులు ఆరబెట్టాలి. □



# ఆడిద్దామా... స్పడ్ !



ముందుగా పిల్లల్లో ఎవరో ఒకరు బంతిని గాల్లోకి ఎగరవేయాలి. ఎగరవేసిన వెంటనే ఇతర పిల్లల్లో ఎవరో ఒకరి పేరుని గట్టి అరవాలి. అలా ఎవరి పేరు చెప్పారో వాళ్ల ఆ బాల్‌ని కిందపడే లోగా పట్టుకోవాలి. వెంటనే ఎస్‌పియూడి (స్పడ్) అని అరవాలి. దీంతో మిగతా పిల్లలు ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే కదలకుండా ఉండిపోవాలి. బాల్ పట్టుకున్న పిల్లవాడు నిల్చున్న చోటునుంచే దాన్ని ఎవరో ఒకరి మీదకు విసరాలి. బాల్ తగిలిన వాళ్లకు ఒక 'ఎస్' అక్షరం వచ్చినట్లు. తర్వాత వాళ్లే బాల్‌ను కూడా పైకి విసరాల్సి ఉంటుంది. అలా ఎవరికైతే ముందుగా ఎస్‌పియూడి అక్షరాలు వస్తాయో వాళ్ల ఓడిపోయినట్లు మిగిలిన వాళ్ల ఆటను కొనసాగిస్తారు! ఈ ఆటవల్ల పిల్లల్లో మెంటల్ అలర్ట్‌నెస్ అలవడుతుంది. □

# యోనా మనకు నేర్పించే పాఠం..

'నేను హెబ్రీయుడను, సముద్రమునకును భూమికిని సృష్టికర్తయై ఆకాశమందుండే దేవుడైయున్న యెహోవాయందు నేను భయభక్తులు గలవాడనైయున్నాను.. (యోనా (1:9)..'ఇది చూడగా ఆ మనుష్యులు యెహోవాకు మిగుల భయపడి, ఆయనకు బలి అర్పించి మ్రొక్కుబళ్లు చేసిరి' (1:16). యోనా గురించి మనలో చాలామందికి తెలుసు. యోనాను చాలామంది ఒక్కకోణంలోనే చూస్తుంటారు. యోనా అనగానే అవిధేయుడైన యోనా అని అనుకుంటారు. యోనా అవిధేయుడైన వ్యక్తి అనడంలో ఎలాంటి సందేహం లేదు. దేవుడు చెప్పిన మాటను వినకుండా సొంతనిర్ణయంతో ముందుకు సాగిపోయాడు. అయితే యోనాలో అనేకులు గమనించని విషయాలున్నాయి. యోనా ఓడలో ఉన్న అన్యులకు దేవుడి గురించి పరిచయం చేసాడు. అంతేకాదు, దేవుడి సన్నిధి నుంచి పారిపోతున్నట్లుగా సత్యం చెప్పాడు. ఈ తుఫానుకు కారణం తన అవిధేయత అని చెప్పాడు. ఆ మాటలు విన్న ఆ మనుషులు భయపడ్డారు. ఏం చేయాలని యోనాను అడిగారు. అందుకు యోనా తనను ఎత్తి సముద్రంలో పడవేయమని చెప్పాడు. వారు ఆవిధంగా యోనాను సముద్రంలో పడవేయగానే, సముద్రం నిమ్మళించింది. తుఫాను ఆగిపోయింది. దీనితో వారు యెహోవా దేవుడికి భయపడి, ఆయనకు బలలను అర్పించారు. అంతేకాదు, వారు యోనాను సముద్రం లో పడవేస్తున్నపుడు ప్రార్థించి, మరీ వేసారు. అంటే వారు దేవుడిపై భయంతో



పాటు, ఆయన నిజమైన దేవుడని నమ్మారు. అసలు యోనా ఎందుకు నీనెవె పట్టణానికి వెళ్లకూడదను కున్నాడు అంటే ఆ ప్రజలు యూదులకు శత్రువులు. వారు దేవుడిని నమ్మకోవడం యోనాకు ఇష్టం లేదు. అందుకే నీనెవె నుంచి తర్షీషు పట్టణానికి పారిపోవాలను కున్నాడు. యోనాకు తన జాతిప్రజలపై ఎనలేని ప్రేమ ఉంది. తాను తప్పు చేసిన సమయంలో కూడా ఆత్మహత్య మహాపాపం అని తెలుసు. అందుకే తనను సముద్రంలో పడవేయమని ఓడలో ఉన్నవారికి చెప్పాడు. మొత్తానికి నీనెవె పట్టణానికి వెళ్లి దేవుడి గురించి ప్రకటించాడు. వారిని దేవుడు రక్షించాడు. యోనాకు దేవుడితో సన్నిహిత సంబంధం ఉంది. అందుకే ప్రతిదానిలోనూ దేవుడితోనే వాదించేవాడు. తన కోపాన్ని ప్రదర్శించేవాడు. ఈ పుస్తకం ద్వారా మనం నేర్చుకోవాల్సిన అంశాలు అనేకం ఉన్నాయి. వాటిని తర్వాత తెలుసుకుందాం. ఒక్కటి మనం గమనించవలసిన అంశం ఏమిటంటే, దేవుడితో మనకు ఎంత సన్నిహిత సంబంధం ఉంది, దేవుడితో మన పయనం ఎలాగుంది అని పరిశీలించుకుని, ఆవిధంగా విశ్వాసంలో సాగిపోదాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# ఇంట్లో మేనిక్యూర్



చేతులు కోమలంగా, గోళ్ల ఆరోగ్యంగా కనిపించాలంటే మేనిక్యూర్ అవసరమే. దీన్ని ఇంట్లోనే ఎలా చేసుకోవాలంటే... ★. ముందుగా గోళ్లపై ఉన్న నెయిల్ పాలిష్ తొలగించండి. ఆపై అరచెంచా ఉప్పు, కొద్దిగా బాదం నూనె, కాస్త నిమ్మరసం కలిపిన మిశ్రమంలో కనీసం 10 నిమిషాలపాటు గోళ్లను నాన బెట్టండి. దీనివల్ల గోళ్ల శుభ్రపడటమే కాదు... పసుపు తగ్గి ప్రకాశిస్తాయి. చేతులు టాన్ తగ్గి మెరిసిపోతాయి.

★ రెండో దశలో గోళ్లను కత్తిరించి రౌండ్, స్క్వేర్, ఓవల్... ఇలా మీకు నచ్చిన రూపు ఇవ్వండి. ఆపై గోరువెచ్చని నీళ్లలో రెండు చుక్కల షాంపూ లేదా బాడీవాష్ కలిపి అందులో కనీసం పది నిమిషాలు చేతుల్ని నాననివ్వండి. ★. తర్వాత ఆరెంజ్ స్టిక్ లేదా క్యూటికల్ పూషర్‌తో చుట్టూ ఉన్న మృతచర్మాన్ని తొలగించండి. ఆపై ఆలివ్ ఆయిల్‌తో రుద్దాలి. తర్వాత చిన్న బ్రష్ తీసుకుని గోళ్లపై రుద్దితే సరి. మురికి వదులుతుంది. ఇప్పుడు చెంచా చొప్పున పెరుగు, పంచదార, తేనె కలిపిన మిశ్రమాన్ని చేతులకు రాసి వేళ్లతో వలయాకారంగా స్క్రబ్ చేయండి.

★ చివరగా చేతుల్ని చల్లటి నీళ్లతో కడిగేసి కాస్త బాదం నూనె రాసి మరోసారి మృదువుగా మర్దన చేయండి. వారానికోసారి ఇలా చేయడంవల్ల చేతులు నాజూగ్గా కనిపిస్తున్నాయి. ఆరోగ్య ంగానూ ఉంటాయి. గిన్నెలు తోమడం, బట్టలు ఉతకడం వంటి పనులు ఎక్కువగా చేసేవారు... రోజూ రాత్రిపూట గ్లిజరిన్ రాయడాన్ని అలవాటుగా మార్చుకోండి. □

# 'శుభం' సక్సెస్ మీట్

ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద ప్రముఖ నటి సమంత నిర్మించిన తొలి చిత్రం శుభం. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియా కొంతం, శ్రావణి లక్ష్మీ, షాలినీ కొండెపూడి, వంశీధర్ వంటి వారు ప్రధాన పాత్రలుగా పోషించిన ఈ చిత్రాన్ని ప్రవీణ్ కండ్రేగుల



తెరకెక్కించారు. ఈ మూవీ మే 9వ తేదీన విడుదలై సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతూ రెండో వారంలోకి అడుగు పెట్టేసింది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో, నటి, నిర్మాత సమంత మాట్లాడుతూ,పది శాతం సక్సెస్ రేట్ ఉన్న ఈ ఇండస్ట్రీలోకి ఎలా వచ్చానా? అన్నది ఇప్పుడు నాకు అర్థం అవుతోంది. శుభం మూవీకి పని చేసిన ప్రతీ ఒక్కరితో నవ్వులు, సంతోషం కనిపిస్తోంది. ఇదే అసలైన సక్సెస్. ఇలాంటి ఆనందం చూడటానికే నిర్మాతలు ఇంకా ఇంకా సినిమాలు తీస్తూనే ఉంటారు. నాకు ఈ మూవీ చూస్తే నా సమ్మర్ హాలీడేస్ గుర్తుకు వచ్చాయి. పిల్లల్ని సినిమాలకు తీసుకు వెళ్లేందుకు మా అమ్మ ఎంత కష్టపడిందో నాకు తెలుసు. ఓ మూవీని మాఫ్యామిలీ అంతా కలిసి చూసిన రోజులన్నీ నాకు మళ్లీ గుర్తుకువచ్చాయి. అవన్నీ నిన్నే జరిగినట్టుగా అనిపించాయి. శుభంతో అందరినీ మళ్లీ పాత రోజుల్లోకి తీసుకెళ్లాం. మేం ఇలాంటి మంచి చిత్రాలను తీసి ఫ్యామిలీస్‌ను థియేటర్లకు రప్పించేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాం. మీ తీపి జ్ఞాపకాల్ని మళ్లీ మీకు గుర్తు చేస్తూనే ఉంటాం.. అదే మా ట్రాలాలా లక్ష్యం. దాని కోసం ఎంతైనా కష్టపడుతూనే ఉంటాం. నటిగా ఉంటే లాస్ట్‌గా వస్తాం.. ఫస్ట్ వెళ్లిపోతాం. హీరోయిన్‌గా ఉన్నప్పుడు కేవలం నా పాత్ర గురించే ఆలోచించేదాన్ని. కానీ నిర్మాతగా అసలుకష్టాల్ని తెలుసుకున్నాను. సినిమా రిలీజ్‌కుముందు మూడు రోజులు ఏ ఒక్కరూ నిద్రపోలేదు. అంతలా కష్టపడ్డ నా టీంకు సక్సెస్‌రావాలని, క్రెడిట్ దక్కాలని కోరుకున్నాను.ఇప్పుడు వస్తున్న ప్రేమ, అభిమానం, ప్రశంసలు అన్నింటికీ వాళ్లే కారణం. రాజ్ అండ్ హిమాంగ్‌లే ట్రాలాలా బ్యాక్ బోన్‌లా నిలుచున్నారు. ప్రవీణ్ చాలా మంచి వ్యక్తి. ఆయనెప్పుడూ ట్రాలాలాలో ఓభాగం. వసంత్ ఎప్పుడూ మా బ్యానర్‌లో భాగస్వామి. ఎడిటర్ ధర్మేంద్రకి థాంక్స్. వివేక్ సాగర్ తన బీజీఎంతో ప్రాణం పోశారు. క్లింటన్ పాటలు అందరినీ మెప్పిస్తున్నాయి. డైరెక్షన్ టీం అందరికీ థాంక్స్. రామ్ ఆర్ట్ వర్క్, లేడీ కెమెరామెన్ మృదుల్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాకేష్‌కి థాంక్స్.

# 'సింగిల్'ని సక్సెస్ చేసిన ఆడియన్స్‌కి థాంక్స్: అల్లు అరవింద్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు, ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సమ్మర్ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ సింగిల్. కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించారు. మే 9న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా అందరినీ అలరించి సమ్మర్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా సక్సెస్ మీట్ నిర్వహించారు.సింగిల్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌లో ప్రొడ్యూసర్ అల్లుఅరవింద్ మాట్లాడుతూ, ఈ సినిమా రసెస్ చూసిన తర్వాత శ్రీవిష్ణుని పిలిచి గీతఆర్ట్స్‌లో మరో రెండు సినిమాలు చేయాలని చెక్ ఇచ్చాను.

మనిషిగా యాక్టర్‌గా తను అంత నచ్చాడు. సినిమా బాగుంటే మేము థియేటర్స్‌కి వస్తాము అని నిరూపించిన ఆడియన్స్ అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. డైరెక్టర్ కార్తీక్ రాజు అద్భుతంగా ఈ సినిమాని తీశారు. విష్ణుతో నా ప్రయాణం ఇంకా ముందు ముందు ఉంటుంది. తను డైలాగ్ డైలాగ్‌కి మధ్య చెప్పిన డైలాగు



అర్థం చేసుకోవడం నావల్ల కాలేదు( నవ్వుతూ) వెన్నెల కిషోర్ ఈ సినిమాతో కొంచెం దగ్గర అయ్యారు. వ్యక్తిగత సలహాలు తీసుకోవడం దగ్గర వరకు వచ్చింది. కేతిక ఇవాన ఫెంటాస్టిక్‌గా పెర్ఫాం చేశారు. విశాల్ చంద్రశేఖర్ సినిమాకి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. చాలా ఎంగేజింగ్‌గా చేశారు. యువ దర్శకులంతా వచ్చి ఈ సక్సెస్‌ని సెలబ్రేట్ చేయడం అనేది చాలా ఆనందాన్ని ఇచ్చింది. వారందరికీ థాంక్యూ. విద్య మా అమ్మాయి. తను ఈ సినిమాతో విజయాన్ని అందుకోవడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో పని చేసిన టెక్నీషియన్స్‌కి నటీనటులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సమ్మర్లో థియేటర్స్‌కి వచ్చి అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్న ఆడియన్స్ అందరికీ థాంక్యూ సో మచ్ అన్నారు. హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ, మూడేళ్ల క్రితం ఈ కథని డైరెక్టర్ కార్తీక్ రాజుగారు నాకు చెప్పడం జరిగింది. అంతకు ముందు ఈ కథని ఒక 15 మంది రిజెక్ట్ చేశారు వాళ్లందరికీ కూడా థాంక్యూ (నవ్వుతూ). సినిమాని చాలా కసిగా చేసాం. నా కసిలో పాలుపంచుకున్న వెన్నెల కిషోర్‌కి థాంక్యూ (నవ్వుతూ) అరవింద్, విద్య రియాజ్, భానుసినిమా బిగినింగ్ నుంచి చాలా సపోర్ట్ చేశారు. మంచి టీంతో చేస్తున్న ఈ సినిమా ఖచ్చితంగా సక్సెస్ కొడితే బావుంటుం దని అనుకున్నాను అది జరిగింది.

# 'మెగా157'లో నయనతార..

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మోస్ట్ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ మెగా157 త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది. క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది, చాలా కాలం తర్వాత చిరంజీవి కంప్లీట్ హ్యూమరస్ రోల్‌లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్‌తో కలిసి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన సమర్పణలో ఈ చిత్రం రూపొందనుంది. మ్యాసివ్ ఎంటర్ టైనర్స్‌ని క్రియేట్ చేయడంలో, వినూత్నమైన ప్రమోషన్లను రూపొందించడంలో పేరుపొందిన అనిల్ రావిపూడి మరోసారి తన మార్క్ చూపించారు. సంక్రాంతికి వస్తున్నాం విజయంతో దర్శకుడు మెగా157 ప్రమోషన్స్‌కు తన సిగ్నేచర్ టచ్, ఒరిజినాలిటీని తీసుకువస్తున్నారు. చిరంజీవికి జోడిగా నయనతారను హీరోయిన్‌గా పరిచయం చేయడానికి అనిల్ రావిపూడి న్యూ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో నయనతార తన టీంతో తెలుగులో మాట్లాడటం, కారు ప్రయాణంలో చిరంజీవి క్లాసిక్ పాటలు వినడం, స్క్రిప్ట్‌ను చదవడం, చిరు ఐకానిక్ డైలాగ్‌లలో ఒకదాన్ని చెప్పడం ఆకట్టుకుంది. ఫైనల్‌గా, అనిల్ రావిపూడి ఆమెతో కలిసి న్యూస్‌ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ తర్వాత చిరంజీవితో నయనతార మూడవసారి కలిసి పనిచేస్తున్న చిత్రం మెగా157. ఈ యూనిక్ ప్రోమోలో ఆమె కనిపించడం రావిపూడి క్రియేటివిటీకి నిదర్శనం. ఈ వీడియో నయనతార పాత్ర యొక్క హిలేరియస్ నేచర్‌ని సూచిస్తుంది. నయనతార కోసం అనిల్ రావిపూడి ఒక అద్భుతమైన పాత్రను రాశారు, ఇది రిఫ్రెషింగ్‌గా, మెమరబుల్ గా ఉంటుంది. చిరంజీవి, నయనతారల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ అవుతుంది. అనౌన్స్ మెంట్ నుండి సాంకేతిక బృందాన్ని పరిచయం చేయడం, నయనతారను లీడ్ యాక్ట్రెస్‌గా ప్రకటించడం వరకు జరిగిన ప్రతి ప్రమోషన్ వినూత్నంగా, ఆకట్టుకునేలా సాగుతోంది.





కీర్తిసురేష్ నయా లుక్

# యాక్షన్ థ్రిల్లర్ 'భైరవం'

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ అధినేత డా.జయంతి లాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్ళై నటిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై భారీ బజ్ క్రియేట్ చేశాయి. భైరవం ఈ సమ్మర్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా మే 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ విజయ్ కనకమేడల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**గరుడన్ కథని రిమేక్ చేయడానికి కారణం? ఒరిజినల్ కథకి తెలుగులో తీసుకొచ్చినప్పుడు ఎలాంటి మార్పులు చేశారు?** కథ కమర్షియల్‌గా నాకు చాలా నచ్చింది. అలాగే ముగ్గురు హీరోలతో వర్క్ చేసే ఛాన్స్ కూడా ఉంది. అందుకే ఒకే చేశాను. ఒరిజినల్‌లో ఉన్న ఆర్గానిక్ ఎమోషన్ ఇందులో వుంటుంది. క్యారెక్టరైజేషన్ ప్రజెంటేషన్ నా స్టైల్‌లో ఉంటుంది. తెలుగు సినిమాకి కావాల్సిన కమర్షియల్ వాల్యూస్ అన్నీ ఉంటాయి.

**బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మనోజ్ మంచు ఈ ముగ్గురితో కలిసి పనిచేయడం ఎలా అనిపించింది?** ఫస్ట్ ఈ కథ అనుకున్నప్పుడు సాయిని ఫైనల్ చేసుకున్నాం. తర్వాత రోహిత్‌ని మనోజ్ గారిని కలిసాం. ఇద్దరు ఒకే చెప్పారు. మనోజ్ గారు రోహిత్ చాలా మంచి పర్ఫార్మర్స్. అలాగే వాళ్ళు స్క్రీన్ మీదకి వచ్చి కూడా కొంత గ్యాప్ వచ్చింది. ఒక మంచి యాక్టర్స్ నుంచి మంచి సినిమా వచ్చినప్పుడు డెఫినెట్‌గా ఆడియన్స్ థియేటర్‌కి వస్తారని నమ్మకం ఉంది.

ఒరిజినల్‌లో ఉన్న కాన్ ఫ్లిక్ట్ ఎమోషన్స్ అన్నీ ఉంటాయి. అలాగే తెలుగు ఆడియన్స్‌కి కావలసిన ఎమోషన్స్ వుంటాయి.

**ముగ్గురు హీరోలతో సెట్స్ లో వర్క్ చేయడం ఎలాఅనిపించింది? చాలెంజింగ్ మూమెంట్ ఏమిటి?** బిగినింగ్‌లో ముగ్గురు హీరోలను హ్యాండిల్ చేయడం కష్టమవుతుందేమో అనుకున్నాను. అయితే ఈ ముగ్గురు కూడా ఆఫ్ స్క్రీన్ చాలా మంచి ఫ్రెండ్స్. చాలా సపోర్ట్ చేశారు. 14రోజులుపాటు ఫుల్ నైట్స్ వర్క్‌చేసాం. దాదాపు 900 మంది సెట్స్‌లో ఉండే వారు. అ అపోర్షన్ షూట్ చేయడం చాలెంజింగ్‌గా అనిపించింది.

**అతిథి శంకర్ గురించి?** తను కార్తీతో చేసిన సినిమా చూశాను. పెర్ఫామెన్స్ నాకు చాలా నచ్చింది. ఇందులో కూడా సాయి శ్రీనివాస్‌తో తనకి చాలా మంచి కెమిస్ట్రీ ఉంటుంది. తన క్యారెక్టర్‌లో చాలా ఎనర్జీ ఉంటుంది.



డైరెక్టర్ విజయ్ కనకమేడల

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఓ భామ అయ్యో రామ. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఈ చిత్రం థియేటర్‌లో సందడి చేయనుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు, పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి రామచంద్రుడే

# 'ఓ భామ అయ్యో రామ' నుంచి లిరికల్ సాంగ్



అంటూ కొనసాగే ఓ బ్యూటిఫుల్ పెళ్లి సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. హీరో, హీరోయిన్‌పై అందమైనవిజువల్స్‌తో మోస్ట్ బ్యూటిఫుల్‌గా చిత్రీకరించిన ఈ పెళ్లి సాంగ్‌కు శ్రీ హర్ష ఈమని, పార్థు సన్నిధిరాజు సాహిత్యం అందించగా, టిప్పుఅండ్ హారిణి టిప్పు ఈ సాంగ్‌ను పాడారు. రథన్ ఈ పాటకు ఎంతో ప్లెజెంట్ సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, ఈ పెళ్లి పాట తప్పకుండా అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇప్పటి వరకు తెలుగు సినిమాల్లో వచ్చిన ఉత్తమమైన పెళ్లి పాటల్లో తప్పకుండా మా రామచంద్రుడే సాంగ్ కూడా ముందు వరుసలో ఉంటుంది.రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గాఉంటాయి. ముఖ్యంగా ఈ పెళ్లి పాట అందరికి ఎంతగానో నచ్చుతుంది అన్నారు. నిర్మాత హరీష్ మాట్లాడుతూ, ఈ సినిమా చేసిన నా టెక్నిషియన్స్, ఆర్టిస్టులు ఎంతో సపోర్ట్ చేసి మంచి ప్రొడక్ట్‌ను తీసుకొచ్చారు. బెస్ట్ క్వాలిటీ సినిమా ఇవ్వబోతున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది. త్వరలో విడుదల తేదిని ప్రకటిస్తాం అన్నారు. ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు. మణికందన్ సినిమాటోగ్రఫీని అందిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్నిసమాకూరుస్తున్నాడు. బ్రహ్మా కడలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. సుహాస్, మాళవిక మనోజ్, అనిత హస్సానందిని, అలీ, రవీందర్, విజయ్, బబ్లూ, పృథ్వీరాజ్, ప్రభాస్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటర్: భవిన్.ఎమ్.షా.

# 'డాన్ బాస్కో'లో మిర్నామీనన్ కీలక పాత్రధారి

ఎమెర్జింగ్ నిర్మాణ సంస్థ శ్రీ మాయ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోన్న ఔట్ అండ్ ఔట్ కామెడీ ఎంటర్‌టైనర్ డాన్ బాస్కో. శైలేష్ రమ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రముఖ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ నాగవంశీ బావమరిది రుష్య హీరోగా నటిస్తున్నారు. ఇటీవల ప్రారంభమైన ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా పూర్తవుతుంది. తాజాగా జైలర్, నాసామి రంగ చిత్రాల ఫేమ్ మిర్నా మీననన్‌ను ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రముఖ నటుడు మురళీ శర్మ ఇందులో ప్రిన్సిపాల్ విశ్వనాథ్ పాత్రలో నటిస్తుండగా.. లెక్చరర్ సుమతి పాత్రలో మిర్నా మీనన్ నటిస్తున్నారు. ఇంకా మోనిక, రాజ్‌కుమార్ కసిరెడ్డి, విష్ణు ఓయ్ తదితరులు ఈ ఎంటర్‌టైనింగ్ రైడ్‌లో ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. డాన్ బాస్కో అనే టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమా క్యాప్షన్ ఆసక్తికరంగా ఉంది. వెల్‌కమ్ టు ది క్లాస్ రీయూనియన్ బ్యాచ్ 2014...అన్ని రీయూనియన్‌లు జ్ఞాపకాలను గుర్తు చేసుకోవటానికే కాదు.. కొన్ని విమోచన గురించి కూడా అని ఉంది. ఈ క్యాప్షన్ సినిమా కాన్సెప్ట్‌పై ఆసక్తిని మరింత పెంచుతోంది. శంకర్ గౌరి ఈ చిత్రానికి రచన, దర్శకత్వ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఎదురోలు రాజు సినిమాటోగ్రఫీ, మార్క్ కె.రాబిన్ సంగీతాన్ని అందిస్తున్నారు. నటీనటులు రుష్య, మిర్నా మీనన్, మోనిక, మురళీ శర్మ, విష్ణు ఓయ్, రాజ్‌కుమార్ కసిరెడ్డి తదితరులు.



సాంకేతిక వర్గం: నిర్మాత: శైలేష్ రమ, బ్యానర్: శ్రీ మాయ ఎంటర్ టైన్మెంట్స్, దర్శకత్వం: పి.శంకర్ గౌరి, మ్యూజిక్: మార్క్ కె.రాబిన్, సినిమాటోగ్రఫీ: ఎదురోలు రాజు, ఆర్ట్: ప్రణయ్‌నైనా, ఎడిటర్: గ్యారీ బి.హెచ్, పి.ఆర్.ఒ వంశీ కాకా.

# 'కృష్ణ లీల' నేచురల్ మిస్టీరియస్ టీజర్

యంగ్ ట్యాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ కృష్ణ లీల. తిరిగొచ్చిన కాలం అనేది ట్యాగ్ లైన్. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్‌పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ,మాటలు అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమా టైటిల్ మోషన్ పోస్టర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వివి వినాయక్ ఈ సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు. ప్రేమించడం, ప్రేమించబడడం.. రెండు కర్మలే. ఈ ప్రేమని అనైతికంగా అనుభవించాలనుకున్నా, అవాయిడ్ చేయాలనుకున్నా, అది మరింత కాంప్లికేటెడ్ అయి, ఎన్ని జన్మలైనా నీకు సరైన పాఠం నేర్పే వరకు వదలదుఖిఖిఅనే పవర్ ఫుల్ వాయిస్‌తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. టీజర్‌లో దేవన్ క్యారెక్టర్ వేరియేషన్స్, డిఫరెంట్ టైం లైన్స్, మిస్టీరియస్ కథనం.. సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచాయి. నెవర్ బిఫోర్ లవ్ స్టోరీతో ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నారని టీజర్ చూస్తే అర్థమోతోంది. దర్శకుడిగా దేవన్ సరికొత్త పంథాలో ఈ ప్రేమ కథని ప్రెజెంట్ చేస్తున్నారని టీజర్ ప్రామిస్ చేస్తోంది. ధన్య బాలకృష్ణన్‌తో పాటు వినోద్ కుమార్, యానిమల్ పృథ్వి, రవి కాలే కీలక పాత్రల్లో కనిపించారు. భీమ్స్ సిసిరోలియా బీజీఎం, సతీష్ ముత్యాల కెమరా వర్క్ టీజర్ ని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ళింది. ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్‌గా వున్నాయి. మొత్తానికి ఈ టీజర్ సినిమాపై మంచి బజ్‌ని క్రియేట్ చేసింది. నటీనటులు: దేవన్, ధన్య బాలకృష్ణన్, వినోద్ కుమార్.



# 'బకాసుర రెస్టారెంట్' ట్రైలర్ రిలీజ్

పలు విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం బకాసుర రెస్టారెంట్, ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు మారుతి ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ,భకాసుర రెస్టారెంట్ త్వరలో మీ ముందుకు రాబోతుంది. మా ట్రైలర్ మారుతి చేతుల మీదుగా విడుదల కావడం హ్యాపీగా ఉంది. ఆయన దర్శకత్వంలో వచ్చిన ప్రేమకథా చిత్రం నా కెరీర్ సెట్ కావడానికి ఎంతో ఉపయోగపడింది. మరోసారి ఆయన నా సినిమా ట్రైలర్‌కు రావడం ఆనందంగా ఉంది. ఆయనకు నా కృతజ్ఞతలు అన్నారు. మారుతి మాట్లాడుతూ, ఈ సినిమాకు టైటిల్‌తోనే విజయం సాధించారు. మంచి టైటిల్ పెట్టారు. సినిమా కూడా బాగుంటుందనే ఫీల్ కలుగుతుంది. మంచి టైటిల్ ఈ సినిమాకు పెట్టడంతో మంచి పాజిటివ్ వైబ్ ఉంది. చాలా రోజుల నుంచి ప్రవీణ్‌ను హీరోగా చూడాలనుకుంటున్నాను. డెఫినెట్‌గా ఈ సినిమా ప్రవీణ్ కెరీర్‌కు మరో మైలురాయిగా నిలుస్తుంది. తప్పకుండా ఈ సినిమా ఆడియన్స్ అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఈ సినిమా తప్పకుండా విజయం సాధించి ఈ సినిమా యూనిట్ అందరికి మంచి పేరు తీసుకరావాలని అని కోరుకుంటున్నాను అన్నారు.



నిర్మాత జనార్ధన్ ఆచారి మాట్లాడుతూ, శివ ఈ లైన్ చెప్పగానే బాగా నచ్చింది. వెంటనే ఈ పాత్రకు ప్రవీణ్ అనుకున్నాం. ఆర్టిస్టులు అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. కేజీఎఫ్ గరుడ రామ్ పాత్ర అందరికి నచ్చుతుంది అన్నారు.

# వీర జవాన్‌లకు ఒక గుర్తింపు ఇవ్వాలి

## - ప్రాణాలు కోల్పోయిన జవాన్‌లకు రూ. 5 కోట్లు ఇవ్వాలి



**కోవూరు (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాక్ ఉగ్రవాదుల మూలంగా 26 మంది ప్రాణాలు కోల్పోవడం, అందులో పాకిస్తాన్ పాత్ర పూర్తిగా ఉందని తేటతెల్లమైందని మాజీ మంత్రి , రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఉగ్రవాద దాడులకు ప్రధానమంత్రి మోడీ ఆపరేషన్ సింధూర్‌ను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసి కేవలం 25 నిమిషాల్లోనే ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడమే కాకుండా వంద మందిపైగా ఉగ్రవాదులను నాశనం చేశారన్నారు. ఇద్దరు మహిళలు ఈ సైనిక పోరాటానికి సారథ్యం వహించడం మహిళా లోకానికే తలమానికం అన్నారు. యావత్ ప్రపంచం ఈ ఆపరేషన్ సింధూర్ ద్వారా భారతదేశానికి ఒక గుర్తింపు వచ్చిందన్నారు. భారత సైన్యం మట్టుపెట్టిన వంద మంది ఉగ్రవాదుల్లో ఐదు మంది ఉన్నారా లేక పరారీ అయ్యారా అనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తేటతెల్లం చేయాలన్నారు. భారతదేశంలో యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు ఒక గుర్తింపు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన పేనర్కొన్నారు. కేవలం 50 లక్షలు ఇచ్చి సరిపెట్టుకోవడం కాదని, కేంద్ర ప్రభుత్వం మూడు కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లు యుద్ధంలో మరణించిన సైనిక కుటుంబానికి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన సైనికులకు గుర్తింపు ఇవ్వడమే కాకుండా వారి కుటుంబాలకు ఆసరాగా ఉండాలన్నారు. భారతదేశాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆపరేషన్ సింధూర్ ద్వారా గుర్తింపు పొందిన ప్రధానమంత్రి మోడీ 20 సంవత్సరాల పాటు ఈ దేశానికి ప్రధానమంత్రిగా ఉండాలని ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని ఈ సందర్భగంఅ పేర్కొన్నారు. కేవలం 25 నిమిషాల్లోనే ఉగ్రవాదుల స్థావరాలను మట్టుపెట్టడంలో మోడీ చూపిన ముందు చూపు ప్రపంచ దేశాలకు వణుకు పుట్టిస్తుందన్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ, వైసీపీతో పొత్తు పెట్టుకోవాలని ఉండిందని అనే సమాచారం తనకు వచ్చిందన్నారు. 2019 నుంచి 24 వరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి పార్లమెంట్‌లోనూ,

రాజ్యసభలోనూ ఆ బిల్లులు పాసయ్యేలా చర్యలు తీసుకున్నారన్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో బీజేపీతో వైసీపీ పొత్తు పెట్టుకుని ఉంటే పరిస్థితి వేరే విధంగా ఉండేదన్నారు. త్వరలో జరగనున్న జమ్లీ ఎన్నికల్లో గానీ, సాధరణ ఎన్నికల్లో గానీ బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని, ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి వద్దకు కూడా తీసుకెళ్తనన్నారు.

# కుప్పంలో 70కోట్లతో ఆధునిక బస్‌స్టేషన్

## - ఆర్టీసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం - 15 నూతన బస్సులు ప్రారంభం - త్వరలో ఎలక్ట్రిక్ బస్సులు రాక !



ఆర్టీసీ నూతన బస్సుల్ని ప్రారంభిస్తున్న వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మే 17 ప్రభాత వార్త** కుప్పంలో రూ. 70 కోట్లత ఆధునిక బస్‌స్టేషన్ నిర్మాణాలకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శనివారం ఆర్టీసీ సంస్థ ద్వారా కుప్పం డిపోకు వచ్చిన 15 నూతన బస్సులను ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ కుప్పం డిపోను దేశంలోనే ఆదర్శంగా చేయాలనేది సిఎం చంద్రబాబు కోరిక అన్నారు. అందుకు గాను తగు ప్రణాళికలు రూపొందించామన్నారు. అతిత్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. కుప్పం నుంచి వివిధ నగరాలు, పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు సైతం అవసరమైన చోట్ల ఆర్ టీసీ సర్వీసులు నడుపుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ గత వైఎస్సార్సీ హయాంలో కుప్పం డిపో బస్సుల్ని పుంగనూరు, ఇతర ప్రాంతాలకు తరలించి డిపోను భ్రష్టు పట్టించారన్నారు. మరలా సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టడంతో డిపోకు పూర్వవైభవం వస్తోందన్నారు. కుప్పం డిపోలో ఉన్న డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో తెచ్చేలా సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. కుప్పం ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా అందరూ సహకరించాలన్నారు. కుప్పంలో అభివృద్ధి అంటే 2024కు ముందు ఆ తర్వాత అని చెప్పేలా సిఎం చంద్రబాబు కుప్పం ప్రాంత అభివృద్ధికోసం మాస్టర్ ప్లాన్‌కు ఆదేశించారన్నారు. అనంతరం వారు స్వయంగా బస్సుల్ని నడిపి ప్రారంభించారు. కార్యక్రమంలో కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, డా॥ వెంకటేష్, కాణిపాకం వెంకటేష్, జిఎం రాజు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఆనందరెడ్డి, మాజీ ఎంపిపి సాంబశివ ం,కార్పోరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, కడ సభ్యుడు రామచంద్ర, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, జాకీర్, సురేష్, వేలు, నేతలు సత్యేంద్రశేఖర్, కన్నన్, మంజు, చెక్కునత్తం మణి, కనకరాజు, డిఎం గోపీనాథ్, జనసేన నరేష్, యూనియన్ల నేతలు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను కాపాడుకోవడం మనందరి బాధ్యత!

## - వైద్య, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులపై కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆగ్రహం



కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన పిసిపిఎన్‌డిటి యాక్ట్-1994 జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం

**చిత్తూరురూరల్, మే 17 ప్రభాతవార్త:** చిత్తూరు నగర నడిబొడ్డున లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతుంటే ఇటు వైద్యశాఖ, అటు స్త్రీ శిశు సంక్షేమశాఖ, ఇతర శాఖల అధికారులు ఏం చేస్తున్నారు! జిల్లాలో అసలు ఏం జరుగుతుందనే సమాచారం అధికారుల వద్ద వుందా! ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయలోపం స్పష్టంగా కనిపిస్తోందని కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన పిసిపిఎన్‌డిటి యాక్ట్-1994 జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొదటి జిల్లా అదనపు జడ్జి ఎస్.రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తమిళ నాడు, కర్నాటక రాష్ట్ర సరిహద్దులో చిత్తూరు జిల్లా వుండటం, జిల్లా కేంద్రం చిత్తూరులో చాలా కాలంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తు న్నప్పటికీ ఇందుకు సంబంధించిన సమాచారంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ దృష్టికి రాకపోవడంతో అసలు ఆ శాఖ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారా! లేదా! అని ప్రశ్నించారు. వైద్య ఆరోగ్యశాఖకు క్షేత్ర స్థాయిలో ఆశా వర్కర్లు, ఎఎన్ ఎంలు అందు బాటులో వున్న ప్పటికీ మొది, రెండు సంతానాల్లో ఆడపిల్లలు వుండి మూడవ సారి ఆ మహిళ గర్భం దాల్చితే ఆ విషయంను ఎందుకు తెలుసుకోలేకపోతున్నారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశుసంక్షేమశాఖలు కలిసి సిడిపిఓలు, మెడికల్ ఆఫీసర్లతో గత పదేళ్ళుగా ఎప్పుడైనా సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించారా! గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడీ కార్యకర్తలు అందించే పౌష్టికాహారంను సైతం వారు వచ్చి తీసుకెళ్ళకుంటే వారి ఆరోగ్య పరిస్థితి తెలుస్తోందని, ఈ విషయంలో రెండు శాఖల మధ్య సమన్వయలోపం స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అక్రమ అబార్షన్ల ద్వారా గర్భంలోనే ఆడపిల్లలు మృతి చెందితే సమాజంలో ఆడపిల్లల నిష్పత్తి మరింత తగ్గుతుందన్నారు. జిల్లాలో 2024 జనాభా లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి మంది పురుషులకు 947 స్త్రీలు వున్నారని, ఈ నిష్పత్తి ఇతర జిల్లాలతో పోల్చితే చాలా తక్కువగా వుందన్నారు. జిల్లాలో ప్రధానంగా ఇతర రాష్ట్రాలకు సరిహద్దుగా వున్న నగరి, పలమనేరు, పుంగనూరు, వి.కోట మండలాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో అనుమతి లేకుండా జరుగుతున్న అబార్షన్‌ల శాతం మిగిలిన మండలాలతో పోల్చితే ఎక్కువ వుందన్నారు. డివిజన్ల వారీగా ఆర్‌ఎంపి డాక్టర్లతో సమావేశాలు నిర్వహించాలని డిఎంహెచ్‌ఓ డాక్టర్ సుధారాణిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే మెడికల్ షాపుల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు ఇవ్వరాదని స్పష్టం చేయాలని డ్రగ్ ఇన్స్‌పెక్టర్లను ఆదేశించారు. అలాగే స్కానింగ్ సెంటర్లను అనధికారికంగా నిర్వహిస్తున్న వారిపై నిఘా వుంచాలని, స్కానింగ్ సెంటర్ల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని మహిళా పోలీసులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ సుధారాణి, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరీ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావు, జిల్లా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఉషశ్రీ, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కీర్తన, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, ఎస్ఐ నాగసౌజన్య, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతి పరిధిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా చేపట్టిన రెండోదశ పూలింగు ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇందుకు సంబంధించి సిఆర్‌డిఏ ఆధ్వర్యంలో గామసభలను అధికారులు పూర్తి చేస్తున్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో గ్రామాల రైతులు స్వల్ప అభ్యంతరాల నడుమ పూలింగుకు అంగీకారం తెలుపుతున్నారు ఎటువంటి అడ్డంకులూ లేకుండా భూసమీకరణ ముందుకు సాగాలంటే గతంలో అనుభవం ఉన్న అధికారులను సిఆర్‌డిఏ జిల్లాల పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉన్నతాధికారులతోపాటు 50 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల(ఎస్‌డిసి) అవసరం ఉందని సీఆర్‌డీఏ తెలిపింది. ఈ విషయంలో సీఆర్‌డిఏ నివేదికను అనుసరించి 30 మంది తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీరే పూలింగు సమయంలో కాంపిటెంట్ అథారిగా వ్యవహరించనున్నారు. తొలిగా గతంలో సిఆర్‌డిఏ భూపరిపాలన విభాగం డైరెక్టర్‌గా విశేష అనుభవం ఉన్న చెన్నకేశవులునుడైరెక్టర్‌గా తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం ఆలోచనల్లో ఉన్నట్లు కొందరు సీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే చెన్నకేశవులు సిఆర్‌డిఎలో పూలింగు ప్రక్రియకు సంబంధించి కార్యాచరణలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఆయన నియామకంపై స్పష్టమైన ప్రకటన రానున్నట్లు తెలిసింది. గతంలో పనిచేసిన సామర్థం, రైతులకు అర్థమయ్యే రీతిలో చెప్పి ఒప్పించగల నేర్పు, ఆర్అండ్ఆర్ కమిషనర్‌గా చేసిన అనుభవంఉన్న ఐఏఎస్ అధికారి శ్రీధర్‌ను గుంటూరు జిల్లాకు రప్పించే అవకాశం ఉంది. గతంలో ఆయనకు ల్యాండ్‌పూలింగ్ అనుభవం ఉండటంతో తిరిగి సిఆర్‌డిఏ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.

# కుమ్మరకొండూరులో టపాసులు పేలి పూరిల్లు దగ్ధం

**కలిగిరి (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** కలిగిరి మండలం కుమ్మరకొండూరులో టపాసులు పేలి పూరిల్లు కాలిపోయిన సంఘటను జరిగింది. బాధితుడు నోటిసుబ్బారెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామంలో శ్రీపోలేరమ్మతల్లి పొంగళ్ళ జరిగాయంటున్నారు. ఈక్రమంలో బక్తులు ఎవరో టపాసులు కాలుస్తుండగా పొరపాటున నిప్పుపడి తమపూరిల్లు కాలిపోయిందన్నారు. ఆసమయంలో తాను ఇంటిలో లేనని గ్రామస్తులే అగ్నిమాపక శిబ్బందికి తెలుపగా మంటలను అదుపు చేయడం జరిగిందన్నారు. ఈప్రమాదంలో వరిదాన్యం, మిర్చి సుమారు రు. 5లోలకు పైగా నష్టంవాటెల్లినట్లు బాదితుడు తెలిపారు. ప్రభుత్వం పరిశీలించి తమను ఆదుకోవాలని బాదితుడు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం

## - టిడిపి జాతీయ కోశాధికారి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 17, ప్రభాతవార్త :** ఉగ్రవాదులపై కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దిగ్విజయం కావటం, ప్రపంచ దేశాలకు భారత్ సత్తా తెలియటం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం జరిగిన తిరంగా ర్యాలీలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తిని వృద్ధి చేసేందుకు చేపట్టిన ఈ యాత్రకు అద్భుతమైన స్పందన లభిస్తోందన్నారు. దేశభద్రతను త్రివిధ దళాలు కాపాడాయని ఈ విజయం మనందరికి అందించిన సైనికులకు రుణపడ్డామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశ కీర్తి మరింతగా విస్తరించిందని, కూటమి ప్రభుత్వం ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందని అన్నారు. కార్యక్రమంలో వీరమరణం పొందిన జవానులకు ఘనంగా నివాళులర్పించారు. కాగా కార్యక్రమంలో నేతలు శ్రీరాం ధనుంజయ, నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధా, ధూళిపాళ లక్ష్మణరావు, కానూరి కిషోర్, బొల్లేపల్లి భోజరాజు, సంగెపు బుజ్జిబాబు, గింజుపల్లి వెంకట్రావు, ఇర్రి నరసింహారావు, నకిరికంటి వెంకట్, కీసర రాంబాబు, మన్నె శ్రీనివాసరావు, మల్లెల కొండ, వేదులాపురి సైదా, కాటగాని నరసింహారావు, రావూరి విశ్వనాథం, కారుపాటి డేవిడ్, రమణ, నాగరాజు, కృష్ణ, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు రాజు, వెంకటేశ్వరరావు, సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ బీట్ ది హీట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత, నీటి కొరతను నివారించుకోవటం, పర్యావరణాన్ని కాపాడుకోవటం గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తూ మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు.

# జెఎన్‌టియూలో డాక్టరేట్ అందుకున్న లారెస్ ల్యాబ్ అధినేత సత్యనారాయణ చావాకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు



**అనంతపురం, మే 17 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త, లారస్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ సత్యనారాయణ చావాకు అర్బన్ అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవానికి ఛాన్సిలర్ హోదాలో గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. జేఎన్టీయూ స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదుగా లారస్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ సత్యనారాయణ చావా డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన్ని ప్రత్యేకంగా కలిశారు. లారస్ ల్యాబ్స్‌తో పాటు పారిశ్రామిక వేత్తగా సత్యనారాయణ చావా అనేక సేవలందించారని కొనియాడారు. ఆయనందించిన సేవలకు అనంతపురం జేఎన్టీయూ తగిన గుర్తింపునిచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. డాక్టరేట్ అందుకున్న తర్వాత ఆయన్ని కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం వంటి ప్రాంతంలో కూడా మీ సేవల్ని విస్తరించాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై సత్యనారాయణ చావా సానుకూలంగా స్పందించారు.

# దుర్గమ్మ ఆలయంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ



**ఇంద్రకీలాద్రి, మే 17, ప్రభాతవార్త** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో శనివారం స్వచ్ఛ్ భారత్ స్వచ్ఛ్ ప్రతిజ్ఞ నిర్వహించారు. దుర్గమ్మవారి ఆలయం, ఆలయ పరిసరాలు స్వచ్ఛంగా వుంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి దేవస్థానం రాజగోపురం వద్ద స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను ఆలయ కార్యనిర్వహక ఇంజనీర్ కోటేశ్వరరావు, ఏఇఓ ఎన్ రమేష్ బాబులు ఆలయ ఇతరాధికారులు, సిబ్బందితో చేయించారు. అనంతరం ఆలయంతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే విఐపి ప్రోటోకాల్ దర్శనాలను క్రమబద్ధీకరిస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. తాజాగా దేవస్థానం రూపొందించిన ఫార్మాట్‌లో పూర్తి వివరాలతో ముందుగా దేవస్థానంకు అందిస్తే అధికారులు పరిశీలించి అనుమతిస్తారన్నారు. పూర్తి పారదర్శకత, ఆలయ భద్రత రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నామని, తప్పక అందరూ అమలు చేయాలన్నారు.

# రాపూరులో చిరు వ్యాపారి దారుణ హత్య

**రాపూరు (నెల్లూరు), మే 17, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పట్టణంలో చిరు వ్యాపారం చేసుకునే షేక్ షఫి (50),అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం జరిగింది. రాపూరులోని ఫీర్లఛావిడి వీదిలో వున్న షేక్ షఫి వృత్తిరిత్యా కూల్ డ్రింక్స్ దుకాణాన్ని నిర్వహిస్తూంటాడు. శుక్రవారం రాత్రి ఆయన రోజులానే దుకాణం మూసుకోని ఇంటికి రాకపోవడంతో వారి కుటుంబసభ్యులు, స్నేహితులు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే శనివారం ఉదయం మండలంలోని కండలేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాతిపల్లి గ్రామ సమీపంలో మృతదేహం వుందన్న సమాచారం అందుకున్న ఎస్ఐ డి.రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకోని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహంపై కత్తి గాట్లు వుండటంతో పాటు, మెడ కోసి వేసి వుండటం చూసి ఎవరో హత్య చేసి ఇక్కడ పడవేసినట్లు పోలీసులు అభిప్రాయ పడుతున్నారు. అయితే మృతుడు రాపూరుకు చెందిన చిరు వ్యాపారి షేక్ షఫి అని గుర్తించిన పోలీసులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్,రాపూరు సిఐ సత్యనారాయణలు సంఘటనా స్థలానికి చేరుకోని పరిశీలనలు నిర్వహించారు. పోలీస్ క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విదంగా ఎటువంటి వివాదాలకు వెల్లకుండా తన పని తాను చూసుకునే షఫిని హత్య చేసారు అని తెలుసుకున్న రాపూరు పట్టణ ప్రజలు భయాందోళనలకు గురైతున్నారు.

# వైద్యఆరోగ్య శాఖ మంత్రి, సత్యకుమార్‌కు నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్ బెడద

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వైద్యరోగ్య శాఖ మంత్రి, బీజేపీ నేత సత్య కుమార్‌ను నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్ బెడద వేధిస్తోంది. సత్యకాలం పేరుతో ఎఫ్‌బీ అకౌంట్‌లో అసభ్య పోస్టింగ్‌లు ఉండటంతో మంత్రి కార్యాలయ సిబ్బంది అప్రమత్తమయ్యారు. దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు విచారించగా ప్రస్తుతం ఆ అకౌంట్ ఇన్ యాక్టివ్‌గా ఉన్నట్లు గుర్తించారు. మంత్రి సత్యకుమార్ పేరుతో కొంత మంది ఫేస్‌బుక్ అకౌంట్‌ను క్రియేట్ చేశారు. ఈ అకౌంట్‌లో గత కొంత కాలంగా బీజేపీకి సంబంధించిన, మంత్రి పాల్గొన్న కార్యక్రమాలకు సంబంధించిన పోస్టింగ్‌లు పెడుతూ వచ్చారు. అయితే ఇప్పుడు మాత్రం అసభ్యకరమైన ఓ ఫోటోను ఆ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. దీన్ని గుర్తించిన మంత్రి కార్యాలయం వెంటనే అలెర్ట్ అయ్యింది. ఈ అకౌంట్‌పై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ అకౌంట్‌ను అప్పర్ తిరుపతి నుంచి రన్ చేస్తున్నట్లు అకౌంట్లో పేర్కొన్నారు. ఒక ఫోన్ నెంబర్‌ను కూడా అకౌంట్‌లో ఇవ్వడం జరిగింది. అకౌంట్ విషయంపై మంత్రి కార్యాలయానికి సమాచారం వెళ్లగా.. వెంటనే రిచెక్ చేసుకున్న సిబ్బంది.. అకౌంట్‌పై అప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంత్రులకు ఉన్న మంచి పేరును డీమోర్‌లైక్ చేయడానికి కొంత మంది ఇలా ఫేస్‌బుక్ అకౌంట్, సోషల్ మీడియా అకౌంట్లను నకిలీవి సృష్టించి వారికి చెడ్డ పేరు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. అయితే ఈ నకిలీ అకౌంట్ ప్రస్తుతం ఇన్‌యాక్టివేట్‌లో ఉందని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. ఇకపై ఎవరైనా ఇలా నకిలీ అకౌంట్ సృష్టించి సమాజంలో గౌరవ ప్రదమైన హోదాలో ఉన్న వారిని ఇబ్బందులు పెట్టకుండా పోలీసులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి పేషీ అధికారులు కోరుతున్నారు.

# విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాల నుండి అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచండి

## - ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాల నుండి అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచాలని ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఎపి ఛాంబర్స్) కోరింది. ఈ మేరకు కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడుకు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్లూరి భాస్కరరావు, బి రాజశేఖర్ శనివారం లేఖ రాశారు. ఎపిలోని మూడు విమానాశ్రయాల్లో అంతర్జాతీయ హోదా ఉందని, పెద్ద విమానాలు దిగగలిగే సదుపాయాలున్నా వాటికి నేరుగా కనెక్టివిటీ కల్పించలేదని పేర్కొన్నారు. ఎపిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడ ఆర్థిక కార్యకలాపాలు, వ్యాపారాలు, పర్యాటక రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం మొదలైన నేపథ్యంలో అంతర్జాతీయ ప్రయాణాలు పెరిగాయని పేర్కొన్నారు. దుబారు అన్ని గమ్యస్థానాలకు కేంద్రంగా మారిందని, ఈ నేపథ్యంలో విజయవాడ నుండి దుబారుకు నేరుగా విమాన సర్వీసు ఏర్పాటు చేయాలని కోరారు.



ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్లూరి భాస్కరరావు, బి రాజశేఖర్

# మంత్రివర్గ విస్తరణ ముఖ్యమంత్రి అడ్డుకొంటున్నారనడం అవివేకం

## నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** బిజెపి శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, మంత్రులకు మధ్య పూర్తిస్థాయిలో సమన్వయం ఉందని నాగం "కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి వర్గ విస్తరణను సిఎం అడ్డుకుంటున్నారని అనడం ఆయన అవివేకం అని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అద్భుతమైన ప్రగతి తెలంగాణ సాధిస్తుండడం తో వాళ్లకు ఏమి మాట్లాడాలో తెలియక పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. బిజెపి రాష్ట్రాల్లో ఎక్కడైనా మహిళకు ఉచిత బస్ సౌకర్యాలు ఉన్నాయా అని నిలదీశారు. బిజెపి పాలకులు సన్న బియ్యం ఇస్తున్నారా?, ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నారా?. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నారా.? 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నారా? ఇవేమీ ఇవ్వడానికి బీజేపీ నాయకులకు చేతకాదు అని ఆయన నిష్ఠూరాలు పలికారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి యువత కు ఉద్యోగాలు ఇప్పిస్తున్నాము ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పెడుతున్న, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్న కూడా బీజేపీ నాయకులకు అవన్నీ కనిపించడం లేదని ఆవేదన చెందారు. మంత్రి వర్గం విడిపోతే ఇవన్నీ ఇలా అభివృద్ధి,

సంక్షేమ పథకాలు ఎలా సాధ్యమో బీజేపీ నాయకులు చెప్పగలరా అని సవాల్ విసిరారు. బిజెపి పార్టీ లో తీవ్రమైన వర్గపోరు ఉంది. అందుకే చాలా కాలంగా బిజెపి అధ్యక్షుల ఎంపిక వాయిదా పడుతుంది అని భాష్యంచెప్పారు. రోజు మీడియాలో ఉండాలంటే కాంగ్రెస్ పైన, ప్రభుత్వంపైన ఏదో ఒక అబద్ధాల ప్రచారం చేయాలన్నది బిజెపి ఎత్తుగడ అని మల్లురవి అభిప్రాయం వ్యక్తం చేశారు.. బీజేపీ నాయకులు గోబెల్స్ వారసులన్నారు. వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై, మంత్రివర్గంపై ఎన్ని అవాకులు, చెవాకులు మాట్లాడినా ప్రజలు నమ్మరని మల్లు రవి అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అక్రమాలు ఎదుర్కోండి - వైకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతోందని, వైకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించించారు. ఎన్డీఏ ఇప్పుడు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. దాంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతుందని, దొడ్డిద్రోవన గెలిచేందుకు అరాచకాలు చేస్తుందన్నారు. వాటన్నిటినీ ధీటుగా ఎదుర్కోవాలనితెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కార్యాలయం నుంచి ఆయన టెలీ కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో శనివారం మాట్లాడారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలని, పేపర్స్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. స్థానిక పరిస్థితులపై సూచనలు, సలహాలపై రీజనల్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు.

# ఇటాలియన్ టెన్నిస్ ఫైనల్‌కు సిన్నర్

**న్యూఢిల్లీ:** మూడు నెలల డోపింగ్ నిషేధం తర్వాత తిరిగి వచ్చిన జానిక్ సిన్నర్ తన మొదటి టోర్నమెంట్‌లో ఫైనల్‌కు చేరుకున్నాడు. రోమ్‌లో జరిగిన సెమీఫైనల్లో అగ్రస్థానంలో ఉన్న సిన్నర్ 1-6, 6-0, 6-3 తేడాతో 12వ ర్యాంకర్ టామీ పాల్‌ను ఓడించాడు. 1976లో అడ్రియానో పనాట్టా తర్వాత రోమ్ ట్రోఫీని గెలిచిన తొలి ఇటాలియన్ వ్యక్తిగా నిలిచేందుకు సిన్నర్ ప్రయత్నిస్తున్నాడు.



అంతకుముందు, అల్కరాజ్ 6-3, 7-6(4) తేడాతో లోరెంజో ముసెట్టిని ఓడించి తన తొలి రోమ్ ఫైనల్‌కు చేరుకున్నాడు. ఈ నెల 18న జరిగే ఫైనల్ అక్టోబర్ తర్వాత సిన్నర్ మరియు అల్కరాజ్ మధ్య జరిగిన తొలి మ్యాచ్ అవుతుంది, అల్కరాజ్ చైనా ఓపెన్ ఫైనల్‌ను మూడో సెట్ టైబ్రేకర్‌లో గెలిచాడు. సిన్నర్‌తో తన కెరీర్ సమావేశాల్లో అల్కరాజ్ 6-4 ఆధిక్యంలో ఉన్నాడు. దీంతో తన అతి పెద్ద ప్రత్యర్థిపై వరుసగా మూడు విజయాలు సాధించాడు. కానీ బీజింగ్‌లో అల్కరాజ్ చేతిలో ఓటమి పాలైన తర్వాత సిన్నర్ ఒక్కసారి కూడా ఓడిపోకపోవడం విశేషం. సరికదా వరుసగా 26 మ్యాచ్‌ల విజయాలతో దూసుకుపోతున్నాడు. తొలుత క్వార్టర్ ఫైనల్స్‌లో కాస్పర్ రూడ్‌ను ఓడించి సిన్నర్ తన స్థాయిని దాదాపు పరిపూర్ణతకు చేరుకున్నాడు. పాల్‌తో జరిగిన మ్యాచ్‌లో, సిన్నర్ మొదటి సెట్‌లో అనవసర తప్పిదాలు చేయగా, అతని అమెరికన్ ప్రత్యర్థి లైన్స్‌లో షాట్‌ల తర్వాత షాట్‌లు కొట్టాడు. కానీ సిన్నర్ త్వరగా మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఇక జనవరిలో ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తన మూడవ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత సిన్నర్ తన మొదటి టోర్నమెంట్‌ను ఆడుతున్నాడు.




# చెస్ ఛాంపియన్‌గా ప్రజ్ఞానంద్

## టైబ్రేకర్‌లో వాచియర్-లాగ్రేవ్ ఓటమి

**న్యూఢిల్లీ:** గ్రాండ్ చెస్ టూర్ సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ 2025 ఛాంపియన్‌గా గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద్ నిలిచాడు. అతను అద్భుతంగా ప్రదర్శన ఇచ్చి టైబ్రేకర్‌లో వాచియర్‌లాగ్రేవ్‌ను ఓడించాడు. భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద్ అలిరేజా ఫిరోజా మరియు మాక్సిమ్ వాచియర్‌లాగ్రేవ్‌లపై జరిగిన టైబ్రేక్ ప్లేఆఫ్ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా సూపర్‌బెట్ చెస్ క్లాసిక్‌ను గెలుచుకున్నాడు. తొమ్మిది రౌండ్ల తర్వాత, ప్రజ్ఞానంద్, వాచియర్‌లాగ్రేవ్ మరియు ఫిరోజా మొత్తం 5.5 స్కోరును సాధించారు. ఫలితంగా, విజేతను టై బ్రేకర్‌లో నిర్ణయించారు. మొదటి రెండు మ్యాచ్‌లు టై బ్రేకర్‌లలో డ్రా అయిన తర్వాత, ప్రజ్ఞానంద మూడవ మ్యాచ్‌లో గెలిచి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. చివరి రౌండ్ వరకు. పోటీలో ప్రజ్ఞానంద్ చాలా ముందున్నాడు. కానీ లెవాన్ అరోనియన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను డ్రా చేసుకోవడంతో ఫిరోజా మరియు వాచియర్‌లాగ్రేవ్‌లు తమ చివరి మ్యాచ్‌లను గెలిచి సమం చేశారు. టైబ్రేక్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లు (ప్రజ్ఞానానంద్-ఫిరోజ్జా మరియు వాచియర్ లాగ్రేవ్-ఫిరోజ్జా) డ్రాగా ముగిశాయి. మూడో గేమ్ గెలిచింది. ప్రజ్ఞానంద అద్భుతంగా రాణించి వాచియర్‌లాగ్రేవ్‌ను ఓడించాడు. విజయం తర్వాత, ప్రజ్ఞానంద తన భావాలను వ్యక్తం చేస్తూ, "అద్భుతమైన అనుభవం, బుకారెస్ట్‌లో జరిగిన సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ టోర్నమెంట్‌ను ఇప్పుడే గెలుచుకుంది. నిరంతర ప్రోత్సాహానికి నా బృందం మరియు సహచరులకు ధన్యవాదాలు" అని అన్నాడు. కాగా భారత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ నాలుగు పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇప్పుడు తదుపరి గ్రాండ్ చెస్ టూర్ టోర్నమెంట్, సూపర్ యునైటెడ్ రాపిడ్ అండ్ బ్లిట్జ్, జూలై 1 నుండి క్రొయేషియాలో జరుగుతుంది.

# వన్డేల్లో నో ఔట్

## ముగ్గురి రూటే సెపరేట్

### టీమిండియా సౌరభ్, ఫజల్, భరత్

**న్యూఢిల్లీ:** వన్డే ఫార్మాట్‌లో ఎన్నో అరుదైన రికార్డులు ఉన్నాయి. కొత్తగా కొన్ని నమోదవుతుంటే, ఇప్పటికే ఉన్న వాటిలో కొన్ని బ్రేక్ అవుతున్నాయి. క్రికెట్ చరిత్రలో పరుగులు, సెంచరీల వర్షం కురిపించిన బ్యాట్స్‌మెన్లు చాలా మందే ఉన్నారు. కానీ, వన్డే క్రికెట్‌లో ఏ బౌలర్ చేతిలోనూ అవుట్ కాని బ్యాట్స్‌మెన్లు ఉన్నారు. ప్రపంచంలో ఏ బౌలర్ కూడా వన్డే క్రికెట్‌లో వీరిని అవుట్ చేయలేకపోయారు. ఈ లిస్ట్‌లో కేవలం కొందరికే ఛాన్స్ దక్కింది. ఇందులో ముగ్గురు టీమిండియా ప్లేయర్లు ఈ అరుదైన రికార్డును సాధించారు. ఈ ముగ్గురు బ్యాట్స్‌మన్స్ వన్డేలో ఎప్పుడూ ఏ బౌలర్ చేతిలోనూ అవుట్ కాకపోవడం విశేషం. ఈ జాబితాలోని సౌరభ్ తివారీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టినప్పుడు, అతన్ని ధోని జిరాక్స్ అని పిలిచేవారు. సౌరభ్ పొడవాటి జుట్టు చూసి, ప్రజలు అతన్ని ధోనితో పోల్చేవారు. ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించడం ద్వారా అతడు టీమ్ ఇండియాలో చోటు సంపాదించుకున్నాడు. సౌరభ్ 2010లో ఆస్ట్రేలియాపై వన్డే అరంగేట్రం చేశాడు. టీమ్ ఇండియా తరపున కేవలం మూడు వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అందులో అతను రెండు ఇన్నింగ్స్‌లలో మాత్రమే బ్యాటింగ్ చేయగలిగాడు. ఈ రెండు ఇన్నింగ్స్‌లలోనూ సౌరభ్ తివారీ నాటౌట్‌గా నిలిచాడు. ఆ తరువాత అతన్ని జట్టు నుంచి తప్పించారు. అలాగే ఫైజ్ ఫజల్ దేశీయ క్రికెట్‌లో తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. అందుకే అతనికి టీం ఇండియాలో కూడా అవకాశం లభించింది. కానీ, ఈ ఆటగాడు టీం ఇండియా తరపున ఒకే ఒక వన్డే మ్యాచ్ ఆడాడు. 2016లో జరిగిన ఈ వన్డే మ్యాచ్‌లో ఫైజ్ ఫజల్ జింబాబ్వేపై 55 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ అద్భుతమైన అర్ధ సెంచరీ తర్వాత కూడా అతన్ని జట్టు నుంచి తొలగించారు. ఇక నేటి యువతకు భరత్‌రెడ్డి పేరు తెలియకపోవచ్చు. కానీ, ఈ ఆటగాడికి కూడా భారతదేశం తరపున కేవలం మూడు వన్డేలు మాత్రమే ఆడే అదృష్టం కలిగింది. భరత్ రెడ్డి 1978 నుంచి 1981 వరకు భారతదేశం తరపున మూడు వన్డేలు ఆడాడు. అందులో అతనికి రెండుసార్లు బ్యాటింగ్ చేసే అవకాశం లభించింది. రెండు సార్లు అజేయంగా నిలిచాడు. ఆ తరువాత, భరత్ రెడ్డిని కూడా టీం ఇండియా నుంచి తొలగించారు. అతని కెరీర్ కూడా విషాదకరమైన ముగింపునకు చేరుకుంది.




# ఇంగ్లండ్ టెస్ట్‌కు భారత్ టీం

## కెప్టెన్‌గా ఈశ్వరన్.. శ్రేయాస్‌కు దక్కని ప్లేస్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ టూర్‌కు భారత్ ఎ జట్టు సిద్ధమైంది. ఇండియా ఎ జట్టు ఇంగ్లండ్ లయన్స్‌తో రెండు అనధికారిక టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌లు ఈ నెల 30 నుండి జూన్ 9వ వరకూ జరగనున్నాయి. ఈ పర్యటనకు గాను నిమించిన భారత్ జట్టుకు కెప్టెన్‌గా అభిమన్యు ఈశ్వరన్‌ను నియమిస్తూ సెలక్టర్లు నిర్ణయించారు. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ 18 మందితో కూడిన భారత్ జట్టును ప్రకటించింది. ఇంగ్లండ్ టూర్‌లో ఈశ్వరన్‌కు డిప్యూటీగా వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ వ్యవహరించనున్నాడు. ఇక ఇండియా ఎ జట్టుకు చాలాకాలం తర్వాత వెటరన్ క్రికెటర్ కరుణ్ నాయర్ ఎంపికయ్యాడు. కరుణ్ 8 ఏళ్ల తర్వాత ఇండియా సీనియర్ టెస్టు జట్టులోకి సైతం రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కరుణ్‌తో పాటు, ఇషాన్ కిషన్‌కు కూడా భారత్ ఎ జట్టులో చోటు దక్కింది. అయితే ఆశ్చర్యకంగా శ్రేయాస్ అయ్యర్‌ను సెలక్టర్లు పక్కన పెట్టారు. దీంతో అయ్యర్ ఇంగ్లండ్‌తో టెస్టులకు ప్రధాన భారత్ జట్టులో ఉంటాడనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ జట్టులో భారత్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, నితీష్ కుమార్, తనుష్ కోటియన్, ముఖేష్ కుమార్, ఆకాశ్ దీప్ కూడా ఉన్నారు. క్రికెట్ బోర్డు వారిని ప్రాక్టీస్ కోసం ముందుగా ఇంగ్లండ్‌కు పంపింది. అదే విధంగా ప్రస్తుత ఇండియన్ నప్రీమియర్ లీగ్ ప్లే ఆఫ్స్ తర్వాత శుభమన్ గిల్, సాయి సుదర్శన్‌లు ఇండియా ఎ జట్టుతో కలవనున్నారు. కాగా ఈ ఏడాది రంజీ ట్రోఫీ సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్ హర్ష్ దుబే కూడా భారత్ ఎ జట్టులో భాగమయ్యాడు. ఈ విదర్భ స్పిన్నర్ 10 మ్యాచ్‌ల్లో 17 సగటుతో 69 వికెట్లు పడగొట్టాడు. మరో ఎడమ చేతి వాటం స్పిన్నర్ మానవ్ సుతార్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. భారత్ ఎ జట్టులో అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), ధృవ్ జురెల్ (వైస్ కెప్టెన్) యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, ధృవ్ జురెల్, నితీష్ కుమార్, శార్దూల్ ఠాకూర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), మానవ్ సుతార్, తనుష్ కోటియన్, ముఖేశ్ కుమార్, ఆకాశ్ దీప్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్, తుషార్ దేశ్‌పాండే, హర్ష్ దూబే ఉన్నారు.




# ప్రో కబడ్డీ లీగ్ వేలం

## ముంబయిలో పాల్గొననున్న 12 ఫ్రాంచైజీలు

**న్యూఢిల్లీ:** ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌కు ముందు ఆటగాళ్ల వేలం ప్రక్రియకు సమయం దగ్గర పడుతోంది. ఈ నెల 31, జూన్ 1వ తేదీల్లో ఈ వేలాన్ని నిర్వహించేందుకు నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముంబైలో నిర్వహించే ఈ వేలానికి సంబంధించి 12 ఫ్రాంచైజీలు పాల్గొంటున్నాయి. ఈ వేలానికి ముందే ప్రో కబడ్డీ లీగ్ ఎలైట్ రిటైన్డ్ ప్లేయర్లు, రిటైన్డ్ యంగ్ ప్లేయర్ల, న్యూ యంగ్ ప్లేయర్ల జాబితాను ప్రకటించింది. ఫ్రాంచైజీలు ఇప్పటికే 83 మంది ఆటగాళ్లను నిలుపుకొన్నాయి. ఇందులో ఎలైట్ రిటైండ్ ప్లేయర్స్ విభాగంలో 25 మంది, రిటైన్డ్ యంగ్ ప్లేయర్ల విభాగంలో 23 మంది, న్యూ యంగ్ ప్లేయర్స్ విభాగంలో 35 మంది ఉన్నట్లు ప్రకటించింది. మొత్తం ప్లేయర్లను 4 వర్గాలుగా విభజించారు. ఎ కేటగిరి ప్లేయర్లకు రూ.30 లక్షలు, బి లో ఉన్న వారికి రూ.20 లక్షలు, సి లోని వారికి 13 లక్షలు, డి కేటగిరిలో ఉన్న ప్లేయర్ల కనీస వేలం ధర 9 లక్షల రూపాయలుగా వర్గీకరించారు. ప్లేయర్ల కొనుగోలు నిమిత్తం ఒక్కో ఫ్రాంచైజీ 5 కోట్ల రూపాయల మేర పర్స్ కలిగి ఉంటుంది. బెంగాల్ వారియర్జ్, బెంగుళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ కెసి, గుజరాత్ జెయింట్స్, హర్యానా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, పాట్నా పైరేట్స్, పుణేరి పల్టన్, తమిళ తైలవులు, తెలుగు టైటాన్స్, యు ముంబా, యుపి యోధా ఫ్రాంచైజీలు ఈ వేలంలో పాల్గొంటున్నాయి. కాగా 2014 నుండి ఇప్పటి వరకూ జరిగిన 11 సీజన్లలో 8 వేర్వేరు జట్లు టైటిల్స్ గెలుపొందాయి. ఈ నేపథ్యంలో ప్రతీ జట్టూ టైటిల్ కోసం పోరాడుతునే ఉంది.

# ఆర్‌బిఐ వద్ద 879.59 టన్నుల బంగారం

**న్యూఢిల్లీ, మే 17:** భారతదేశంలో పెట్టుబడి పరంగా బంగారానికి చాలా ప్రాముఖ్యత ఉంది. బంగారం వందల సంవత్సరాలుగా దాని విలువ, ప్రాముఖ్యతను నిలుపుకుంది. దీనిని ఆభరణాలుగా మాత్రమే కాకుండా పారిశ్రామిక అవసరాలకు కూడా ఉపయోగిస్తారు. భారతదేశంలోని చాలా మంది ఆర్థిక సలహాదారులు ప్రజలు తమ ఆస్తులలో కొంత బంగారం రూపంలో ఉంచుకోవాలని సలహా ఇస్తుంటారు. భారతదేశ కేంద్ర బ్యాంకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలి సంవత్సరాలలో బంగారం కొనుగోళ్లను పెంచింది. 2021 నుండి ఇప్పటి వరకు, ఆర్‌బిఐ తన ఫారెక్స్ నిల్వలలో బంగారం వాటాను 25 పెంచింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు కూడా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. గత 3 సంవత్సరాలలో కేంద్ర బ్యాంకులు తమ నిల్వలకు 1,000 టన్నులకు పైగా బంగారాన్ని జోడించాయి. 2024లోనే ఆర్బీఐ 57.5 టన్నుల బంగారాన్ని కొనుగోలుచేసింది. మార్చి 2025 నాటికి ఆర్‌బిఐ వద్ద మొత్తం 879.59టన్నుల బంగారం ఉంది. అందులో 511.99 టన్నులు భారతదేశంలో, మిగిలినవి ఇంగ్లాండ్, ఇతర ప్రదేశాలలో భద్రంగా ఉంది. ఆర్బీఐ డేటా ప్రకారం.. భారతదేశ విదేశీ మారక నిల్వలలో (డాలర్లలో) బంగారం వాటా మార్చి 2021లో 5.87గా ఉంది. ఇది మార్చి 2025లో 11.7కి పెరిగింది. కేవలం నాలుగు సంవత్సరాలలో బంగారు ఆస్తులలో



ఆర్బీఐ పెట్టుబడి రెట్టింపు అయింది. మే 9 నాటికి ఆర్బీఐ విదేశీ మారక నిల్వలు 690 బిలియన్లు, అందులో బంగారం విలువ 86 బిలియన్లు. దీని అర్థం భారతదేశ విదేశీ మారక నిల్వలలో దాదాపు 12.46 బంగారంలో ఉన్నాయి.

# యుఎస్‌కు భారత్ జీరో టారిఫ్ ఆఫర్: ట్రంప్

**న్యూఢిల్లీ, మే 17:** జీరో టారిఫ్‌ల విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే చాలారకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లను ఆఫర్ చేసిందని మరోసారి పునరుద్ఘాటించారు. భారత్‌అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న సమయంలో ట్రంప్ నుంచి పదేపదే ఈ వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. భారత్‌ను లక్ష్యంగా చేసుకొని మాట్లాడారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి అని మరోమారు వ్యాఖ్యానించారు. తమ దేశం నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాల్ని 100 శాతం తగ్గించడానికి భారత్ అంగీకరించిందన్నా రు. ఇక భారత్‌తో వాణిజ్య ఒప్పందం గురించి తొందరలేదని.. తమతో ఒప్పందం కుదుర్చుకొనేందుకు అందరూ ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ట్రంప్ వ్యాఖ్యలపై జైశంకర్ స్పందించారు. రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. అవి సంక్లిష్ట చర్చలు. ప్రతి అంశంపై నిర్ణయం తీసుకునేవరకు అవి కొనసాగుతూనే ఉంటాయి. వాణిజ్య ఒప్పందం పరస్పరం ప్రయోజనకరంగా ఉండాలి. అది జరిగే వరకు దాని గురించి ప్రకటన చేయడం తొందర పాటే అవుతుం ది అని ట్రంప్ ప్రస్తావన లేకుండా మంత్రి మాట్లాడిన విషయం తెలిసిందే.



# తగ్గనున్న రెపో రేట్లు..!

## వాణిజ్యం


**న్యూఢిల్లీ, మే 17:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి రెపో రేటులో పెద్ద కోతను పరిశీలిస్తోంది. ఈ సంవత్సరం జూన్ నుండి దీపావళి వరకు రిజర్వ్ బ్యాంక్ మూడు ద్రవ్య విధాన కమిటీ సమావేశాలు జరగనున్నాయి, ఈ తరుణంలో రెపో రేటును తగ్గించవచ్చు. ఈ కోత 0.50 నుండి 0.75 శాతం వరకు ఉండవచ్చని నివేదికలలో పేర్కొన్నాయి. రెపో రేటులో ఇంత తగ్గింపు ఉంటే సామాన్యులకు పెద్ద రిలీఫ్ లభిస్తుంది. మీడియా నివేదికల ప్రకారం ఆర్‌బిఐ ద్రవ్యవిధాన కమిటీ వచ్చే సమావేశం జూన్ 46 వరకు జరగనుంది, ఈ సమావేశం లో సామాన్యులకు ఉపశమనం కలిగించడానికి పెద్ద నిర్ణయాలు తీసుకోవచ్చు అలాగే రెపో రేటును దాదాపు 0.25 తగ్గించవచ్చు. దీని తరువాత ఆగస్టు 5 నుండి 7 వరకు లేదా సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 1 వరకు జరిగే సమావేశంలో 0.25 శాతం నుండి 0.50 శాతం వరకు కోత ఉంటుందని భావిస్తున్నా రు. సమాచారం ప్రకారం ఫిబ్రవరి నుండి ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించడం ప్రారంభించింది. అప్పటి నుండి రెండు సమావేశాలలో 0.50 కోత వచ్చింది. ఈకారణంగా రెపో రేటు 6కి తగ్గింది. ఈసారి దీపావళికి ముందు సామాన్యులకు పెద్ద ఉపశమనం లభిస్తుందని, ఆర్‌బిఐ రెపో రేటు 0.75 వరకు తగ్గించవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం రెపో రేటు 6 వద్ద ఉంది. దీపావళి నాటికి ఇది 5.25కి తగ్గవచ్చు. సింపుల్‌గా అర్థం చేసుకోవాలంటే రెపోరేటు అంటే ఆర్‌బిఐబ్యాంకులకు రుణాలిచ్చే వడ్డీరేటు, తరువాత బ్యాంకులు కొంత వడ్డీని కలపడం ద్వారా కస్టమర్లకు లైన్స్ ఇస్తాయి. ఇలాంటి పరిస్థితిలో రెపో రేటు తగ్గితే మీ లోన్ కూడా తగ్గుతుంది ఇంకా మీ హోమ్‌లోన్ అండ్ కారు లోన్ చౌకగా మారుతుంది. ఆర్‌బిఐ సెక్యూరిటీస్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ సన్నీ అగర్వాల్ ప్రకారం, అన్ని అంశాలు రేటు తగ్గింపు వైపు చూపిస్తున్నాయి. ఇంకా పరిస్థితులు కూడా సాధారణంగానే ఉంటాయని భావిస్తున్నారు.

# అంబానీ, అదానీలకు కలిసొచ్చిన కాల్పుల విరమణ

**ముంబై, మే 17:** భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ఆసియాలోని ఇద్దరు ధనవంతులైన వ్యాపారవేత్తలు ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీల అదృష్టం మారిపోయినట్లు కనిపిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే ముఖేష్ అంబానీ రూ.100 బిలియన్ల లేదా అంతకంటే ఎక్కువ సంపద కలిగిన బిలియనీర్ల గుంపులో చేరారు. మరోవైపు ప్రపంచంలోని టాప్ 20 ధనవంతుల జాబితాలో గౌతమ్ అదానీ చోటు దక్కించుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ డేటాను పరిశీలిస్తే, ఆసియాలోని అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ నికర విలువ 5 రోజుల్లో 6 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆసియాలో రెండవ అత్యంత ధనవంతుడైన వ్యాపార వేత్త గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు పెరిగింది. ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ మే 9న 99 బిలియన్లు కాగా, మే 16న అది 105 బిలియన్లకు పెరిగింది. అంటే 6 బిలియన్లకు పైగా అంటే రూ.51 వేల కోట్లకు పైగా పెరిగింది. గౌతమ్‌అదానీ నికర విలువ మే 9న 74.4బిలియన్లు కాగా, మే 16న అది83.6 బిలియన్లకు పెరిగింది. అంటే గౌతమ్ అదానీనికరవిలువ 9.2 బిలియన్లు అంటే దాదాపు రూ.79 వేల కోట్లు పెరిగింది.

# రాబడుల్లో పెద్ద కంపెనీలతో పతంజలి పోటీ!

**ముంబై, మే 17:** భారతీయ ఎఫ్ఎంసిజి కంపెనీ పతంజలి ఫుడ్స్ ఆదాయం, లాభం నిరంతరం పెరుగుతోంది. బాబా రామ్‌దేవ్ కంపెనీ ప్రపంచంలోని పెద్ద నీలీదిబి కంపెనీలతో పోటీ పడటానికి ఇదే కారణం. నాల్గవ త్రైమాసిక గణాంకాలను పరిశీలిస్తే, కంపెనీ లాభంలో 74 శాతం పెరుగుదల కనిపించింది. కాగా కంపెనీ ఆదాయం కూడా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే కంపెనీ నాల్గవ త్రైమాసికానికి సంబంధించిన గణాంకాలను మాత్రమే విడుదల చేయలేదు. మొత్తం ఆర్థిక సంవత్సరం డేటాను కూడా విడుదల చేసింది. దీనిలో పెరుగుదల కనిపించింది. అంతకుముందు కంపెనీ షేర్లు దాదాపు ఒకటిన్నర శాతం పెరిగాయి. పతంజలి ఫుడ్స్ నుండి త్రైమాసిక ఫలితాల్లో ఎలాంటి గణాంకాలు వచ్చాయో తెలుసుకుందాం. నాల్గవ త్రైమాసికంలో లాభం, ఆదాయంలో పెరుగుదల: గత ఆర్థిక సంవత్సరం జనవరి మార్చి త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నికర లాభం స్వతంత్ర ప్రాతిపదికన 74 శాతం పెరిగి రూ.358.53 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం 2023-24 ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.206.31 కోట్లుగా ఉంది. మరోవైపు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ గురువారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు ఒక ప్రకటనలో తన మొత్తం ఆదాయం 202324 ఇదే త్రైమాసికంలో రూ.8,348.02 కోట్ల నుండి రూ.9,744.73 కోట్లకు చేరుకుందని తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ లాభం అపారమైన పెరుగుదల ఉంది. గణాంకాలను పరిశీలిస్తే, కంపెనీ నికర లాభం రూ.1,301.34 కోట్లకు పెరిగింది. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.765.15 కోట్లు. ఇక కంపెనీ మొత్తం



ఆదాయం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.34,289.40 కోట్లకు పెరిగింది. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.31,961.62 కోట్లు. గురువారం స్టాక్ మార్కెట్లో పతంజలి షేర్లలో పెరుగుదల కనిపించింది. కంపెనీ స్టాక్ 1.41 శాతం లాభంతో రూ.1811.35 వద్ద ముగిసింది. అంటే ఒక్కో షేరుకు రూ.25.20. కంపెనీ షేరు రోజు గరిష్ట స్థాయి రూ.1824 కి చేరుకుంది. అయితే కంపెనీ షేరు రూ.1795.95 వద్ద ప్రారంభమైంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.